అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :199 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ గురువారం- 23 - జనవరి - 2026

## లక్షల కోట్లు పెట్టుబడులు - మారనున్న ఉమ్మడి ప్రకాశం జిల్లా రూపురేఖలు



జిల్లాకు ఇండోసోల్, బీపీసీఎల్, రామాయపట్నం పోర్టు

కార్యకలాపాలు మొదలైతే ప్రత్యక్షంగా పరోక్షంగా వేల మందికి ఉపాధి

కొత్తపట్నంలో హార్బరు ఏర్పాటుకు స్థలం కేటాయింపు

అమరావతి : సముద్ర తీర ప్రాంతంలో పారిశ్రామికీకరణకు ప్రభుత్వం నడుం బిగించడంతో ఉమ్మడి ప్రకాశం జిల్లా వాసులకు ఎంతో మేలు జరగనుంది. ప్రధానంగా లక్షల కోట్ల పెట్టుబడులు తరలిరావడంతో ఈ ప్రాంత రూపురేఖలు మారనున్నాయి. ప్రత్యక్షంగా, పరోక్షంగా జిల్లా వాసులకు ఎంతో మేలు జరగనుంది. ఉపాధి అవకాశాలు మెరుగైతే ఉమ్మడి ప్రకాశం జిల్లా నుంచి వలసలకు అడ్డుకట్ట పడుతుంది. విశాఖపట్నంలో మాదిరి ఇక్కడ రిఫైనరీ: ఉప్పలపాడు మండలం కరేడులో ఇండోసోల్ ప్రాజెక్టు రూ.60 వేల కోట్లతో చేపడుతున్నారు. ఇదే వరుసలో బీపీసీఎల్ ఆధ్వర్యంలో రూ.లక్ష కోట్ల మేర పెట్టుబడులు తరలివస్తున్నాయి. మిగతా..2లో

## లోయలో పడిన ఆర్మీ వాహనం.. 10 మంది సైనికులు మృతి



జమ్మూకశ్మీర్ లోని దోడా జిల్లాలో ఘోర ప్రమాదం

200 అడుగుల లోతులోకి పడిపోయిన బుల్లెట్ ప్రూఫ్ వాహనం

గాయపడిన సైనికులు మిలిటరీ ఆసుపత్రికి తరలింపు

ఢిల్లీ : జమ్మూకశ్మీర్ లోని దోడా జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఇండియన్ ఆర్మీకి చెందిన వాహనం లోయలో పడిపోయింది. చంబా-బందేర్వా హైవేపై ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 10 మంది సైనికులు ప్రాణాలు కోల్పోగా... పలువురు గాయపడ్డారు. ఆర్మీకి చెందిన బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో 17 మంది ప్రయాణిస్తున్నారు. డ్రైవర్ వాహనాన్ని అదుపు చేయలేకపోవడంతో ప్రమాదం సంభవించింది. లోయలో సుమారు 200 అడుగుల లోతులోకి వాహనం పడిపోయింది. హై ఆల్టిట్యూడ్ పోస్టు వద్దకు వెళుతున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. వెంటనే ఆర్మీతో పాటు పోలీసులు సహాయక చర్యలు ప్రారంభించారు. గాయపడినవారిని ఉదంపూర్ మిలిటరీ ఆసుపత్రికి తరలించారు.

## రేవంత్ రెడ్డికి, సైబర్ నేరగాడికి పెద్ద తేడా లేదు



2

- ప్రజల ఖాతాల నుంచి రేవంత్ డబ్బులు తీసుకుంటున్నారన్న హరీశ్
- హామీలపై మంత్రులను ప్రజలు నిలదీస్తున్న పరిస్థితి ఉందని వ్యాఖ్య
- డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని మండిపాటు

## వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎండీతో
# సీఎం రేవంత్ భేటీ

- దావోస్ వేదికగా వరల్డ్ ఎకనామిక్ ఫోరం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.
- వివిధ దేశాల ప్రతినిధులు, పలు సంస్థల అధినేతలతో ముఖ్యమంత్రి వరుస భేటీలు నిర్వహిస్తున్నారు.



హైదరాబాద్ / దావోస్, జనవరి 22: వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎండీ జెరెమీ జార్గాన్స్‌తో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. గురువారం దావోస్‌లో వరల్డ్ ఎనకామిక్ ఫోరంలో ఏర్పాటు చేసిన తెలంగాణ పెవిలియన్‌లో వీరి కీలక భేటీ జరిగింది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఈ వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఫాలోఅప్ సదస్సు ఏర్పాటును సీఎం రేవంత్ ప్రతిపాదించారు. ఏటా జులైలో నిర్వహించే ఈ ఫాలోఅప్ ఫోరం కార్యక్రమంపై ఇరువురూ చర్చించారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ఈ సందర్భంగా డబ్ల్యూఈఎఫ్ ఎండీకి ముఖ్యమంత్రి వివరించారు. అలాగే.. 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యంపై రోడ్ మ్యాప్‌ను కూడావీరు ప్రస్తావించారు. తెలంగాణ విజన్‌కు భాగస్వామ్యంగా నిలుస్తామని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి ఎండీ జెరెమీ జార్గాన్స్ హామీ ఇచ్చారు. మిగతా..2లో

## తెలంగాణలో బీసీ నేత సీఎం అయ్యే సమయం వస్తుంది



- అవకాశం ఉన్న ప్రతి చోట బీసీలకు పదవులు ఇస్తున్నామన్న మహేశ్ గౌడ్
- మున్సిపల్ ఎన్నికల్లో విజయమే లక్ష్యమని వెల్లడి
- దేవుళ్ల పేరుతో రాజకీయాలు మంచిది కాదని వ్యాఖ్య

హైదరాబాద్ : కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం బీసీలకు పూర్తి స్థాయిలో న్యాయం చేస్తోందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. మిగతా..2లో

## తెలుగు రాష్ట్రాల మీదుగా మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్..



2

- తెలుగు రైల్వే ప్రయాణికులకు శుభవార్త.
- మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు తెలుగు ప్రయాణికులకు అందుబాటులోకి రాబోతోంది.
- రెండు తెలుగు రాష్ట్రాల మీదుగా ఈ అమృత్ భారత్ రైలు నడవబోతోంది.

## పన్ను చెల్లింపుదారులకు గుడ్‌న్యూస్ చెబుతారా..
## ఈ 4 అంశాలపై సానుకూలంగా స్పందిస్తారా.

- ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్-2026ను సమర్పించడానికి సిద్ధమవుతున్నారు.
- ప్రపంచ భౌగోళిక, రాజకీయ అనిశ్చితి, ట్రంప్ సుంకాల పెంపు, చమురు ధరల్లో హెచ్చు తగ్గులు, మారుతున్న రూపాయి
- డాలర్ సమీకరణం నేపథ్యంలో ఈ బడ్జెట్ కోసం చాలా మంది ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు.



బడ్జెట్ 2026: పన్ను చెల్లింపుదారులకు గుడ్‌న్యూస్ చెబుతారా.. ఈ 4 అంశాలపై సానుకూలంగా స్పందిస్తారా. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్-2026ను సమర్పించడానికి సిద్ధమవుతున్నారు. ప్రపంచ భౌగోళిక, రాజకీయ అనిశ్చితి, ట్రంప్ సుంకాల పెంపు, చమురు ధరల్లో హెచ్చు తగ్గులు, మారుతున్న రూపాయి-డాలర్ సమీకరణం నేపథ్యంలో ఈ బడ్జెట్ కోసం చాలా మంది ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా 2026 బడ్జెట్‌పై వేతన జీవులు, పన్ను చెల్లింపుదారులు దృష్టి సారించారు. నిర్మలమ్మ తమకు గుడ్‌న్యూస్ చెబుతారని ఆశపడుతున్నారు. ముఖ్యంగా వారు ఆశిస్తున్న నాలుగు ప్రధాన మార్పులు ఏంటంటే.. మిగతా..2లో

## రైతుల తర్వాత ఇప్పుడు కార్మికులా రద్దుపై
# రాహుల్ గాంధీ ఫైర్

- నల్ల చట్టాల మాదిరిగానే కొత్త కుట్ర
- అదానీ, అంబానీల కోసమే ఇదంతా
- మహాత్మా గాంధీ పేరును చెరిపేసే ప్రయత్నం
- బడ్జెట్ సమావేశాల్లో తేల్చుకుంటాం: మల్లికార్జున ఖర్గే



2లో..

ఢిల్లీ : కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం పేదల పొట్టకొట్టేలా వ్యవహరిస్తోందని, గతంలో రైతులపై ప్రయోగించిన అస్త్రాలనే ఇప్పుడు నిరుపేద కార్మికులపై ప్రయోగిస్తోందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, దాని స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకురావడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ఆయన ఆరోపించారు. గురువారం న్యూఢిల్లీలో జరిగిన 'జాతీయ ఉపాధి హామీ కార్మికుల సదస్సు'లో పాల్గొన్న రాహుల్, మోదీ సర్కార్ తీరును ఎండగట్టారు. గతంలో నల్ల వ్యవసాయ చట్టాలను

## ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తా



2

- ప్రతిపక్ష నేత హోదా ఇస్తేనే అసెంబ్లీకి హాజరవుతానని స్పష్టం చేసిన జగన్
- భూముల సమగ్ర రీసర్వేలో చంద్రబాబుది 'క్రెడిట్ చోరీ' అని తీవ్ర ఆరోపణ
- కూటమి ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిందని విమర్శలు
- ఏడాది తర్వాత పాదయాత్ర చేపట్టి ప్రజల్లోనే ఉంటానని ప్రకటన

## రేషన్ లబ్ధిదారులకు గుడ్ న్యూస్.. ఐదు రకాల
# సరుకులు ఇచ్చేందుకు సర్కార్ ప్లాన్

రాష్ట్రంలో వచ్చే ఏడాది నుంచి రేషన్ బియ్యం లబ్దిదారులకు సన్నబియ్యంతో పాటు ఐదు రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ స్పష్టం చేశారు.



మిగతాది 2లో

హైదరాబాద్ : రాష్ట్రంలో వచ్చే ఏడాది నుంచి రేషన్ బియ్యం లబ్దిదారులకు సన్నబియ్యంతో పాటు ఐదు రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ స్పష్టం చేశారు. పేదలకు కడుపు నిండా తిండి పెట్టేందుకు ప్రభుత్వం ఎప్పుడు సిద్దంగా ఉందని, సన్నబియ్యం అందజేయడంతో రాజీ పడకుండా లబ్దిదారులకు పంపిణీ చేస్తామన్నారు. గురువారం జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 25 ఏళ్ల చరిత్రలో ఇప్పటివరకు వానాకాలంలో 70.82 లక్షల మెట్రిక్ టన్నులు సేకరణ జరగడంతో మరో రికార్డు సాధించామన్నారు. గతంలో కోనుగోలు చెసిన 70.20 లక్షల మెట్రిక్ టన్నుల రికార్డ్ ను ఈ ఖరీఫ్ సీజన్ అధిగమించిందన్నారు. ధాన్య సంపదకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పర్వదినం జరుపుకుంటున్న తెలంగాణా రాష్ట్ర రైతాంగానికి,రాష్ట్ర ప్రజలకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖా నీటిపారుదల శాఖాలు సమన్వయం చేయడంతో పాటు తెలంగాణా రైతాంగం భాగస్వామ్యం ఈ రికార్డులో భాగస్వామ్యం ఉందన్నారు.

3.560 కేజీల గంజాయి పట్టివేత.. ముగ్గురిపై కేసు నమోదు

### రైతుల కృషి అభినందనీయం

ధాన్యం దిగుబడిలో రైతుల కృషిని అభినందించిన ఆయన వ్యవసాయ రంగంపట్ల

## విశాఖపట్నంలో గ్లోబల్ డెలివరీ సెంటర్...
## యాక్సెంచర్ సీఎస్ఓను కోరిన మంత్రి నారా లోకేశ్



2లో

- దావోస్ పర్యటనలో భాగంగా మంత్రి నారా లోకేష్ కీలక భేటీలు
- విశాఖలో గ్లోబల్ డెలివరీ సెంటర్ ఏర్పాటు చేయాలని యాక్సెంచర్‌కు ప్రతిపాదన
- ఏపీ విద్యార్థులకు ప్రత్యేక కోర్సుల కోసం కేంబ్రిడ్జి వర్సిటీతో చర్చలు
- టెక్నాలజీ, విద్యారంగాల్లో భాగస్వామ్యం కావాలని అంతర్జాతీయ సంస్థలకు విజ్ఞప్తి
- ప్రతిపాదనలను పరిశీలించి నిర్ణయం చెబుతామన్న సంస్థల ప్రతినిధులు

మొదటి పేజి తరువాయి

# లక్షల కోట్లు పెట్టుబడులు - మారనున్న ఉమ్మడి ప్రకాశం జిల్లా రూపురేఖలు

విశాఖపట్నంలో మాదిరి ఇక్కడ కూడా రిఫైనరీ ఏర్పాటు కానుంది. వీటికి సంబంధించి భూసేకరణ వడివడిగా జరుగుతోంది. క్షేత్రస్థాయిలో ఇబ్బందులను అధిగమించి భూసేకరణ జరిపేందుకు జిల్లా అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది. సరకు రవాణాకు చెన్నై వెళ్లాల్సిన అవసరం లేకుండా: రామాయపట్నం పోర్టు పనులు 80 శాతం పూర్తయినట్లు ఇటీవల కలెక్టర్ రాజాబాబు పోర్టు పనుల పరిశీలనకు వెళ్లినప్పుడు గుత్తేదారు సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. పోర్టు నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేసి ఏప్రిల్ నాటికి అప్పగిస్తామని తెలిపారు. సరకు రవాణాకు చెన్నై వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడ నుంచి నేరుగా ఎగుమతి చేసుకోవచ్చు. పోర్టులో కార్యకలాపాలు మొదలైతే ప్రత్యక్షంగా పరోక్షంగా వేల మందికి ఉపాధి లభించనుంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన గ్రానైట్‌ను ఎగుమతి చేయవచ్చు. కొత్తపట్నం సముద్ర తీరంలో మత్స్య ఉత్పత్తుల ఎగుమతులు మెరుగయ్యేలా హార్బరు నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే స్థలం ఎంపిక పూర్తయింది. నిర్మాణం ప్రారంభమైతే ఇక్కడి మత్స్యకారులకు మేలు జరుగుతుంది. దీనికి అనుబంధంగా ప్రాసెసింగ్ యూనిట్లు, శీతల గదులు వంటివి అందుబాటులోకి రావడంతో మరింత మందికి పని దొరుకుతుంది. నియోజకవర్గానికో ఎంఎస్ఎంఈ పార్కు: ప్రతి నియోజకవర్గంలోనూ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల (ఎంఎస్ఎంఈ) స్థాపనను ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఔత్సాహికులతో సంప్రదింపులు జరిపి సంస్థలు స్థాపించే విధంగా అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది. ఇవి అందుబాటులోకి వస్తే పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో దశల వారీగా ఎంఎస్ఎంఈ పార్కులు/ ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సులను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి దశలో 56 పార్కులను అభివృద్ధి చేస్తోంది. మొత్తం 175 పార్కుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో 122, ప్రైవేటు భాగస్వామ్యంతో 53 పార్కులను అభివృద్ధి చేయాలనుకుంది. ఇక్కడ మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన నిధులను రుణంగా తీసుకునేందుకు ఏపీఐఐసీకి ప్రభుత్వం అనుమతించింది.

# రేవంత్ రెడ్డికి, సైబర్ నేరగాడికి పెద్ద తేడా లేదు

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సిట్ నోటీసులు జారీ కావడంపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. సీఎం రేవంత్‌రెడ్డిపై ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి ప్రవర్తనకు, ఒక సైబర్ నేరగాడి ప్రవర్తనకు పెద్ద తేడా లేదంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రజల కోసం ఖజానా నుంచి డబ్బులు ఖర్చు చేశామని, కానీ రేవంత్‌రెడ్డి మాత్రం ప్రజల ఖాతాల నుంచే డబ్బులు తీసుకుంటానంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రజలు మంత్రులను నిలదీస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఆ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, దృష్టి మళ్లించేందుకు సిట్ నోటీసులు పంపుతున్నారని విమర్శించారు. తాను, కేటీఆర్... ప్రభుత్వ వైఫల్యాలను గట్టిగా ప్రశ్నిస్తున్నందు వల్లే ఈ చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ఎన్ని నోటీసులు ఇచ్చినా భయపడబోమని, హామీల అమలుపై ప్రశ్నించడం ఆపేది లేదని స్పష్టం చేశారు. డైవర్షన్ రాజకీయాలు చేస్తూ నీ బావమరిది కుంభకోణం బయటకు రాకుండా చూడాలనే ప్రయత్నమా? అని సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. కాంగ్రెస్ మంత్రులు వాటాల కోసం కొట్టుకుంటున్నారని, ఆ పార్టీ పని అయిపోయిందని హరీశ్ వ్యాఖ్యానించారు. ప్రజల ముందుకు రావడానికి కాంగ్రెస్ నేతలు జంకుతున్నారని చెప్పారు. "ఎన్ని నోటీసులు ఇచ్చినా భయపడబోం. 6 గ్యారంటీలు, 420 హామీలు అమలు చేసే వరకూ మీ వెంటపడుతూనే ఉంటాం" అని అన్నారు.

# తెలుగు రాష్ట్రాల మీదుగా మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్..

అమరావతి : జనవరి 23, 2026న కేరళలోని తిరువనంతపురం నుంచి ఈ రైలును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. తెలుగు రైల్వే ప్రయాణికులకు శుభవార్త. మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు తెలుగు ప్రయాణికులకు అందుబాటులోకి రాబోతోంది. రెండు తెలుగు రాష్ట్రాల మీదుగా ఈ అమృత్ భారత్ రైలు నడవబోతోంది. జనవరి 23, 2026న కేరళలోని తిరువనంతపురం నుంచి ఈ రైలును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. తిరువనంతపురం- చర్లపల్లి మధ్య ఈ అమృత భారత్ రైలు నడవనుంది ఇప్పటికే చర్లపల్లి-ముజఫర్ పూర్ (బీహార్) మధ్య ఒక అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ నడుస్తోంది. తిరువనంతపురం- చర్లపల్లి మధ్య నడిచే ఈ రైలు తెలంగాణకు కేటాయించిన రెండో అమృత్ భారత్ రైలు. ఈ రైలు ప్రతి మంగళవారం చర్లపల్లి నుంచి ఉదయం 7.15కు బయలుదేరి.. మరుసటి రోజు (బుధవారం) మధ్యాహ్నం 2.45కు తిరువనంతపురం చేరుకుంటుంది. అక్కడి నుంచి తిరిగి బుధవారం సాయంత్రం 5.30 గంటలకు బయలుదేరి, తర్వాతి రోజు రాత్రి 11.30 గంటలకు చర్లపల్లికి చేరుకుంటుంది ఈ రైలు తెలంగాణలోని నల్గొండ, మిర్యాలగూడ స్టేషన్లతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట స్టేషన్లలో ఆగుతుంది (ఎవశ్రీఖఅస్త్రఖఉ ూఅనస్త్రతీఖ ూతీఖఎవంస్త్ర ీతీఖఱఅ అవషం). అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆధునిక పద్ధతుల్లో, స్వదేశీ సాంకేతికతతో డిజైన్ చేశారు. వివిధ సౌకర్యాలను అందించే ఈ రైళ్లు అందుబాటు ధరల్లోనే ప్రయాణికులకు సేవలు అందించబోతున్నాయి.

# వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎండీతో సీఎం రేవంత్ భేటీ

ఇక హైదరాబాద్‌లో ప్రభావవంతమైన మానవ వనరులపై ప్రశంసలు జల్లు కురిపించారు జార్గ్‌న్స్. తెలంగాణ పురోగతిపై డబ్ల్యూఈఎఫ్ ఎండీ సంతృప్తి వ్యక్తం చేశారు. భారత్‌లో తొలి థీమాటిక్ గా తెలంగాణకు గుర్తింపు వచ్చినట్లు అయింది.

## తెలంగాణలో బీసీ నేత

# సీఎం అయ్యే సమయం వస్తుంది

బీసీ నేత ముఖ్యమంత్రి అయ్యే ఆ సమయం తప్పకుండా వస్తుందని అన్నారు. మున్ముందు బీసీలకు మరిన్ని అవకాశాలు లభిస్తాయని, అవకాశం ఉన్న ప్రతి చోట బీసీలకు పదవులు ఇస్తూ ముందుకు వెళుతున్నామని తెలిపారు. కష్టపడి పనిచేస్తే ఎవరి వాటా వాళ్లకు దక్కుతుందని, దీనిని ఎవ్వరూ అడ్డుకోలేరని మహేశ్ గౌడ్ అన్నారు. రాబోయే రోజులు అన్నీ బీసీలవే అని ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పార్టీ ముందుకు సాగుతోందన్నారు. ఈ సందర్భంగా బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ వ్యాఖ్యలకు ఆయన గట్టి కౌంటర్ ఇచ్చారు. దేవుళ్ల పేరుతో రాజకీయాలు చేయడం దేశానికి మంచిది కాదని, కులం, మతం పేరుతో మన పిల్లలకు భవిష్యత్తు రాదని వ్యాఖ్యానించారు. రాముడు, అంజనేయుడి పేర్లు చెప్పి బీజేపీ నేతలు ఓట్లు దండుకుంటున్నారని విమర్శించారు. అర్వింద్ 'జై శ్రీరాం' అని కాకుండా, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజల వద్దకు వెళ్లి తాను చేసిన అభివృద్ధి ఏంటో చెప్పి ఓట్లు అడగాలని హితవు పలికారు. రాముని పేరు చెప్పడం తప్ప నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో ఏం చేశారో వివరించాలన్నారు. దేవుళ్లను రాజకీయాలతో ముడిపెట్టవద్దని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

## పన్ను చెల్లింపుదారులకు గుడ్‌న్యూస్ చెబుతారా..

# ఈ 4 అంశాలపై సానుకూలంగా స్పందిస్తారా.



1. స్టాండర్డ్ డిడక్షన్ పెంపు

పెరుగుతున్న ద్రవ్యోల్బణం జీవన వ్యయాన్ని, నిత్యావసర ధరలను క్రమంగా పెంచుతోంది. ఈ నేపథ్యంలో తమకు మిగిలే నికర ఆదాయం విషయంలో మినహాయింపును పెంచాలని వేతన జీవులు కోరుకుంటున్నారు. పాత పన్ను విధానంలో ఈ పరిమితి రూ.50,000గా, కొత్త పన్ను విధానంలో రూ.75,000గా ఉంది. ఈ పరిమితిని ఈ బడ్జెట్‌లో రూ.1లక్షకు పెంచాలని ఆశిస్తున్నారు

## ఎలక్ట్రిక్ వాహనాల కోసం స్పెషల్ ట్యాక్స్

చాలా మంది ఉద్యోగులు ఎలక్ట్రిక్ కార్లను కొనుగోలు చేయాలనుకుంటున్నారు. పర్యావరణ హితమైన ఈ చర్యను కంపెనీలు కూడా ప్రోత్సహిస్తున్నాయి. అయితే ప్రస్తుత నిబంధనల ప్రకారం.. కారు ఇంజిన్ సామర్థ్యం ఆధారంగా ట్యాక్స్‌ను లెక్కిస్తున్నారు. ఈ బడ్జెట్‌లో దానిని మార్చాలని ఉద్యోగులు కోరుకుంటున్నారు. ఎలక్ట్రిక్ వాహనాలకు సంబంధించి ప్రత్యేకమైన, అనుకూలమైన పర్క్విజిట్ వాల్యుయేషన్ నిబంధనలను తీసుకురావాలని కోరుతున్నారు.

## కొత్త పన్ను విధానం.. హోమ్‌లోన్ వడ్డీపై మినహాయింపు

హోమ్‌లోన్ తీసుకున్న ఉద్యోగులకు వడ్డీపై పన్ను మినహాయింపు లభించే వెసులుబాటు గతంలో ఉండేది. అయితే కొత్త పన్ను విధానంలో దానిని తీసేశారు. ఆ మినహాయింపును మళ్లీ వేతన జీవులకు అందించాలనే డిమాండ్ వస్తోంది. హోమ్‌లోన్‌తో ఇళ్లు కట్టుకుని వాటిల్లో నివసించే వారికి వడ్డీపై మినహాయింపు ఇవ్వాలని కోరుతున్నారు(ఖఅఅశీఅ దీబఎస్త్రవ్ 2026).

## రివైజ్డ్ రిటర్న్స్ గడువు పొడిగింపు

ప్రస్తుతం.. సవరించిన లేదా ఆలస్యమైన ఆదాయపు పన్ను రిటర్న్‌లను డిసెంబర్ 31 వరకు మాత్రమే దాఖలు చేయవచ్చు. విదేశీ ఆదాయం, విదేశీ పెట్టుబడులు ఉన్న వ్యక్తులకు ఈ తుది గడువు సవాలుగా మారుతోంది. ఈ తుది గడువును పెంచితే పన్ను చెల్లింపుదారులు తమ ఆదాయాన్ని కచ్చితంగా రిపోర్ట్ చేయడానికి వీలుంటుందనే సూచనలు వస్తున్నాయి.

# రేషన్ లబ్ధిదారులకు గుడ్ న్యూస్.. ఐదు రకాల సరుకులు ఇచ్చేందుకు సర్కార్ ప్లాన్

మొదటి పేజి తరువాయి



సీఎం రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అనుకూల విధానాలకు అద్దం పడుతుందన్నారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంలో 32.45 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దొడ్డు రకం కాగా 38.37 లక్షల మెట్రిక్ టన్నులు సన్నాలు ఉన్నట్లు వివరించారు. రాష్ట్రంలో 20 రకాలపైగా సన్నవరి రకాలు ఉన్నాయని వాటిలో సాంబా మసూరి, తెలంగాణ మసూరి బాగా డిమాండ్ ఉందన్నారు. ఇకా నుంచి రైతులు పంట సాగు చేసే సమయంలో మేలు జాతి వరి విత్తనాలు అందజేస్తామని తెలిపారు. ధాన్యం నిల్వలు చేసేందుకు కంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గోదాముల్లో 29 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్య ఉందని, అవి కూడా పాత టెక్నాలజీలో నిర్వహణ జరుగుతుందని ఇంకా నుంచి నూతన టెక్నాలజీ విధానం తీసుకొచ్చి ధాన్యం నిల్వ సామర్థం పెంచేందుకు చర్యలు చేపడుతామన్నారు.

కేటీఆర్, హరీష్ రావులకు కూడా నమ్మకం లేదు: ఎంపీ చామల

నూతన విధానాలు తీసుకొస్తున్నాం

కొత్తగా గోదాములను కేంద్రం సహాయంతో ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మాణాలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తామన్నారు. వచ్చే యాసంగి సీజన్‌లో డిఫాల్టర్ మిల్లులకు ధాన్యం కేటాయింపు చేయమని, జిల్లా అధికారులు రాష్ట్ర అధికారుల నిబంధనలకు లోబడి నిర్ణయాలు అమలు చేయాలని సూచించారు. అదనపు ఉత్పత్తిని పెట్టుబడిగా పెట్టే ప్రయత్నంలో, ఎగుమతి ఆధారిత బియ్యం మిల్లులను ప్రోత్సహించడానికి నూతన విధానాలు తీసుకొస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రం, దేశం వెలుపల బియ్యాన్ని ఎగుమతి చేసే మిల్లులకు ప్రోత్సాహకాలను రూపొందిస్తున్నామన్నారు. తెలంగాణలో మిల్లింగ్ పరిశ్రమ ప్రధాన ఆర్థిక వనరుగా మారిందన్నారు. మంచిగా పనిచేసే మిల్లులు కొత్త మార్కెట్లను ఉపయోగించుకోవడానికి ప్రభుత్వ మద్దతు అందిస్తుందన్నారు. ఖరీఫ్ సీజన్ లో 14.21 లక్షల మంది రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి వారి ఖాతాలో రూ. 17,018 కోట్ల జమ చేశామని, అదే విధంగా సన్నాల బోనస్ రూ. 1425 కోట్లు చెల్లించినట్లు వెల్లడించారు.

సారపాక ఐటీసీలో మరో ప్రమాదం

మొదటిస్థానంలో నిజామాబాద్...

ధాన్యం సేకరణలో నిజామాబాద్ మొదటిస్దానంలో ఉండగా, సెకండ్ స్థానం నల్లగొండ, మూడో స్థానం కామారెడ్డి, తరువాత జగిత్యాల, మెదక్ జిల్లాలు ఉన్నట్లు వెల్లడించారు. వానాకాలం సీజన్ లో 66.80 లక్షల ఎకరాలు సాగు చేయగా, 148.30 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం ఉత్పత్తి జరిగిందన్నారు. రాష్ట్రంలో సన్నాలను పండించేందుకు ముందెన్నడూ లేని రీతిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ. 500 బోనస్ ను సన్నాలు పండించిన రైతాంగాం ఖాతాలో జమ చేశామని ఇప్పటి వరకు 1,425 కోట్లు చెల్లించినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి కావడంతో కొనుగోలు ప్రక్రియ కూడా ప్రభుత్వం ఒక సవాల్ గా స్వీకరించి 8,448 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతో పాటు అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించడంతో ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా ముగిసిందన్నారు.

# ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తా

మొదటి పేజి తరువాయి

అమరావతి : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడంపై వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ గురువారం కీలక ప్రకటన చేశారు. తనకు ప్రతిపక్ష నేత హోదా కల్పిస్తే తప్ప అసెంబ్లీలో అడుగుపెట్టే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు. అధికార కూటమి ప్రభుత్వ అక్రమాలను, తప్పుడు పనులను సభలో ఎండగట్టాలంటే ప్రతిపక్ష హోదా తప్పనిసరి అని, అప్పుడే తనకు తగినంత సమయం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జగన్ మాట్లాడుతూ.. అసెంబ్లీలో ఏకైక ప్రతిపక్షంగా ఉన్న వైసీపీకి ఆ హోదా ఇవ్వడానికి స్పీకర్‌కు ఉన్న అభ్యంతరం ఏంటని ప్రశ్నించారు. "అసెంబ్లీలో ఉన్నది ఒక్కటే ప్రతిపక్షం, అది వైసీపీ మాత్రమే. మిగతా పార్టీలన్నీ ప్రభుత్వంలో భాగస్వాములే. మరి మాకు ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా స్పీకర్ ఎందుకు అడ్డుకుంటున్నారు? ఇది ప్రజాస్వామ్యమా అని మీరు స్పీకర్‌ను ప్రశ్నించాలి" అని జగన్ అన్నారు. అసెంబ్లీకి హాజరుకాని ఎమ్మెల్యేలకు "పని చేయకపోతే జీతం లేదు" (నో వర్క్, నో పే) విధానం అమలు చేయాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు నిన్న లక్నోలో జరిగిన సదస్సులో సూచించిన నేపథ్యంలో జగన్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. వైసీపీకి చెందిన 11 మంది ఎమ్మెల్యేలు 2024 నుంచి అసెంబ్లీ సమావేశాలను బహిష్కరిస్తున్న విషయం తెలిసిందే.

## భూ సర్వేలో చంద్రబాబుది 'క్రెడిట్ చోరీ'

భూముల సమగ్ర రీసర్వే విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు 'క్రెడిట్ చోరీ'కి పాల్పడుతున్నారని జగన్ తీవ్రంగా ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం చేపట్టిన 'భూ రక్ష', 'భూ హక్కు' పథకాలను చంద్రబాబు హైజాక్ చేశారని, ఈ బృహత్కార్యంలో ఆయన పాత్ర ఏమాత్రం లేకపోయినా ఘనతను దక్కించుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తన పాదయాత్ర సందర్భంగా రైతులు భూ వివాదాలు, టైటిల్స్ సమస్యలపై తన వద్ద గోడు వెళ్లబోసుకున్నారని, అందుకే 2019 మేనిఫెస్టోలో ఈ అంశాన్ని చేర్చామని గుర్తుచేశారు. తమ హయాంలో రూ.6,000 కోట్లు ఖర్చు చేసి, దాదాపు 40,000 మంది సిబ్బందిని నియమించి అత్యాధునిక టెక్నాలజీతో సమగ్ర భూ సంస్కరణలు చేపట్టామని, ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ప్రశంసలు లభించాయని తెలిపారు. కానీ చంద్రబాబు అధికారంలోకి వచ్చాక, రైతులకు గతంలో ఇచ్చిన పట్టాదారు పాసుపుస్తకాలను వెనక్కి తీసుకుని, వాటి రంగు మార్చి మళ్లీ ఇస్తూ మొత్తం ఘనత తనదేనని ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు. ఈ కొత్త పాస్‌బుక్‌లలో తప్పులు ఎక్కువగా ఉండటంతో రైతుల కష్టాలు మరింత పెరిగాయన్నారు. అంతేకాకుండా, ఈ పథకం అమలును ప్రశంసిస్తూ కేంద్రం ఇచ్చిన రూ.400 కోట్ల నిధులను కూడా టీడీపీ నాయకత్వం పక్కదారి పట్టించిందని ఆరోపించడం సంచలనం రేపింది.

## ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు



కూటమి ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిందని జగన్ ఆరోపించారు. సంక్రాంతి జూదం, గ్రామాల్లో విచ్చలవిడి మద్యం అమ్మకాలు, పైనుంచి కింది వరకు కమీషన్ల దందా నడుస్తోందని విమర్శించారు. ఇసుక ధరలు రెట్టింపు అయినా ప్రభుత్వ ఆదాయం పెరగలేదని, ఆ డబ్బు ఎక్కడికి పోతోందని ప్రశ్నించారు. అమరావతి పనుల్లో తమకు అనుకూలమైన కొద్దిమంది కాంట్రాక్టర్లకే అధిక రేట్లకు ప్రాజెక్టులు కట్టబెడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ వ్యతిరేకత గరిష్ఠ స్థాయికి చేరినప్పుడు, సరైన సమయంలో పాదయాత్ర చేస్తామని జగన్ తెలిపారు. ఏడాది తర్వాత పాదయాత్ర చేపట్టి, మరో ఏడాది పాటు ప్రజల మధ్యే రోడ్లపై ఉంటామని పార్టీ సమావేశంలో చెప్పినట్లు ఆయన స్పష్టం చేశారు.

# రైతుల తర్వాత ఇప్పుడు కార్మికులా రద్దుపై రాహుల్ గాంధీ ఫైర్

మొదటి పేజి తరువాయి

తెచ్చి రైతులను ఇబ్బంది పెట్టినట్లే, ఇప్పుడు కొత్త చట్టంతో కూలీలను ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు.

రైతుల్లాగే పోరాడాలి

నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతులు పోరాడినట్లు కార్మికులు ఉద్యమించాలని రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. "కొన్నేళ్ల క్రితం మోదీ ప్రభుత్వం మూడు నల్ల వ్యవసాయ చట్టాలను తెచ్చింది. అప్పుడు దేశంలోని రైతులంతా ఏకమయ్యారు. ప్రభుత్వంపై ఉమ్మడిగా ఒత్తిడి తెచ్చారు. దీంతో కేంద్రం దిగిరాక తప్పలేదు. ఆ చట్టాలను వెనక్కి తీసుకుంది. ఇప్పుడు మీ వంతు వచ్చింది. కార్మికులంతా ఏకమైతేనే ప్రభుత్వం దిగి వస్తుంది. కొత్తగా తెచ్చిన వీబీ-జీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేసేదాకా పోరాడాలి" అని రాహుల్ పిలుపునిచ్చారు. దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్నారని రాహుల్ విమర్శించారు. "మోదీ కోరుకుంటున్న 'భారతదేశ మోడల్' చాలా ప్రమాదకరమైనది. దేశంలోని ఆస్తులన్నీ కొద్దిమంది చేతుల్లోనే ఉండాలి. పేద ప్రజలంతా అదానీ, అంబానీలపై ఆధారపడి బతకాలి. ఇదే బీజేపీ విధానం. ఒక రాజు మాత్రమే అన్ని నిర్ణయాలు తీసుకునేలా వ్యవస్థను మారుస్తున్నారు. పేదలకు హక్కులు ఉండకూడదన్నదే వారి ఉద్దేశం" అని రాహుల్ దుయ్యబట్టారు.

పంచాయతీల అధికారాలకు కత్తెర

ఉపాధి హామీ పథకం కాన్సెప్ట్‌ను చంపేస్తున్నారని రాహుల్ ఆవేదన వ్యక్తం చేశారు. "యూపీఏ హయాంలో మేం తెచ్చిన ఉపాధి హామీ చట్టం పేదలకు హక్కు కల్పించింది. ఎవరికైతే పని అవసరమో వారికి కచ్చితంగా పని దొరకాలి. ఈ పథకం అమలు బాధ్యత పంచాయతీ రాజ్ వ్యవస్థ చేతిలో ఉండేది. కానీ ఇప్పుడు మోదీ ప్రభుత్వం ఆ కాన్సెప్ట్‌ను చంపేస్తోంది. కొత్త చట్టం ప్రకారం, పని ఎవరికి ఇవ్వాలి? నిధులు ఎవరికి ఇవ్వాలి? అనేది కేంద్రమే నిర్ణయిస్తుంది. బీజేపీ పాలిత రాష్ట్రాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు. కార్మికులకు దక్కాల్సిన డబ్బును కాంట్రాక్టర్లకు, అధికారులకు మళ్లిస్తారు" అని రాహుల్ ఆరోపించారు.

## 'పేరు కూడా గుర్తురావడం లేదు'

కొత్త చట్టం పేరుపై రాహుల్ సెటైర్లు వేశారు. కేంద్రం తెచ్చిన 'వికసిత్ భారత్ - గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అజీవికా మిషన్' పేరును పలకడానికి రాహుల్ ఇబ్బంది పడ్డారు. "ఆ చట్టం పేరు నాకు గుర్తురావడం లేదు. ఏంటది?" అని సదస్సులో ఉన్నవారిని అడిగారు. అంత క్లిష్టమైన పేరు పెట్టి, అసలు పథకాన్ని నీరుగారుస్తున్నారని ఎద్దేవా చేశారు.

మహాత్ముడిని మర్చిపోయేలా - ఖర్గే

ఈ సదస్సులో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా ప్రసంగించారు. "ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడం అంటే, మహాత్మా గాంధీ పేరును ప్రజల జ్ఞాపకాల నుంచి చెరిపేయడమే. గ్రామ స్వరాజ్ అనే భావనను దెబ్బతీయడమే వీరి లక్ష్యం. కొత్త చట్టాన్ని అమలు చేయకుండా అడ్డుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది. త్వరలో జరగబోయే పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తుతాం. దీనిపై ప్రభుత్వం అంతు చూస్తాం. గట్టిగా పోరాడతాం" అని ఖర్గే స్పష్టం చేశారు.

## మట్టితో ప్రతిజ్ఞ

సదస్సుకు దేశం నలుమూలల నుంచి వచ్చిన ఉపాధి హామీ కార్మికులు తమ వెంట పిడికెడు మట్టిని తీసుకొచ్చారు. రాహుల్ గాంధీ, ఖర్గేల సమక్షంలో ఆ మట్టిని మొక్కల్లో వేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. తమ హక్కుల కోసం పోరాడతామని ప్రతిజ్ఞ చేశారు. కాగా కాంగ్రెస్ పార్టీ జనవరి 10 నుంచి 'ఎమ్‌జీఎన్‌ఆర్‌ఈజీఏ బచావో సంగ్రామ్' పేరుతో దేశవ్యాప్త ఉద్యమాన్ని చేపట్టింది. 45 రోజుల పాటు ఈ నిరసనలు కొనసాగుతాయి. కొత్త చట్టాన్ని రద్దు చేసి, పాత ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేస్తోంది. పని హక్కును కాపాడాలని, పంచాయతీలకే అధికారాలు ఇవ్వాలని కోరుతోంది.

## విశాఖపట్నంలో గ్లోబల్ డెలివరీ సెంటర్...

# యాక్సెంచర్ సీఎస్ఓను కోరిన మంత్రి నారా లోకేశ్

మొదటి పేజి తరువాయి

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌కు అంతర్జాతీయ పెట్టుబడులు, ప్రతిష్ఠాత్మక సంస్థల భాగస్వామ్యాలు తీసుకురావడమే లక్ష్యంగా రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ దావోస్ పర్యటనలో వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు. తన పర్యటనలో నాలుగో రోజు ఆయన టెక్నాలజీ దిగ్గజం యాక్సెంచర్ (ూఛిఛివఅ్బతీవ), ప్రపంచ ప్రఖ్యాత కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం ప్రతినిధులతో వేర్వేరుగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏపీలో పెట్టుబడులు, విద్యాభివృద్ధికి ఉన్న అవకాశాలను వారికి వివరించి, కీలక ప్రతిపాదనలు ముందుంచారు.

విశాఖలో గ్లోబల్ డెలివరీ సెంటర్ ఏర్పాటు చేయండి

ముందుగా, యాక్సెంచర్ చీఫ్ స్ట్రాటజీ సర్వీస్ ఆఫీసర్ (సీఎస్ఓ) మనీష్ శర్మతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నంలో తమ గ్లోబల్ డెలివరీ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఇక్కడి మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులను సద్వినియోగం చేసుకొని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్లౌడ్, డిజిటల్ కార్యకలాపాలకు విశాఖను కేంద్రంగా మార్చుకోవాలని సూచించారు. ఏపీలో నైపుణ్యాభివృద్ధికి




తమ 'ఫ్యూచర్ రైట్ స్కిల్స్ నెట్‌వర్క్' ద్వారా సహకారం అందించి, సంస్థకు అవసరమైన వర్క్‌ఫోర్స్‌ను తయారు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అమరావతి క్వాంటం వ్యాలీ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ౌ×ఎ) లలో భాగస్వామ్యం కావాలని కూడా ఆహ్వానించారు. దీనిపై మనీష్ శర్మ స్పందిస్తూ.. ఏఐ టాలెంట్ అభివృద్ధిపై తమ సంస్థ భారీగా పెట్టుబడులు పెడుతోందని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 80,000 మంది ఏఐ నిపుణులను తయారు చేయడమే లక్ష్యమని, ఇందులో ఎక్కువ భాగం భారత్‌పైనే దృష్టి సారించామని వివరించారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై తమ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఏపీ విద్యార్థులకు కేంబ్రిడ్జి కోర్సులు

అనంతరం, కేంబ్రిడ్జి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డెబ్బీ ప్రెంటిస్‌తో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. ఏపీలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 8-10 తరగతుల విద్యార్థులకు వాతావరణ మార్పులు, సుస్థిరత, భవిష్యత్ నైపుణ్యాలపై కేంబ్రిడ్జి సర్టిఫైడ్ ఆన్‌లైన్ కోర్సులను ప్రారంభించాలని కోరారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలతో కలిసి జాయింట్ రీసెర్చ్, కరిక్యులమ్ డెవలప్‌మెంట్, ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజ్ కార్యక్రమాల కోసం ఒప్పందం చేసుకోవాలని ప్రతిపాదించారు. ఆంధ్రా యూనివర్సిటీ, ఐఐటీ తిరుపతి వంటి సంస్థలతో కలిసి ఏఐ, డేటా సైన్స్ వంటి అధునాతన రంగాల్లో పరిశోధనలు చేపట్టే అంశాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రతిపాదనలపై స్పందించిన డెబ్బీ ప్రెంటిస్, భారత్‌లో తాము ఇప్పటికే క్లైమేట్ ఎడ్యుకేషన్, డిజిటల్ స్కిల్స్‌పై దృష్టి సారించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలిస్తామని, త్వరలోనే తమ నిర్ణయాన్ని వెల్లడిస్తామని చెప్పారు.

# ఉత్తరాంధ్ర చిరకాల స్వప్నం సాకారం..

ఆంధ్రప్రదేశ్ విమానయాన రంగంలో ఒక చారిత్రక ఘట్టం నమోదైంది. విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలి విమానం ల్యాండ్ అయింది. ఉత్తరాంధ్ర ప్రజల సుదీర్ఘ కల సాకారం అయింది. ఉత్తర ఆంధ్రప్రదేశ్ చరిత్రలో భోగాపురం ఒక కీలక మలుపుగా నిలవబో తోంది. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల ఆర్థిక, సామాజిక, పట్టణాభివృద్ధికి ఇది కొత్త దిశను నిర్దేశించే శక్తివంతమైన ఉత్ప్రేరకంగా మారనుంది. ఈ అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వస్తే విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలతో పాటు పొరుగు రాష్ట్రమైన ఒడిశాకు కూడా భారీ ప్రయోజనం కలుగుతుంది. విదేశీ పెట్టుబడులు పెరగడంతో పాటు పర్యాటక రంగం కొత్త పుంతలు తొక్కుతుంది. ముఖ్యంగా, ఈ ప్రాజెక్ట్ ప్రాంతీయ అసమానతలను తగ్గించే సాధనంగా నిలుస్తుంది. ఈ విమానాశ్రయం ఒక నిర్మాణ ప్రాజెక్ట్ మాత్రమే కాదు.. అది ఉత్తర ఆంధ్ర ప్రజల ఆశలకు, అవకాశాలకు, భవిష్యత్తుకు ప్రతీక. ఇది పూర్తి స్థాయిలో కార్యకలాపాలు ప్రారంభిస్తే, ఉత్తరాంధ్ర ఆర్థిక పటంలో ఒక కొత్త అధ్యాయం మొదలవడం ఖాయం.

గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాలు..

భారతదేశంలో వేగంగా విస్తరిస్తున్న విమాన ప్రయాణ అవసరాలకు అనుగుణంగా, గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాలు కొత్త యుగానికి నాంది పలుకుతున్నాయి. ఖాళీ భూముల్లో పూర్తిగా కొత్తగా నిర్మించే ఈ విమానాశ్రయాలు ఆధునిక మౌలిక సదుపాయాలు, మెరుగైన సామర్థ్యం, పర్యావరణ హితమైన రూపకల్పనతో రూపొందుతున్నాయి. ఈ విమానాశ్రయాలు రద్దీ తగ్గించడం, ప్రాంతీయ అభివృద్ధిని వేగవంతం చేయడం, పర్యాటకం, వ్యాపారాన్ని ప్రోత్సహించడం మాత్రమే కాకుండా, స్థిరమైన (సస్టెయినబుల్) అభివృద్ధికి మార్గం వేస్తున్నాయి. గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాలు భారతదేశ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఒక కీలక మైలురాయిగా నిలుస్తున్నాయి..

అంచనాలకన్నా ముందంజలో నిర్మాణం..

ఈ విమానాశ్రయ నిర్మాణాలు అంచనాలకు మించి వేగంగా సాగుతున్నాయి.. షెడ్యూల్‌కు ముందే పనులు సాగడం వెనుక రాష్ట్ర ప్రభుత్వ సహకారం, ప్రైవేట్ పెట్టు బడుల సమన్వయం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ విమానాశ్రయం నిజమైన ప్రభావం పర్యాటక రంగంలో స్పష్టంగా కనిపించనుంది. విశాఖపట్నం తీరప్రాంతాల సౌందర్యం, అరకు లోయల ప్రకృతి వైభవం,

# నిండని మిషన్ భగీరథ ట్యాంకులు పట్టించుకోని ఏఈ

**అక్షర విజేత మెదక్ :** పాపన్నపేట మండల పరిధిలోని అన్నారం గ్రామంలో గత కొద్దిరోజులుగా మిషన్ భగీరథ తాగునీరు సరఫరా పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. గ్రామంలో ఉన్న 60 వేల లీటర్ల సామర్థ్యం గల ఒక ట్యాంకు, 40 వేల లీటర్ల సామర్థ్యం గల మరో ట్యాంకు నెలల తరబడి పూర్తిగా నిండడం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజువారీగా రెండు ట్యాంకుల నీరు సరఫరా కావాల్సి ఉండగా, ప్రస్తుతం నీరు రావడం లేదు, వచ్చినా అతి తక్కువగా మాత్రమే వస్తోందని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ సమస్యపై సంబంధిత ఏజెన్సీ సిబ్బందిని, అలాగే మిషన్ భగీరథ అధికారులను సంప్రదిస్తే "మీది నుంచి ఇన్ఫ్లో తక్కువగా ఉంది, నీటి ఫ్లో సరిగా లేదు, ఫోర్స్ కూడా తక్కువగా ఉంది, అందుకే నీళ్లు రావడం లేదు" అని మిషన్ భగీరథ ఏఈ సమాధానం ఇస్తున్నట్లు గ్రామ ప్రజలు చెబుతున్నారు. అయితే ఇదే విషయమై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చినా, నీళ్లు వస్తున్నాయి" అని చెప్పడం తప్ప, క్షేత్రస్థాయిలో సమస్యను పరిశీలించి పరిష్కరించే ప్రయత్నం చేయడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గత కొన్ని నెలలుగా 60 వేల లీటర్ల ట్యాంకు, 40 వేల లీటర్ల ట్యాంకు పూర్తిగా నిండని పరిస్థితి కొనసాగుతుండగా, దీనివల్ల గ్రామంలో తాగునీటి కొరత తీవ్రంగా ఏర్పడింది. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో నీటి అవసరాలు తీరక మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు చెబుతున్నారు. ఇళ్లలో తాగడానికి, వంట అవసరాలకు కూడా సరిపడా నీరు లేక గ్రామపంచాయతీ నీటి సరఫరాపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు వాపోతున్నారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులను ప్రశ్నిస్తే మాకేం సంబంధం లేదు అంటూ బాధ్యతను ఒకరిపై ఒకరు నెట్టేస్తున్నారని గ్రామ ప్రజలు మండిపడుతున్నారు. మిషన్ భగీరథ వంటి కీలక తాగునీటి పథకంలో ఇలాంటి నిర్లక్ష్యం ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారుతుందని వారు హెచ్చరిస్తున్నారు. సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని కూడా గ్రామస్తులు స్పష్టం చేస్తున్నారు. ఇకనైనా పై అధికారులు స్పందించి అన్నారం గ్రామానికి సరిపడా ఇన్ఫ్లో వచ్చేలా చర్యలు తీసుకోవాలని, రెండు ట్యాంకులు పూర్తిస్థాయిలో నిండే విధంగా నీటి సరఫరా వ్యవస్థను సరిచేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మిషన్ భగీరథ పథకం ఉద్దేశ్యానికి అనుగుణంగా ప్రతి ఇంటికీ నిత్యం తాగునీరు అందేలా బాధ్యతాయుతంగా అధికారులు పనిచేయాలని అన్నారం గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# నేడు పాపన్నపేట జూనియర్ కళాశాలలో పేరెంట్స్ మీటింగ్

ప్రిన్సిపాల్ సిహెచ్ నర్సింలు




**అక్షరవిజేత,పాపన్నపేట :** బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన పాపన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేడు శుక్రవారం మెగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ నర్సింలు తెలిపారు. ఇటీవల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు అయిన సంస్కరణలు, ల్యాబ్ మెటీరియల్, స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ, విద్యార్థుల ముఖ గుర్తింపు హాజరు, పోటీ పరీక్షలు నీట్,జెఈఈ, ఎంసెట్, లకు సంబంధించి ఫిసిక్స్ వాలా,ఖాన్ అకాడమీ, క్లాట్ లైన్ ఎగ్జామ్ లు, ప్రైవేటు కళాశాలకు దీటుగా, తరగతి గదులు డిజిటలైజేషన్ జరిగి, ఐఎఫ్ బీఎస్, ఐడి పిఎస్, ప్యానల్స్ బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ నుంచి పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కళాశాల పూర్వ విద్యార్థుల సక్సెస్ స్టోరీస్ ప్రదర్శన కూడా ఉంటుందన్నారు. కళాశాల అన్ని హంగులతో, అగ్నిమాపక నిరోధకాలు కూడా స్థిర పరచబడ్డాయని పేర్కొన్నారు. హెల్ప్ ప్రోగ్రామ్ లో భాగంగా ధ్యానము, మానసిక ఒత్తిడి నివారణ, కళాశాల విద్యార్థి విద్యార్థులకు ఉపయుక్తంగా ఉన్నాయని చెప్పారు. వీటిలో భాగంగా తల్లిదండ్రుల విలువైన సూచనల సలహాలు తీసుకుంటూ, వారి పిల్లల విద్యా ప్రగతిని, అకాడమిక్ ప్రోడక్ట్?ని తెలపడంలో భాగంగా ఈ సమావేశ ఏర్పాటుకు విద్యార్థుల తల్లిదండ్రులు తప్పకుండా రావాలని ప్రిన్సిపాల్ సిహెచ్ నర్సింలు విజ్ఞప్తి చేశారు.

# సేవే మార్గం.. సేవే లక్ష్యంగా..



టిడిపి ప్రస్థానం నుంచి బద్దంపల్లి సర్పంచ్ వరకు రాంరెడ్డి రాజకీయ ప్రస్థానం

**అక్షరవిజేత జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జన వరి, 22) :** ఆయన పేరు వింటేనే నమ్ముకున్న వ్యక్తులకు, నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఉండే మనస్తత్వమని, 1982లో స్వర్గీయ ఎన్టీఆర్ ప్రభంజనంలో ప్రారంభమైన టిడిపిలో మాజీ ఎంపీపీ కీ: శే: బత్తిని భూమయ్య గౌడ్ నేతృత్వంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని బద్దంపల్లి గ్రామానికి చెందిన బద్దం రాంరెడ్డి తన అనుచరులతో కలిసి టిడిపిలో చేరారు. అప్పటి నుంచి టిడిపిలోనే కొనసాగుతూ నమ్ముకున్న వ్యక్తులకు ఏ ఆపద వచ్చినా తాను ముందుండి ఆదుకునే మనస్తత్వం ఆయన సొంతం. 1982 నుంచి 2023 వరకు టిడిపి పార్టీ అధికారంలో ఉన్న, లేకపోయినా నమ్ముకున్న సిద్ధాంతమే తన ఊపిరిగా టిడిపి పార్టీకి విశేష సేవలందించాడు. బద్దంపల్లి గ్రామానికి చెందిన కీ: శే: బద్దం రాజక్క-బుచ్చిమల్లు దంపతులకు ఐదవ సంతానంగా జన్మించిన బద్దం రాంరెడ్డి ప్రజలకు సేవ చేసే అదృష్టం కోసం ఎదురు చూశాడు. ఈ క్రమంలో స్వర్గీయ ఎన్టీఆర్ ప్రారంభించిన టిడిపిని వేదికగా చేసుకున్నాడు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఉద్యమం సందర్భంగా టిడిపి తెలంగాణలో కనుమరుగై పోయినప్పటికీ పార్టీ కోసమే పని చేశాడు. ప్రజా ప్రతినిధిగా అవకాశం రాకపోయినా నిత్యం ప్రజలలో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పరితపించేవాడు. 1982 నుంచి టిడిపి పార్టీలో క్రియాశీల నాయకునిగా ఎదిగిన ఆయన ఎంతోమంది యువకులకు ఆదర్శనీయం. 1982 నుంచి టిడిపి బలపర్చిన అభ్యర్థుల గెలుపులో ఆయన పాత్ర కీలకం. కాగా టిడిపిలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగిన గండ్ర సత్యనారాయణ రావు ఆహ్వానం మేరకు 2023లో ఆయన కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అదే సంవత్సరంలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థిగా గండ్ర సత్యనారాయణ రావు భారీ మెజార్టీతో గెలిచేలా వ్యూహాలు పన్నాడు. అనంతరం 2025 నవంబర్ లో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడ్డ బద్దంపల్లి గ్రామ సర్పంచ్ గా ప్రజలు బద్దం రాంరెడ్డిని ఏకగ్రీవ సర్పంచ్ గా ప్రజలు ఎన్నుకున్నారు. నికార్సైన వ్యక్తిత్వం..మంచి మనస్తత్వం కలిగిన బద్దం రాంరెడ్డి ఈ సందర్భంగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ.నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడ్డ బద్దంపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీనిచ్చారు.

# సోషల్ ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయిలో సోషల్ టాలెంట్ టెస్ట్



**అక్షరవిజేత,పాపన్నపేట :** మండల కేంద్రమైన పాపన్నపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ సోషల్ స్టడీస్ టీచర్ ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయిలో టాలెంట్ టెస్ట్ ను నిర్వహించారు.ఈ టాలెంట్ టెస్ట్ కు సంబంధించిన ప్రశ్నపత్రాల సీల్డ్ కవర్ ను మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి, స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ చేతుల మీదుగా ఓపెన్ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి టాలెంట్ టెస్టులు నిర్వహించడం వలన సబ్జెక్టు పై మంచి పట్టు ఏర్పడి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. టాలెంట్ టెస్ట్ లో ఇంగ్లీష్ మీడియం లో ప్రథమ స్థానం టీ శృతి యూసఫ్ పేట్, ద్వితీయ స్థానం ఎం పావని పాపన్నపేట, తృతీయ స్థానం పచ్చ సౌజన్య పొడిచన్ పల్లి, తెలుగు మీడియంలో ప్రథమ స్థానం కె. జనార్దన్ పాపన్నపేట, ద్వితీయ స్థానం కె శృతి కేజీబీవీ పాపన్నపేట, తృతీయ స్థానము ఏ అక్షిత పాపన్నపేట సాధించారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా సోషల్ ఫోరం అధ్యక్షులు తిరునగిరి నర్సింలు, సాంఘిక శాస్త్ర మండల కోఆర్డినేటర్ ప్రసాద్ రెడ్డి, డాక్టర్ బి.దేవయ్య, రఫిక్, వెంకటరామిరెడ్డి, కిషన్ ప్రసాద్, కే.శ్రీనివాస్,గోపాల్, కొమ్మ శ్రీనివాస్, విశ్వనాథ్,రజిత, లక్ష్మి, దయాశీల, తదితరులు పాల్గొన్నారు.

# చీఫ్ ప్లానింగ్ అధికారులతో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య సమీక్ష సమావేశం

**అక్షర విజేత: హన్మకొండ :** వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధిపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గురువారం హనుమకొండ కలెక్టరేట్‌లోని ఎంపీ ఛాంబర్‌లో చీఫ్ ప్లానింగ్ (సి.పి.ఓ) అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో చేపట్టే అభివృద్ధి పనుల కోసం ఎంపీ నిధుల నుండి మొత్తం రూ. 8 కోట్ల 30 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులకు అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ ఇచ్చిన తేదీ నుంచి మూడు నెలల లోపు పనులు ప్రారంభించాలని, లేనిపక్షంలో పనులు రద్దు చేయాలని అధికారులను స్పష్టంగా ఆదేశించారు. ఎం.పీ నిధుల ద్వారా చేపట్టే ప్రతి అభివృద్ధి పనికి సంబంధించిన పురోగతి వివరాలు తప్పనిసరిగా పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని, ప్రజలకు పూర్తి సమాచారం అందుబాటులో ఉండేలా పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. పనుల అమలులో ఎలాంటి టెక్నికల్ సమస్యలు తలెత్తినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు తెలిపారు. నియోజకవర్గంలోని మౌలిక వసతుల అభివృద్ధి, రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సరఫరా, ఆరోగ్యం, విద్య వంటి రంగాలతో పాటు ప్రజలకు ప్రత్యక్షంగా మేలు చేసే కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీ డా. కడియం కావ్య అన్నారు. అభివృద్ధి పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా నిర్దేశిత కాలపరిమితిలోనే పనులు పూర్తయ్యేలా కఠినంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అధికారులు ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలు, పెండింగ్ ప్రాజెక్టుల స్థితి, భవిష్యత్తులో అమలు చేయనున్న ప్రణాళికలను ఎంపీకి వివరించారు. ప్రజా ప్రయోజనమే లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని చీఫ్ ప్లానింగ్ అధికారులు సత్యనారాయణ రెడ్డి, చంద్రకళ, కొట్యా నాయక్, బాబురావు, పంచాయతీరాజ్ అధికారులు ఆత్మా రామ్, రమేష్ బాబు, కిషన్, సతీష్ బాబు, ఆర్ అండ్ బి.ఈ.ఈ సురేష్ బాబు, టీజీఈడబ్ల్యూఐడిసీ అధికారి కిషన్, డిడబ్ల్యుఓ రాజమణి, మిషన్ భగీరథ అధికారి శ్రీకాంత్, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# మొగుళ్ల పల్లి జెడ్. పి.హెచ్. ఎస్. పాఠశాల ఆవరణలో సి ఎం కప్ 2026 క్రీడాల పోటీలు విజయవంతం..





**అక్షరవిజేత, జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,( జనవరి, 22) :** ప్రభుత్వ ఆదేశానుసారం జడ్.పి.హెచ్.ఎస్ మొగుళ్ళపల్లి పాఠశాల ఆవరణలో సీఎం కప్ 2026 క్లస్టర్ లెవెల్ క్రీడా పోటీలు విజయవంతంగా ముగించడం అయినది మొగుళ్ళపల్లి క్లస్టర్లు క్రీడా పోటీలకు ముఖ్య అతిథులుగా మండల ఎమ్మార్వో సునీత, మండల అభివృద్ధి అధికారి సూపర్డెంట్ సత్యనారాయణ, హాజరై క్రీడాకారులను ఉద్దేశించి ప్రభుత్వం తీసుకున్నటువంటి సీఎం కప్ 2026 పాల్గొనే క్రీడాకారులు వారి ప్రతిభను ప్రదర్శించి మండల స్థాయికి సెలెక్ట్ కావాలని, ఆటల ద్వారా శారీరక మానసిక ఆరోగ్యంతో పాటు వివిధ ఉద్యోగాలలో రిజర్వేషన్ ఉన్నందున మంచి ప్రతిభ కనబరిచి మీ ఊరికి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భాగ్యశ్రీ, వెంకన్న, సురేందర్,కుమారస్వామి, ప్రవీణ్,పద్మా కళ్యాణి, లలిత, విజయభాస్కర్, మండల సీనియర్ పీడీ రాజయ్య, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని క్రీడల పోటీల కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చిలక మారి శ్రీనివాస్, ని ఘనంగా సన్మానించిన పద్మశాలి చేనేత కార్మికుల సంఘం నాయకులు..





**అక్షరవిజేత, జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనవరి, 22) :** జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఎనిమిదవ వార్డు నంబర్ గా గెలుపొందిన శ్రీ చిలుకమారి శ్రీనివాస్ ని పద్మశాలి సంఘం నాయకులు చేనేత కార్మికులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ భీమనాధుని సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ శ్రీనివాస్ వార్డ్ నెంబర్ గా గెలుపొందడం ఆనందదాయకమని మొగుళ్ళపల్లి సమగ్ర అభివృద్ధి కోసం పాలకమండలి అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు అలాగే చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న అనేక ఇబ్బందులను సత్యనారాయణ అడిగి తెలుసుకున్నారు ముఖ్యంగా చేనేత కార్మికులు పొద్దంతా కష్టపడితే 200 రూపాయల కూడా కూలి గిట్టుబాటు కావడం లేదని కావున రాష్ట్ర ప్రభుత్వం నెలకు 20 వేల రూపాయలు కూలిగిట్టుబాటు అయ్యే విధంగా పనికల్పించాలని ప్రతినెల చేనేత బంధు పథకం కింద 2,000 నేత కార్మికునికి కండెల చుట్టే వారికి 500 రూపాయలు గత ప్రభుత్వంఅందించిన విధంగానే ఈ ప్రభుత్వం కూడా అందించి చేనేత కార్మికులకు చేయూతనివ్వాలని మరియు 50 నిండిన చేనేత కార్మికులకు వృద్ధాప్య పింఛను వెంటనే మంజూరు చేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ని కోరారు.

# నువ్వు పంట వేసవికాల సాగుపై రైతులకు అవగాహన





**అక్షర విజేత,రాయికల్:** రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో గురువారం రోజున అఖిలభారతీయ నువ్వుల సమన్వయ పరిశోధన పథకం ద్వారా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం జగిత్యాల ఆధ్వర్యంలో గిరిజన నువ్వు పంట సాగులో రైతులకు శిక్షణపై అవగాహన శిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా రైతు వ్యవసాయ శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రైతులు గతంలో సాగుచేసిన నువ్వు పంటలకు ఎదురైన సమస్యలు,కాండం ఆకుల మీద వచ్చే తెగుళ్ల గురించి క్రిమి కీటకాల గురించి, వేసవిలో నువ్వు పంటను ఎలా వెయ్యాలి, ఏ పద్ధతిన సాగు చేయాలి ఏ విధంగా సాగు చేస్తే పంట మంచి దిగుబడితో వస్తుందో వివరిస్తూ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్ నాయకులు కాటిపల్లి గంగారెడ్డి, మరిపెల్లి నారాయణగౌడ్ , సామల్ల వేణు,సురుకంటిరాజరెడ్డి కాటుపల్లి నారాయణరెడ్డి ఎఫ్.పి. సి చైర్మన్ గడ్డంరాజేందర్ రెడ్డి రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలలో 12వ వార్డులో పోటీ చేసే అవకాశం కలిపించాలి

మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డికి కంబాలపల్లి సురేందర్ వినతి.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మున్సిపల్ బిఆరస్ పార్టీ అధ్యక్షులు అల్వాల్ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆరస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డిని కలసి తనకు 12వ వార్డ్ లో పోటీ చేసే అవకాశం కలిపించాలని బిఆరస్ పార్టీ నాయకుడు, సామజిక వేత అంబేద్కర్ వాది కంబాలపల్లి సురేందర్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శేరిగూడ లో నేను చేసిన సామజిక సేవ కార్యక్రమాలు, ప్రజల మనిషి గా నాకున్న మంచి పేరుతో బిఆరస్ పార్టీ టికెట్ నాకు కేటాంచినట్లు అయితే కౌన్సిలర్ గా గెలిచితిరుతాను అన్నారు. ఈ కార్యక్రమం లో తాళ్ల కుమార్ గౌడ్, మొద్దు వేణుగోపాల్ రెడ్డి, కొంగరి జంగయ్య పాల్గొన్నారు.

# నేడు టేక్మాల్ దర్గాలో ఉరుసు ఉత్సవాలు



**అక్షర విజేత, టేక్మాల్ :** హజరత్ షాహిద్ అల్లా దర్గా ఉరుసు ఉత్సవాలు మెదక్ జిల్లా టేక్మాల్ మండలం లో శుక్రవారం నాడు సాయంత్రం ఉరుసు ఉత్సవాలు నిర్వహించినట్లు దర్గా పీఠాధిపతి సయ్యద్ షా అహ్మద్ నూరుల్లా హుసేని హుసేని ఖాద్రి ఆధ్వర్యంలో ఉత్సవాలు జరుపుతున్నట్లు తెలిపారు.భగవంతుడు దిష్టిలో మానవులు అందరూ సమానులు అని చాటిచెప్పిన హజరత్ షాహిదల్లా ఖాద్రి ఉరుసు ఉత్సవాల్లో ఈనెల 23,వ తేదీన టేక్మాల్ దర్గాలో ఆశ్రయంలో జరుగుతాయి ప్రతి సంవత్సరం ఆనవాయితీగా సంప్రదాయంగా జరుగుతాయన్నారు. టేక్మాల్ కేంద్రంలోని కింది వీధి నుంచి గ్రంధం చాదర్ ను ప్రత్యేక ప్రార్థనలతో ఊరేగింపుగా తీసుకువచ్చి దర్గాలో సమర్పిస్తారు దర్గాను రంగురంగుల విద్యుత దీపాలతో అందంగా అలంకరిస్తారు ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో అందరూ ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని మెదక్ జిల్లా మైనార్టీ కాంగ్రెస్ చైర్మన్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ మజహర్ తెలిపారు..

# రైతులందరూ ఫార్మర్ రిజిస్టర్ చేసుకోవాలి

జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ దేవ్ కుమార్



**అక్షర విజేత, పెద్దశంకరంపేట్:** జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ దేవ్ కుమార్ మల్కాపూర్ గ్రామంలో ఫార్మర్ రిజిస్ట్రీ పై రైతులకు అధికారులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది, దీనిలో భాగంగా రైతులందరు మీసేవ ద్వారా కానీ లేదా వ్యవసాయ అధికారుల ద్వారా కానీ తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని సూచించడమైనది దీనిద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుకుసులువవుతుందని,కావున రైతులు తమ ఆధార్, పట్టాపాసుబుక్ మరియు బ్యాంకు అకౌంట్ వివరాలను తీసుకొని సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారి లేదా మీసేవ లో నమోదు చేయించుకుంటే 11 అంకెల గుర్తింపు సంఖ్య వస్తుందని తెలిపారు.. ఈ నమోదు కార్యక్రమం 100 శాతం పూర్తి కావాలని అధికారులను ఆదేశించడమైనది కార్యక్రమంలో మల్కాపూర్ సర్పంచ్ రాజేశ్వరి సుభాష్ వ్యవసాయ అధికారులు వినీత్, అఖిల్,సుభాష్ ఉన్నారు

# వివేక్ నేతాజీ ప్రతిభా పరీక్ష ఫలితాలు విడుదల

**అక్షర విజేత నారాయణపేట జిల్లా/ఊట్కూర్ :** నేతాజీ సుభాష్ చంద్రబోస్ మరియు వివేకానంద జయంతులను పురస్కరించుకొని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 20న ప్రతిభా పరీక్షను నిర్వహించడం జరిగింది. ఇట్టి పరీక్షలో మండలంలోని 3వ, 5వ, 7వ, 9వ, 10వ తరగతి విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఇట్టి పోటీ పరీక్షలో విజేతలుగా నిలిచిన విద్యార్థుల ఫలితాలను తపస్ మండల అధ్యక్షులు కృష్ణ విడుదల చేయడం జరిగింది. 10వ తరగతి విభాగంలో మొదటి స్థానంలో పి. పూజ (పీఎం శ్రీ జడ్.పి.హెచ్.ఎస్ చిన్న పొర్ల), ద్వితీయ స్థానంలో జి. మహేష్ (జడ్.పి.హెచ్.ఎస్ ఉట్కూర్ ) , 9వ తరగతి విభాగంలో మొదటి స్థానంలో కె. సాయి కిరణ్ (జడ్.పి.హెచ్.ఎస్ పెద్ద జట్రం), ద్వితీయ స్థానంలో కె. స్పందన (పీఎం శ్రీ బాలికల ఉన్నత పాఠశాల ఉట్కూరు) , 7వ తరగతి విభాగంలో మొదటి స్థానంలో భార్గవి ( యుపిఎస్ నిడుగుర్తి) , ద్వితీయ స్థానంలో మంజునాథ్ ( పీఎం శ్రీ జడ్పిహెచ?స్ చిన్నపొర్ల) , 5వ తరగతి విభాగంలో మొదటి స్థానంలో యశ్వంత్ ( యుపిఎస్ అవసలోని పల్లి), ద్వితీయ స్థానంలో మహేశ్వరి ( పిఎస్ శ్రీరాంనగర్), 3వ తరగతి విభాగంలో మొదటి స్థానంలో కవినాష్ ( యుపిఎస్ నిడుగుర్తి) , ద్వితీయ స్థానంలో ఆరుష్ ( పిఎస్ సమిస్తాపూర్ ) మరియు అశ్విత ( పిఎస్ ఎర్గాట్ పల్లి) విద్యార్థులు విజయం సాధించినట్లు తెలపడం జరిగింది. ఇట్టి ప్రతిభా పరీక్షలో మండలంలోని ప్రతి విద్యార్థులు కూడా ఎంతో చక్కని ప్రతిభ కనబరిచారని తెలపడం జరిగింది. ఇట్టి ప్రతిభా పరీక్షకు విద్యార్థులను సంసిద్ధం చేసినటువంటి ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలపడం జరిగింది. విజేతలకు బహుమతులు జనవరి 26న అందించడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమంలో తపస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్, జిల్లా సమన్వయకర్త నర్సింగప్ప, కోశాధికారి రమేష్, తపస్ నాయకులు శేషప్ప, రాములు, పారిజాత, తిరుపతి నాయక్, విజయలక్ష్మి, ప్రతిభ, అనిత , వసుంధర, పృథ్వి రాజ్ , కిరణ్, బన్నేశ్, తదితరులు పాల్గొనడం జరిగింది...





# ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి





దేవరపల్లి భాగ్యమ్మ, శిగ జంగమ్మలు.

జన్మదినం సందర్భంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, వాటర్ బాటిల్లు అందజేత.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** శిగ భరద్వాజ్ గౌడ్ పుట్టిన రోజు సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్, వాటర్ బాటిళ్లు అందజేశారు. గురువారం ఆదిభట్ల మున్సిపాలిటీ శిగ వీరస్వామి గౌడ్, కొంగరకలాన్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కృష్ణ, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో 1 తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, వాటర్ బాటిళ్లు శిగ విజయలక్ష్మి, వీరస్వామి గౌడ్ కుమారుడైన శిగ భారత్వాజ్ గౌడ్ జన్మదిన సందర్భంగా 71 మంది విద్యార్థులకు అంగన్వాడి విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన దేవరపల్లి భాగ్యమ్మ, శిగ జంగమ్మలు మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కొంగరకలాన్ ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలో పంపిణీ చేసిన శిగ వీరస్వామి గౌడ్ ను కుమారుడైన శిగ భరాత్వాజ్ గౌడ్ గురించి మాట్లాడుతూ అమెరికాలో ఎమ్మెస్ చేస్తున్న మన స్కూల్ విద్యార్థులకు సహాయం చేయడం అభినందనీయమని తెలిపారు. మాజీ గ్రామపంచాయతీ మెంబర్ ఉడతల వీరస్వామి గౌడ్ మాట్లాడుతూ... అమెరికాలో ఎమ్మెస్ చదువుతున్న శిగ భరత్వాజ్ గౌడుకు జన్మదిన శుభాకాంక్షలు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని, విద్యార్థులు మీరందరూ ఆదర్శంగా తీసుకుని ఉన్నత చదువులు చదువుకొని మనకు చదువులు చెప్తున్నా ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకువస్తారని ఆశిస్తున్నాను. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు శిగ భారత్వాజ్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉడుగుల ప్రభాకర్ గౌడ్, కాకి శ్రీకాంత్ ముదిరాజు, నాయిని నిరంజన్ గౌడ్, ఉడుగుల మధుసూదన్ గౌడ్, శిగ రాజు గౌడ్, నరసింహ గౌడ్, గణేష్ గౌడ్, రాజు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రాములు, మాధవి, అంగన్వాడీ టీచర్ సంగీత తదితరులు పాల్గొన్నారు.

# వసంత పంచమికి విస్తృత ఏర్పాట్లు



**తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:**

తాడేపల్లిగూడెం మండలం వీరంపాలెం శ్రీ బాలా త్రిపుర సుందరి పీఠం లో శుక్రవారం నిర్వహించే వసంత పంచమి వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేశారు. పీఠం ప్రాంగణంలో కొలువైయున్న శ్రీ మేధా సరస్వతి అమ్మవారు రాష్ట్రవ్యాప్తంగా విశేష ఖ్యాతిని గడించిన విషయం తెలిసిందే. సరస్వతీ అమ్మవారి జన్మదినంగా చెప్పబడే వసంత పంచమి పర్వదినాన అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహిస్తే చిన్నారులకు విశేష ప్రజ్ఞాపాటవాలు లభిస్తాయని భక్తుల నమ్మకం. ఉత్తరాయన పుణ్యకాలంలో వచ్చే వసంత పంచమిని భక్తులు విశేషమైన దివ్యజ్ఞానయోగ దినంగా భావిస్తూ ఉంటారు. తమ చిన్నారులచే అమ్మవారి సన్నిధిలో అక్షరాభ్యాస కార్యక్రమాలు సరస్వతీమాతకు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహింపజేసి తమ పిల్లలకి విశేష జ్ఞాన మరియు మేధ సమపార్జన కలగాలని కోరుకుంటూ ఉంటారు. అమ్మవారి అనుగ్రహంతో పీఠంలో అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించుకున్న వారు ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వివిధ స్థానాల్లో ఉన్నతమైన ప్రతిభాపాటవాలు గణించడం విశేషంగా భక్తులు చెప్పుకుంటూ ఉంటారు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం పెరుగుతూ వస్తున్న భక్తుల తాకిడిని దృష్టిలో ఉంచుకొని శ్రీ బాలా త్రిపుర సుందరి పీఠం ప్రాంగణంలో కొలువై ఉన్న మేధా సరస్వతి అమ్మవారి ప్రాంగణంలో అక్షరాభ్యాస సరస్వతీ పూజా కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు విశేష ఏర్పాటు చేస్తున్నట్లు పీఠం నిర్వాహకులు బ్రహ్మశ్రీ గరిమెళ్ళ వెంకటరమణ శాస్త్రి తెలిపారు. ఏకకాలంలో 200 మంది కూర్చుని విధంగా ఏర్పాట్లను విస్తృతపరిచామని విచ్చేసిన భక్తులు ఎక్కువ సమయం నిరీక్షించకుండా సాధ్యమైనంత త్వరగా కార్యక్రమాన్ని నిర్వహించి పంపేందుకు ఏర్పాటు చేస్తున్నామని, భక్తులకు ప్రసాద వితరణతో పాటు అన్న సమారాధన కూడా నిర్వహిస్తామని తెలియజేశారు. సేవా కార్యక్రమాల్లో పీఠానికి చెందిన సేవా కార్యకర్తలు 200 మంది సేవలందిస్తారని చెప్పారు. ఉదయం 6 గంటల నుంచి అక్షరాభ్యాస కార్యక్రమాలు ప్రారంభమవుతాయని భక్తుల తాకిడి ఉన్నంతవరకు నిరంతరాయంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. దీని కోసం పీఠప్రాంగణాన్ని విశేషంగా అలంకరిస్తున్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన లక్ష్యంగా వివిధ ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నాం

కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది..

రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క..





**అక్షర, విజేత జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనవరి, 22) :** గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రామాలయం నుండి 5 ఇంక్లైన్ రోడ్డు వరకు రూ.200 లక్షలతో నూతనంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి సీతక్క భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్ లతో కలిసి టెంకాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం సుభాష్ నగర్ కమ్యూనిటీ హాల్లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరెలు పంపిణీ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన లక్ష్యంగా వివిధ ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు సంతోషంగా ఉండాలంటే స్వతహాగా ఖర్చు పెట్టుకునే స్వేచ్ఛ ఉండాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళాభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అధికారం చేపట్టగానే మహిళలకు రూపాయి ఖర్చు లేకుండా ఉచిత బస్సు సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.... భూపాలపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.63 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు.వార్డుల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు రూ.15 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ప్రధాన లక్ష్యంతో మహిళలకు ఇందిరమ్మ క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్తు వంటి పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.

# పేద విద్యార్థులకు సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి



**అక్షర విజేత గజ్వేల్:** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం శివార్ వెంకటాపూర్ పాఠశాల విద్యార్థులకు జిఎంటి కోఆర్డినేటర్ లైన్స్ క్లబ్ 320 డి లయన్ పరమేశ్వర చారి ఈనెల 26న తన జన్మదినాన్ని పురస్కరించుకొని నాలుగు కార్పెట్లను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో బడుగు బలహీన వర్గాల పిల్లలు విద్యనభ్యసిస్తారు వారికి ఏదో రకంగా తోడ్పాటున అందించాలనే ఉద్దేశంతో కార్పెట్లను ఇవ్వడం జరిగింది అని అన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచి మంచి క్రమశిక్షణను ఏర్పాటు చేసుకొని పాఠశాలకు క్రమం తప్పకుండా రావాలని తల్లిదండ్రులకు గ్రామస్తులకు సమాజానికి ఉపయోగపడేటువంటి పౌరులుగా తయారవ్వాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ గజ్వేల్ ప్రెసిడెంట్ ఉప్పల మెట్టయ్య మాట్లాడుతూ విద్యార్థులకు అతి త్వరలోనే ఐదు కంప్యూటర్ టేబుల్స్ను ఇప్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీ వెంకట్ రాములు లైన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ మల్లేశం గౌడ్ లైన్స్ క్లబ్ మైత్రి అల్వాల్ ప్రెసిడెంట్ రమణారావు, స్థానిక సర్పంచ్ తుమ్మల కనకయ్య ముదిరాజ్ పిఆర్టియు మర్కూక్ మండల ప్రెసిడెంట్ శ్రీనివాసరావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూచి రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు కొత్త నరేందర్, రెడ్డి ఉపాధ్యాయులు తుమ్మ.కుమార్,సృజన పద్మజ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇష్టానుసారంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు

సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి



**అక్షర విజేత గజ్వేల్ :** పాఠశాలలోని విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హైమావతి హెచ్చరించారు. జగదేవపూర్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. భాగరా అన్నం ఆలుగడ్డ చిక్కుడు టమాటా మిక్స్ కూరలను తనికి చేశారు. విద్యార్థులను వడ్డించే ప్రక్రియలో విద్యార్థుల అన్నం కి సరిపోయేంత కూరను పెట్టాలని వంట సిబ్బందిని ఆదేశించారు. కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని మీ ఇష్టానుసారంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులతో పలకరిస్తూ కూరలో చిక్కుడు, ఆలు ముక్కలను పడవెయ్యవద్దని అన్ని మంచిగా నమిలి తినాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు కూర్చుని తినెదగ్గరుకు వెళ్లి అన్నం కూర వడ్డించాలని వంట సిబ్బందిని ఆదేశించారు. పిల్లలకు చదువు మధ్యాహ్న బోజన విషయం లో రాజీపడవద్దని ఉపాధ్యాయులను ఆదేశించారు. జగదేవ్ పూర్ కొండపాక మండలాల తహసిల్దార్ కార్యాలయంలో ఎలక్ట్రోరల్ మ్యాపింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఆయా మండలాల్లో ఎలక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియ మందకొడిగా సాగుతున్నందున అసహనం వ్యక్తం చేశారు. ఎలక్టోరల్ మ్యాపింగ్ 100 శాతం పూర్తి చెయ్యాలి. ఆయా వార్డుల వారిగా జీపిఓలు,సూపర్ వైజర్ లు, బిఎల? లు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రోగ్రెస్ తక్కువున్నా పోలింగ్ స్టేషన్ లలో బి ఎల్ ఓ ల పనితీరును పర్యవేక్షణ తహసీల్దార్లను ఆదేశించారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణకు సంబంధించిన అన్ని పనులను ఫీల్డ్ స్థాయిలో ఇంటింటి తనిఖీలు వేగవంతం చేయాలని ప్రతి రోజు చేసిన మ్యాపింగ్ వివరాలు కంప్యూటర్ లో అప్లోడ్ చేసే ప్రక్రియను పరిశీలించారు.

# విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ముఖ్యమే



**అక్షరవిజేత,రాయికల్:** రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలకు 'రామాజీపేట దుబాయ్ వారధి సంఘం' సభ్యులు విద్యార్థుల క్రీడల కొరకు గురువారంరోజు ఆర్థిక చేయూతని పాఠశాల ఉపాధ్యాయులకు అందించారు. సందర్భంగాదుబాయ్ వారధి సంఘం సభ్యుడు వట్టిమల్ల శ్రీనివాస్(దుబాయ్ శ్రీను) మాట్లాడుతూ చిన్న వయసు నుండే విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ఆటలు ఉన్నతమైన స్థానానికి తీసుకెళ్తాయని,ఆటలు విద్యార్థులలో పోటీ తత్వంతో పాటు క్రీడా స్ఫూర్తిని కలిగిస్తాయని,మంచి క్రీడాకారులుగా తయారవుతారని తెలిపారు.దుబాయ్ వారధి సంఘంతో పాటు మనగ్రామంలో మన ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి మన వంతు చేయూతను అందించాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెజ్జంకి మోహన్,మాజీ సర్పంచ్ వాసవి రవి, సూర విజయ్ మరియు దుబాయి వారధి సంఘం సభ్యులు వట్టిమల్ల శ్రీనివాస్ (దుబాయ్ శ్రీను),బట్టునరసయ్య ఇద్దం వంశీ , గ్రామ నాయకులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఒకేసారి సుమారు 70 శునకాలు అనుమానాస్పదంగా మృత్యువాత

కుక్కల మృతదేహాలు వేలికి తీసి పోస్టుమార్టం నిర్వహించిన డాక్టర్లు.

దోషులు తేలితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిక.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** యాచారం గ్రామపంచాయతీ పరిధిలో శునకాల మారణహోమం జరిగింది. ఒకేసారి సుమారు 70 శునకాలు అనుమానాస్పదంగా మృత్యువాత పడటం తీవ్ర సంచలనం రేపింది. జంతు ప్రేమికుల ఫిర్యాదుతో ఈ దారుణం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కావాలనే విషప్రయోగం చేసి శునకాలను చంపి ఉండవచ్చనే బలమైన అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, వెటర్నరీ అధికారులు శునకాల మృతదేహాలను వెలికితీస్తూ పరీక్షలు చేపట్టారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుల కోసం గాలింపు చేపట్టారు. దోషులు తేలితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# పాఠశాల ప్రాంగణం శుభ్రంగా ఉండాలని చెత్తాచెదారాన్ని శుభ్రం చేపిస్తున్న సర్పంచ్ ఎలిగేటి తిరుపతి..



**అక్షరవిజేత, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనవరి, 22) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పోతుగల్లు గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో ఉన్న చెత్త, చెదారాన్ని, ముండ్ల పొదలను బ్లేడ్ బండి సహాయంతో పోతుగల్ గ్రామ సర్పంచ్ శుభ్రం చేయించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించాలని, పాఠశాలలో నెలకొన్న చెత్త, చెదారం, ముండ్ల పొదల వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని గ్రామస్తులు తమ దృష్టికి తీసుకువచ్చారని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామస్తుల కోరిక మేరకు వెంటనే స్పందించి..జనవరి 26 రిపబ్లిక్ డేను ఘనంగా నిర్వహించేందుకు పాఠశాలను పరిశుభ్రంగా ఉంచాలనే ఏకైక లక్ష్యంతో గురువారం బ్లేడ్ బండి సహాయంతో శుభ్రం చేయించినట్లు ఆయన తెలిపారు.

# కొండాలమ్మ ఆశీస్సులతో గ్రామాభివృద్ధి



**తాడేపల్లిగూడెం, (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** కొండాలమ్మ తల్లి ఆశీస్సులతో జగన్నాధపురం అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ భోగ భాగ్యాలతో వర్ధిల్లాలని శాసనసభ్యులు, ప్రభుత్వవిప్ బొలిశెట్టి శ్రీనివాస్ ఆకాంక్షించారు. తాడేపల్లి గూడెం మండలం జగన్నాధపురంలో నిర్వహిస్తున్న కొండాలమ్మ తల్లి ఉత్సవాలలో మంగళవారం ఎమ్మెల్యే పాల్గొని కొండలమ్మ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమం లోపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వీకుల నుంచి వారసత్వంగా వస్తున్న సంప్రదాయాలను ఇలాంటి ఉత్సవాలద్వారా పరిరక్షించు కోవాలన్నారు. ఈ ఉత్సవాల్లో ప్రజలందరూ పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సాల్మన్ రాజు, సతీషు, రాజు, గూడవల్లి శ్రీనివాసు, గ్రామస్తులతో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ను మర్యాదపూర్వకంగా కలిసిన గడ్డమీద గంగారం గ్రామ సర్పంచ్ లక్ష్మి అంజయ్య



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ని గురువారం వికారాబాద్ పట్టణంలోని ఆయన నివాసంలోదారూర్ మండలం గడ్డ మీద గంగారం గ్రామ సర్పంచ్ లక్ష్మి అంజయ్య, ఉప సర్పంచ్ గొల్ల మల్లేశం, మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ సర్పంచ్ లు అమర్నాథ్, చంద్రప్ప వార్డు మెంబర్లు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాములు, గ్రామ సీనియర్ నాయకులు, బిఆర?స్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత

శుక్రవారం-23-జనవరి- 2026

# మారంపల్లికి శాశ్వత రహదారి

## ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** మారంపల్లి గ్రామానికి శాశ్వత రహదారి నిర్మాణం చేపట్టి చిరకాలంగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తారని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. తాడేపల్లిగూడెం మండలం మారంపల్లి రైల్వే గేట్ వద్ద రైల్వే అండర్ పాస్ నిర్మాణానికి గతి శక్తి పథకం ద్వారా అనుమతి మంజూరు కావడంతో సంబంధిత ప్రాంతాన్ని రైల్వే అధికారులతో కలిసి ఎమ్మెల్యే మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా మారంపల్లికి శాశ్వత రహదారి లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నార న్నారు. ప్రస్తుతం రైల్వే శాఖ అనుమతితో రైల్వే ఫ్లై ఓవర్, అండర్ పాస్ నిర్మాణాలు త్వరలో పూర్తి అవుతుందన్నారు. ఈ నిర్మాణాలకు గ్రామస్తులు సహకరించాలని ఆయన కోరారు. చిన్న చిన్న ఇబ్బందులు ఉన్నప్పటికీ గ్రామ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని వ్యవహరించాలని సూచించారు. ఆరు నెలల్లో పనులు పూర్తి చేసి గ్రామానికి శాశ్వత రహదారి సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఆర్డిఓ ఖతీబ్ కౌసర్ భానో, తాసిల్దార్ సునీల్ కుమార్, ఎంపీడీవో చంద్రశేఖర్, కూటమి నాయకులు అడపా ప్రసాద్, వాడపల్లి సుబ్బరాజు, తోట సూర్యనారాయణ, మిద్దె కనకారావు, చిట్టిబాబు, సత్తులు, మద్దిపాటి ధర్మేంద్ర పాల్గొన్నారు .

# మరిపెడ మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం ఐదు వార్డులకు పోటీ

## జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య వెల్లడి



**అక్షర విజేత మరిపెడ :** త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మరిపెడ పురపాలక సంఘం ఎన్నికల్లో సిపిఎం పార్టీ 5 వార్డులలో పోటీ చేయనున్నట్లు సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు అలవాల వీరయ్య ప్రకటించారు. గురువారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ మరిపెడ మున్సిపాలిటీ లో 15 వార్డులు ఉండగా, అందులో ఐదు వార్డులకు గాను సిపిఎం స్వతంత్రంగా పోటీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. మిగిలిన వార్డులలో ప్రజా సమస్యల పరిష్కారానికి అనుకూలంగా ఉన్నవారికి మద్దతునిస్తామని ప్రకటించారు. మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో గత అనేక సంవత్సరాలుగా సీతారాంపురం ఇందిరా నగర్ కాలనీ, రామ విలాస్ బజారు. మైనార్టీ కాలనీ, హౌసింగ్ బోర్డు, తదితర ప్రాంతాలను అభివృద్ధి చేయకుండా బిఆర?స్, కాంగ్రెస్ పార్టీలు మున్సిపాలిటీ నిధులను దుర్వినియోగం చేశారని ఆరోపించారు. వచ్చిన కోట్ల రూపాయల నిధులను ఏం చేశారో బహిరంగంగా ప్రకటించాలని సవాల్ చేశారు. 465 సర్వే నెంబర్లు పేదలు కట్టుకున్న ఇండ్లను తొలగించాలని ఆనాటి పాలకులు తీవ్ర ప్రయత్నం చేయగా సిపిఎం ఎర్రజెండా వారికి అండగా నిలబడి గుడిసెలను కాపాడిందన్నారు. వర్షం వస్తే కాలనీలన్నీ బురదమయంగా మారుతున్నాయని ఇన్నేళ్లయిన పార్టీలు మారుతున్నాయి ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ అభివృద్ధి మాత్రం జరగడంలేదని వీరయ్య మండిపడ్డారు. అందుకే మున్సిపల్ ఎన్నికల్లో ఆ పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న సిపిఎం ను ఆదరించాలని, మున్సిపల్ వ్యాపారస్తులపై విపరీతమైన పన్నులు వేస్తుంటే బిఆర?స్, కాంగ్రెస్ పార్టీలు వాటిని నియంత్రించలేకపోయాయని ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం కు ప్రాతినిధ్యం కల్పిస్తే ప్రజల హక్కుల కోసం నిలబడుతుందన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, పట్టణ కార్యదర్శి దొంతు సోమన్న, పార్టీ ఆర్గనైజర్ బాణాల రాజన్న, బోడ పట్ల రాజశేఖర్, కొండ ఉప్పలయ్య, దొంతు మమత, కందాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బలుసులమ్మ జాతర ఎమ్మెల్యే భారీ విరాళం



**తాడేపల్లిగూడెం, (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** తాడేపల్లిగూడెం గ్రామదేవత శ్రీ శ్రీ బలుసులమ్మ జాతర మహోత్సవంలో నియోజకవర్గంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ కోరారు. బలుసులమ్మ అమ్మవారి జాతర మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గణేష్ నగర్ వినాయకుని గుడి దగ్గర నుంచి అమ్మవారి ఆహ్వాన పత్రికతో పాటు, పసుపు,కుంకుమ,గాజులు ప్రతి ఇంటికి ఎమ్మెల్యే శ్రీనివాస్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం స క్యాంపు కార్యాలయంలో జాతర ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.మార్చి 12న ప్రారంభమయ్యే అమ్మవారి జాతర నిమిత్తం ఎమ్మెల్యే కుటుంబం మొదటి విరాళంగా రూ.5,55,555 లను ప్రకటించి నగదును ఆలయ చైర్మన్ శ్రీరంగం అంజి బాబు,కార్య నిర్వహణాధికారి బి.వి. చంద్రశేఖర్ లకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాడేపల్లిగూడెం ప్రజల ఇలవేల్పు బలుసులమ్మ తల్లి ఆశీస్సులతో ఊరు సుభిక్షం గా ఉందని న్నారు. వివాహాల సందర్భంలో అమ్మ వారికి పానకాలు సమర్పించటం తరతరాలుగా వస్తున్న ఆచారమన్నారు. 2014లో జాతర జరిపించామని అమ్మ వారి కృపతో ఇప్పుడు మళ్ళీ అవకాశం వచ్చిందన్నారు. జాతర నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా నిర్వాహకులు శ్రద్ధ వహించాలని సూచించారు. ముఖ్యంగా ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శకంగా ఉండాలని,ఎటువంటి అపవాదులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. దేవుడి సొమ్ము విషయంలో పవిత్రంగా ఉండాలని, వృధా చేయకుండా ఆర్థిక క్రమశిక్షణ పాటించాలన్నారు. బలుసులమ్మ ఆలయ కమిటీ సభ్యులే కాకుండా తాడేపల్లిగూడెం పట్టణం, నియోజకవర్గంలోని వివిధ దేవాలయాల నిర్వాహకులను భాగస్వాములను చేయాలని చెప్పారు. బలుసులమ్మ ఆలయంలో శాశ్వత అన్నదాన పథకానికి రూపకల్పన చేయాలని కోరారు. బలుసులమ్మ జాతర తాడేపల్లిగూడెం ప్రజలకుఈ సంవత్సరంలో రెండో సంక్రాంతి కావాలని, నిర్వహణ కమిటీ ఆదిశగా ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు. కార్యక్రమం లోబొలిశెట్టి రాజేష్,శ్రీరంగం అంజి,బివి చంద్రశేఖర్ సింహపురి జువెలరీ మహేష్ దాట్ల జగన్నాథరాజు, ఈవో పట్నాల రాంపండు, నీలం సురేష్, చవాకుల రమణ, చాపల రమేష్, పాలూరి వెంకటేశ్వరరావు, పుల్లా బాబి, ఎన్ వి సత్యనారాయణ, దినేష్ యాదవ్, మద్దాల మణికుమార్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# జాతీయ రహదారుల నిర్మాణం విస్తరణ పనులకు వేగవంతంగా భూసేకరణ

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనుల కోసం అవసరమైన భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. గురువారం తన ఛాంబర్ లో భూసేకరణ అంశంపై సమీక్ష నిర్వహించారు. జాతీయ రహదారి పనులకు అవసరమైన భూసేకరణకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అంశాలను చర్చించారు. భూములు కోల్పోయిన వారికి అందించాల్సిన పరిహారం, ఇప్పటికే పూర్తయిన పరిహారం చెల్లింపులు, మార్కెట్ రేటు, భూమి అప్పగించడంలో జాప్యం జరుగుతున్న చోట అందుకు గల కారణాలు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ రహదారుల నిర్మాణాలు, విస్తరణ పనుల భూసేకరణ పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. భూసేకరణ విషయంలో నెలకొని ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, జాతీయ రహదారి సంస్థకు భూములు స్వాధీనం చేయాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని హితవు పలికారు. ఆర్మూర్ - మంచిర్యాల, మద్నూర్ - రుద్రూర్ - బోధన్ మార్గాల పనుల ప్రగతిని సమీక్షించారు. ఈ సమావేశంలో బోధన్, ఆర్మూర్ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, కలెక్టరేట్ డీ-సెక్షన్ పర్యవేక్షకులు శ్రీనివాస్, జాతీయ రహదారుల సంస్థ అధికారులు, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.





# సబ్సిడీపై మంజూరు అయిన వ్యవసాయ పనిముట్ల పంపిణీ





**అక్షరవిజేత,రాయికోడ్ :** సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లోని రైతు వేదిక కార్యాలయం లో గురువారం వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా వ్యవసాయ పనిముట్ల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా మంజూరు అయిన పలు వ్యవసాయ పనిముట్లను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారిని సారిక, ప్రజాప్రతినిధులు, అధికారుల చేతులమీదుగా పలువురు రైతులకు అందించారు, ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా వుంటూ వ్యవసాయానికి అన్ని విధాలా తోడ్పాటు అందిస్తుందని తెలిపారు, మండల వ్యవసాయ అధికారిని సారిక మాట్లాడుతూ రైతులందరికీ సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేస్తున్నామని ఇంకా లబ్ధి పొందని రైతులెవరైన ఉంటే త్వరితగతిన దరఖాస్తు చేసుకోవాలని సూచించారు,అదే విధంగా రైతు గుర్తింపు కార్డు రిజిస్ట్రేషన్ చేసుకోని రైతులు ఉంటే త్వరగా చేసుకోవాలని మరియు పంటల నమోదు తప్పనిసరిగా వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద నమోదు చేసుకోవాలి లేని పక్షంలో కొనుగోలు కేంద్రం వద్ద ఇబ్బందులు తలెత్తుతాయని అలాగే ప్రస్తుత సీజన్ లో సాగు చేస్తున్న శనగ ,జొన్న, కుసుమ తదితర పంటల యాజమాన్య పద్ధతుల పై రైతులకు అవగాహన కల్పించారు.

# మహిళను ఆదుకున్న ఎమ్మెల్యే



**తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** బ్రతుకుతెరువు కోసం మలేషియా వెళ్ళిన మహిళ అక్కడ స్వార్థపరుల చేతుల్లో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంది. తినడానికి ఉండడానికి కూడా అవకాశం లేని విధంగా 18 ఏళ్ల పాటు బిక్కుబిక్కుమంటూ గడపాల్సిన పరిస్థితి ఏర్పడింది. తన పరిస్థితి కుటుంబ సభ్యులకు తెలియజేసిన వారు ఏమి చేయలేని నిస్సహాయతతో ఎంతోమంది నాయకుల ఇళ్ల చుట్టూ తిరిగి అలిసిపోయి ఇంక మలేషియా నుంచి తమ తల్లిని తీసుకురాములేమని కొడుకులు ఓ నిర్ణయానికి వచ్చేసారు. అయితే చివరి ఆశగా వారు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ను తెలిసి సమస్యను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై తక్షణమే స్పందించిన బొలిశెట్టి మలేషియాలోని జనసేన నాయకుల దృష్టికి నియోజకవర్గంలోని భగత్ సింగ్ కాలనీకి చెందిన మహిళ దీనగాథను వివరించి వెంటనే ఇండియాకు తీసుకు వచ్చే ఏర్పాటు చేయాలని సూచించారు. దీంతో ఆమె ఎక్కడుందో వెతికి ఆమెకు అక్కడ న్యాయపరంగా చట్టపరంగా ఉన్న సమస్యలను పరిష్కరించి తాడేపల్లిగూడెం తీసుకు వచ్చారు. తమ తల్లిని సురక్షితంగా తీసుకువచ్చిన ఎమ్మెల్యేకు భగత్ సింగ్ కాలనీకి చెందిన ఉప్పు వెంకటరమణ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జనసేన యువనాయకులు బొలిశెట్టి రాజేష్ ఆమెను తీసుకువచ్చిన విధానాన్ని తీసుకురావడానికి మలేషియా జనసైనికులు చూపిన చొరవను వివరించారు. కార్యక్రమంలో జనసేన భగత్ సింగ్ కాలనీ ఇన్చార్జ్ సురేష్, పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశి, పుల్లా బాబి, అడపా ప్రసాద్, చెరుకూరి చంద్రశేఖర్, వాడపల్లి సుబ్బరాజు, ఓర్సు వెంకటరావు పాల్గొన్నారు.

# స్నేహ సొసైటీలో మానసిక వికలాంగ విద్యార్థులకు అన్నదానం





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అయ్యప్ప సేవ ఆధ్వర్యంలో స్నేహ సొసైటీలో మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గురువారం లయన్స్ క్లబ్ మేడం సంతోష్ రెడ్డి కుమారుడు గౌతమ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నిజామాబాద్ లోని స్నేహ సొసైటీ లో మానసిక వికలాంగులకు అన్నదానం నిర్వహించి బిస్కెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ క్యాంప్ మిస్టిక్ చైర్మన్ లయన్ సూరాబత్తుని శ్రీనివాసరావు (ఎం.జె.ఎఫ్), కోశాధికారి లయన్ కంచోజీ సత్యనారాయణ, లయన్ ఇంద్ర గౌడ్, లయన్ సిద్దు, లయన్ మేడం సంతోష్ రెడ్డి, లయన్ మేడం సురేఖ, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మేడరం,సమ్మక్క సారలమ్మ ను దర్శించుకున్న, తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు తీన్మార్ మల్లన్న..





**అక్షరవిజేత, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనవరి, 26) :** తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కి మేడారం సమ్మక్క--సారలమ్మ జాతరకు వచ్చిన సందర్భంగా టిఆర్పి భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీ జెండాలతో, పూలమాలలతో తీన్మార్ మల్లన్న ని ఆహ్వానించి జాతర ప్రాంగణంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా స్వాగతం తెలిపారు. అనంతరం మల్లన్న సమ్మక్క--సారలమ్మ దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుల ఎస్ పీకే సాగర్, టిఆర్పి జిల్లా ఉప అధ్యక్షుడు ఇనుగాల ప్రణయ్ రాజ్,జిల్లా మహిళా అధ్యక్షురాలు సామల శ్రీలత,సంతోష్, మళ్ళల శ్రీకాంత్, ఇనుగాల ప్రణీత్,మామిడి శ్రీకాంత్, సాయి,మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళల భారీ మద్దతుతో కంటోన్మెంట్ బోర్డు విలీనం కోసం మూడో రోజు రిలే నిరాహార దీక్ష





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్?లో కంటోన్మెంట్ బోర్డు విలీనం చేయాలనే డిమాండ్?తో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ చేపట్టిన రిలే నిరాహార దీక్ష మూడో రోజు మహిళా సోదరీమణుల భారీ మద్దతుతో కొనసాగింది. గురువారం పెద్ద సంఖ్యలో మహిళలు దీక్షా శిబిరానికి తరలివచ్చి నిరాహార దీక్షలో కూర్చొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షురాలు కోట నీలిమ, సికింద్రాబాద్, మేడ్చల్--మల్కాజ్?గిరి జిల్లాల కాంగ్రెస్ అధ్యక్షులు దీపక్ జాన్, తోటకూర వజ్రేష్ యాదవ్, టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు దీక్షను సందర్శించి మద్దతు తెలిపారు. వక్తలు మాట్లాడుతూ కంటోన్మెంట్ బోర్డు విలీనం కంటోన్మెంట్ ప్రజల ఆత్మగౌరవానికి సంబంధించిన అంశమని, కేంద్ర ప్రభుత్వం దీనిని తేలికగా తీసుకుంటే ఉద్యమంగా మారుతుందని హెచ్చరించారు. మహిళల భాగస్వామ్యం ఈ పోరాటానికి మరింత బలం చేకూరుస్తోందని పేర్కొంటూ, కంటోన్మెంట్ ప్రజలకు న్యాయం జరగకపోతే కేంద్ర ప్రభుత్వం మరియు బీజేపీపై ప్రజలు తగిన రీతిలో స్పందిస్తారని స్పష్టం చేశారు.

# ఇక్రిసాట్ కాలనీలో రూ.15 లక్షల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శ్రీకారం



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని ఇక్రిసాట్ కాలనీలో కంటోన్మెంట్ బోర్డు నిధులు రూ.15 లక్షల వ్యయంతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులైన్ పనులను నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లిఖార్జున్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కాలనీలో ఉన్న పాత డ్రైనేజీ వ్యవస్థ సామర్థ్యం తక్కువగా ఉండటంతో తరచూ మురికినీరు ఓవర్?ఫ్లో అవుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యను కంటోన్మెంట్ సీఈఓ దృష్టికి తీసుకెళ్లడంతో అధికారులు స్పందించి వర్క్ ఆర్డర్ జారీ చేయడంతో పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. ఎన్నికలు లేదా విలీనం అంశాలు తుది నిర్ణయానికి వచ్చే వరకు అభివృద్ధి పనులు ఆగకూడదని, నిధులు సమీకరించి అందరూ కలిసి కంటోన్మెంట్ అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇక్రిసాట్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గజ్వేల్ మహిళా డిగ్రీ కళాశాలలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

## ముఖ్య అతిథిగా హాజరైన సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఐపిఎస్




**అక్షర విజేత గజ్వేల్ :** యువతలో రోడ్డు భద్రతపై అవగాహన పెంచడమే లక్ష్యంగా గజ్వేల్ లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల గర్ల్స్ హబ్ లో అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్,ఐపిఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రాణాపాయాల నుండి తమను తాము రక్షించుకోవచ్చని సూచించారు. ముఖ్యంగా విద్యార్థినులు హెల్మెట్ ధరించడం, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండటం అతివేగాన్ని నియంత్రించుకోవడం వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని కమిషనర్ సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం రోడ్డుపై క్రమశిక్షణతో వ్యవహరించడం బాధ్యతాయుతమైన పౌరుల లక్షణమని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్లు వాడకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసిపి నర్సింలు, గజ్వేల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రవి కుమార్,గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి,వైస్ ప్రిన్సిపాల్ కమల క్రిష్టియన, ఉమారాణి, ఎం ఎం లక్ష్మి, సుజాత,సౌజన్య,అధ్యాపక బృందం, స్థానిక పోలీస్ అధికారులు విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలను సందర్శించిన కలెక్టర్









**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని గంగాస్థాన్ లో కొనసాగుతున్న నిజామాబాద్ నార్త్ మండల కస్తుర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం సందర్శించారు. డార్మెటరీ, స్టోర్ రూమ్, కిచెన్, తరగతి గదులను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని బాలికలను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను సందర్శించి ఆయా సబ్జెక్టులపై ప్రశ్నలు వేసి, విద్యార్థినుల సామర్థ్యాన్ని అంచనా వేశారు. కలెక్టర్ తానే స్వయంగా ఉపాధ్యాయురాలిగా మారి, తెలుగు, ఆంగ్లం, హిందీ సబ్జెక్టులలో పలు అంశాలను బోర్డుపై రాసి బాలికలకు బోధించారు. తన వెంట తెచ్చిన చాక్లెట్లు, బిస్కెట్లను విద్యార్థినులకు అందించారు. భోజన విరామ సమయంలో పలువురు బాలికలు చెస్ ఆడుతుండడాన్ని గమనించిన కలెక్టర్, తాను కూడా వారితో కలిసి నేలపై కూర్చుండి ఎంతో ఆసక్తితో చదరంగం ఆడారు. బాలికలను ఆప్యాయంగా పలకరిస్తూ, ఇష్టపడి చదువుకోవాలని వారిలో స్ఫూర్తిని పెంపొందింపజేశారు. విద్యార్థినుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని నిర్వాహకులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి పి.అశోక్ తదితరులు ఉన్నారు.

# ఇసుక అక్రమ రవాణా జరుగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా లో ఇసుక అక్రమ రవాణా జరుగకుండా పకడ్బందిగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. గురువారము వీడియో కాన్ఫరెన్సు హాలు నందు జిల్లా ఎస్ పి స్నేహ మెహర లతో కలిసి ఏం పి డి ఓ లు, తహసిల్దార్ల కు విడియో కాన్ఫరెన్సు సంబంధిత అధికారులతో ఇసుక రవాణా పై సమావేశము నిర్వహించారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా సంబంధిత శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మ్యానువల్ ఇసుక అక్రమ రవాణా ను అరికట్టాలని, అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా జరిగితే వాహనాన్ని సీజ్ చేసి ఫైన్ వేయాలని అధికారులకు ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణా వల్ల ప్రభుత్వానికి భారీ ఆదాయ నష్టం ఏర్పడుతుందని, ఇసుక అక్రమ రవాణా ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్దేశించిన పరిమితులను మించి నదులు, వాగులు, చెరువులు, సముద్ర తీర ప్రాంతాల నుండి ఇసుకను తవ్వి తరలించడం. ఇది పర్యావరణానికి, సమాజానికి మరియు ఆర్థిక వ్యవస్థకు తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తుందని అన్నారు. ఆన్లైన్ పర్మిషన్ తో రవాణా జరగాలి, జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో ఇసుక అక్రమ రవాణా జరగకుండా విస్తృత తనిఖీలు చేపట్టడంతో



పాటు సరిహద్దుల వద్ద ప్రత్యేక నిఘా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెవెన్యూ, పంచాయతి రాజ్,పోలీస్ ,ట్రాన్స్ పోర్ట్ శాఖల సమన్వయంతో జాయిశీట్ ఇన్స్పెక్షన్ చేసి రిపోర్ట్ ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. జిల్లా ఎస్ పి స్నేహ మెహర మాట్లాడుతూ అన్ని శాఖ ల సమన్వయము తో ఇసుక అక్రమ రవాణా ను అరికట్టాలన్నారు. ఆన్లైన్ పద్ధతి ద్వార బుక్ చేసుకోవాలని ,పోలీస్ పర్యవేక్షణ ఉంటుందని అన్నారు. అనంతరం స్కూల్స్ లో నిర్మాణం లో ఉన్న టాయిలెట్స్ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలనీ తహసిల్దార్ల కు ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న భూభారతి దరకస్తులను క్లియర్ చేసి రోపోర్ట్ ఇవ్వాలని




ఆదేశించారు. ఈ సందర్భంగా మండలం వారిగా ఏ మండలం లో ఎన్ని పెండింగ్ ఉన్నవని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో ఇంచార్జి అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) రాజేశ్వరి, జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్, జిల్లా పంచాయతి అధికారి జయసుధ, ఎ డి మైన్స్ సత్యనారాయణ , ట్రాన్స్ పోర్ట్ అధికారి వెంకట్ రెడ్డి , డి సెక్షన్ సుపరింతెన్డేంట్ మున్నిర్, ఇ డి ఎం మహమూద్ , తహసిల్దార్లు, ఏం పి డి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# బాలికలను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలి



## కేజీబీవీ, మోడల్ స్కూల్స్ నిర్వాహకులకు కలెక్టర్ హితవు

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** కస్తుర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ స్కూల్స్ లో చదువుకుంటున్న ప్రతి బాలికను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతూ, వారి బంగారు భవిష్యత్తు కోసం బాటలు వేయాలని జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి నిర్వాహకులకు హితవు పలికారు. విధులను సమర్ధవంతంగా నిర్వర్తిస్తూ, వృత్తిపరమైన నైపుణ్యాలను మెరుగుపర్చుకోవడం, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సవాళ్ళను సాధికారతతో దీటుగా ఎదుర్కోవడం, బాలికల్లో మానసిక స్థైర్యం పెంపొందించడం, నాయకత్వ లక్షణాలను కలిగి ఉండడం తదితర అంశాలపై కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు, మోడల్ స్కూల్స్ కేర్ టేకర్లు, వార్డెన్లకు విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కపిల హోటల్ లో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం సందర్శించారు. ఈ




నెల 19 నుండి 23 వరకు ఐదు రోజుల పాటు ఆయా అంశాలలో అందిస్తున్న శిక్షణ గురించి విద్యా శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు. క్షేత్రస్థాయిలో కేజీబీవీ బాలికలకు ఎదురైన పలు సున్నితమైన సమస్యలను పరిష్కరిస్తూ, వారిని మానసికంగా కుంగుబాటుకు గురి కాకుండా తీసుకున్న చర్యల గురించి ఈ సందర్భంగా పలువురు స్పెషల్ ఆఫీసర్లు ఆయా ఉదంతాల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేజీబీవీలు, మోడల్ స్కూళ్ళు బాలికల సామాజిక, మానసిక వృద్ధికి వికాస కేంద్రాలుగా దోహదపడాలని, కేవలం చదువులోనే కాకుండా అన్ని అంశాలలో విద్యార్థినులను ప్రతిభావంతులుగా తయారు చేయాలని నిర్వాహకులకు ఉద్బోధించారు. బాలికలు అనేక సమస్యలతో సతమతం అవుతారని, వారి పట్ల ఆప్యాయతను చూపితే తమ ఇబ్బందులను నిర్భయంగా చెప్పుకుంటారని, తద్వారా వాటిని పరిష్కరించేందుకు వీలవుతుందన్నారు. విద్యార్థినుల మానసిక స్థితి, ప్రవర్తనను గమనిస్తూ వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించాలని కలెక్టర్ సూచించారు. బాలికలపై లైంగికపరమైన దాడులకు సంబంధించిన కేసులలో ఎక్కువగా దగ్గరి సంబంధీకులే అఘాయిత్యాలకు ఒడిగడుతున్నందున, గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్ గురించి ప్రతి బాలికకు పరిపూర్ణమైన అవగాహన కల్పించాలన్నారు. సానుకూల దృక్పథంతో వారు ముందుకు సాగేలా విద్యార్థి దశ నుండి వారి ఆలోచనలను తీర్చిదిద్దుకునేలా కృషి చేయాలన్నారు. నేటి సమాజంలో బాలురు, బాలికలు అనే అంతరం చూపకుండా నైతికత, సత్ప్రవర్తన విషయంలో అమ్మాయిల తరహాలోనే అబ్బాయిలకు కూడా తల్లిదండ్రులు సమాన స్థాయిలో ఆంక్షలు అమలు చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. కేజీబీవీలు, మోడల్ స్కూళ్ళలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రత్యేక చొరవ చూపుతానని, ఎలాంటి వసతులు కావాల్సి ఉన్నా తన దృష్టికి తేవాలని నిర్వాహకులకు సూచించారు. శిక్షణ తరగతులలో నేర్చుకున్న అంశాలు కేజీబీవీ, మోడల్ స్కూళ్ళ నిర్వహణను మెరుగుపరుస్తూ, బాలికల అభ్యున్నతికి దోహదపడాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి.అశోక్, నిజామాబాద్, కామారెడ్డి, మంచిర్యాల జీసీడీఓలు భాగ్యలక్ష్మి, సుకన్య, విజయలక్ష్మి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు, మోడల్ స్కూల్స్ కేర్ టేకర్లు, వార్డెన్లు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయండి








## అధికారులకు ఎమ్మెల్యే బొలిశెట్టి సూచన

**తాడేపల్లిగూడెం, (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని, అలా కాని పక్షంలో నిధులు వెనక్కి వెళ్లిపోతాయని స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అధికారులకు సూచించారు. గురువారం నిర్వహించిన తాడేపల్లిగూడెం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఎంపీపీ పొనుకుమాటి శేషులత అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు గడువు సమయంలో వినియోగించకపోతే వెనక్కి మళ్ళి పోతాయన్నారు. అధికారులు, సర్పంచులు ఎంపీటీసీలు ఈ విషయంపై అవగాహన కలిగి అభివృద్ధి పనులు పూర్తయ్యే విధంగా బాధ్యత వహించాలని కోరారు. ఎంపీటీసీలు సమావేశానికి ఆలస్యంగా వస్తే సమస్యలు ఎలా చర్చిస్తారని, అభివృద్ధి ఎలా సాధ్యపడుతుందని ప్రశ్నించారు.తాడేపల్లిగూడెం మండలంలో వివిధ గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు జరుగుతున్న తీరుపై ప్రతిరోజు సమీక్ష చేయాలని కోరారు. పనుల అత్యంత నాణ్యంగా ఉండే విధంగా దీర్ఘకాలం ఉండేలా సర్పంచులు బాధ్యత తీసుకోవాలన్నారు. ఎర్రకాలువ ముంపు నివారణ పనులకు రూ.2.88 కోట్లు మంజూరయ్యాయని,టెండర్లు పూర్తయిన వెంటనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఎర్రకాలువ పరివాహక ప్రాంతంలో ఉన్న సర్పంచులు,ఎంపీటీసీలు, అధికారులు పనులను నిరంతరం పర్యవేక్షించాలని చెప్పారు.మాధవరం రోడ్డు, అప్పారావుపేట వీరంపాలెం రోడ్డు, మండలంలో గోకులం షెడ్లు మార్చి లోపు పూర్తి చేయాలన్నారు..ఇళ్ల స్థలాలు త్వరలోనే ఇస్తామని తెలిపారు. జగ్గన్నపేట తదితర ప్రాంతాల్లో ఎర్ర కాలవ మట్టి దోపిడీని అరికడతామని, ఎవరిని ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఇప్పటికే భారీగా మట్టి దోపిడీ జరిగిందని దీనిపై విచారణ చేస్తామన్నారు. ఎవరైనా తవ్వకాలకు పాల్పడితే లారీలను సీజ్ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, స్పెషల్ ఆఫీసర్ మల్లికార్జున్, ఎంపీపీలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఏజన్సీ ప్రాంత గిరిజనుల అభివృద్ధే లక్ష్యంగా నిరంతర కృషి

## ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**అక్షర విజేత జీలుగుమిల్లి :** ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గ ఏజన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనుల సామాజిక, ఆర్థిక, విద్యా, వైద్య అభివృద్ధే లక్ష్యంగా తమ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని, ఈ క్రమంలో తాను ఎల్లప్పుడూ గిరిజనులకు అండగా ఉంటానని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్పష్టం చేశారు. గురువారం జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గిరిజన నాయకులతో ఏర్పాటు చేసిన ముఖాముఖి సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని, గిరిజనులు క్షేత్ర స్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశం సందర్భంగా గ్రామాల్లో నెలకొన్న అనేక సమస్యలను గిరిజన నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రత్యేకంగా గిరిజన గ్రామాల్లో త్రాగునీటి కొరత, సరైన రహదారి సౌకర్యాల లేమి, విద్యా సంస్థల కొరత, వైద్య సేవలు అందుబాటులో లేకపోవడం, ఉపాధి అవకాశాల లోపం, అటవీ హక్కులు, భూ సమస్యలు, పింఛన్లు, రేషన్ కార్డులు, గృహ నిర్మాణ పథకాలు వంటి అనేక అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ, గిరిజనుల అభివృద్ధికి సంబంధించిన ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ స్థాయిలో ఉన్న సమస్యలను సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. గిరిజనుల సంక్షేమం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గిరిజనులు ధైర్యంగా తమ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, పరిష్కారం కోసం తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు ఈ ముఖాముఖి సమావేశంలో గిరిజన నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలు, సూచనలు తెలియజేశారు.

# బీసీ అభ్యర్థులకు 50 శాతం సీట్లను కేటాయించాలి

## బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారికి వినతి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో బీసీ అభ్యర్థులకు 50 శాతం సీట్లను కేటాయించాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం నాయకులు బిజెపి జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్ కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ మాట్లాడుతూ జనాభాలో దాదాపు 60 శాతం ఉన్న బీసీలకు 32 శాతం రిజర్వేషన్లు సరిపోవు కాబట్టి జనరల్ స్థానాల్లో 50 శాతం సీట్లను బీజేపీ పార్టీ కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లను బీసీలకు కల్పించాలని చూస్తే.. కొందరు బీసీ వ్యతిరేకులు కోర్టుకు వెళ్లడంతో బీసీలకు న్యాయంగా దక్కవలసిన రిజర్వేషన్లు దక్కకుండా పోయాయని అన్నారు. కాబట్టి ఈ పరిస్థితుల్లో రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో 50 శాతం సీట్లను బీసీ అభ్యర్థులకు కేటాయించాలని కోరారు. దీనిపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి మాట్లాడుతూ తాము జనరల్ స్థానాల్లో సింహభాగం బీసీలకు కేటాయిస్తున్నట్లు తెలిపారు. బీసీలకు జనరల్ స్థానాల్లో సీట్లు కేటాయిస్తానని చెప్పినందుకు బీసీ సంఘం నాయకులు హర్షం వ్యక్తపరిచారు. వినతి పత్రం సమర్పించిన వారిలో బుస్స ఆంజనేయులు, దర్శనం దేవేందర్, శ్రీలత, కొట్టూర్ చంద్రకాంత్, రేఖ, బాలన్న, ఆర్టీసీ శ్రీనివాస్, కర్లం రాములు, నారాయణ, సుదర్శన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే మున్సిపల్ ఎన్నికలలో కలిసివచ్చే వామపక్ష లౌకిక పార్టీలతో కలిసి సిపిఐ పోటీ

## సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య



**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల భారత కమ్యూనిస్టు పార్టీ ముఖ్య నాయకుల సమావేశం చేవెళ్లలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర సమితి సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జి కే రామస్వామి అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికలలో చేవెళ్ల ,మొయినాబాద్ శంకర్పల్లి ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలలో సిపిఐ పార్టీ తో కలిసి వచ్చే లౌకిక వామపక్ష పార్టీలతో భారత కమ్యూనిస్టు పార్టీ మున్సిపల్ ఎన్నికల పోటీలో ఉంటుందని చేవెళ్ల మున్సిపాలిటీలో 4 వార్డులు, మొయినాబాద్ మున్సిపాలిటీలో 3 వార్డు శంకర్పల్లి మున్సిపాలిటీలో 3వార్డులు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో 2 వార్డుల లో భారత కమ్యూనిస్టు పార్టీ పోటీలో ఉంటుందని తెలిపారు నిరంతరం ప్రజా పోరాటాలు కార్మిక పోరాటాలలో ముందుండి పోరాటం చేసే భారత కమ్యూనిస్టు పార్టీకి ప్రజల అండదండలు ఉన్నాయని ప్రజా పోరాటాలే మా పార్టీకి బలం అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏం ప్రబులింగం జిల్లా కార్యవర్గ సభ్యుడు వడ్ల సత్యనారాయణ చేవెళ్ల మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి శంకర్పల్లి మండల కార్యదర్శి సుధీర్ ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్ బి కే ఎం యు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ శౌరీలు శివ పాపయ్య పెంటయ్య తదితరులు పాల్గొన్నారు

# డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన ఇద్దరికి జైలు శిక్ష

## 8 మందికి జరిమానా




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** బతుకమ్మ : మద్యం తాగి వాహనాలు నడిపినటువంటి 10 మందికి ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆదేశానుసారం గురువారం ట్రాఫిక్ సిఐ ప్రసాద్ కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ హైమద్ మొయిద్దిన్ ఎదుట హాజరుపరచగా 8 మందికి ఒకరికి 10 వేల చొప్పున 80 వేల జరిమానా విదించారు. వీరిలో ఇద్దరికి ఒక్కొక్కరికి వారం రోజుల జైలు శిక్ష విధించారు.

# అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా డ్రైవర్లకు అవగాహన





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగరంలో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఆటో డ్రైవర్లకు,ఆర్టీసీ డ్రైవర్లకు, లారీ డ్రైవర్లకు , అంబులెన్స్ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ నేతృత్వంలో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ హాల్ లో రహదారి రక్షకుడు అనే శిక్షణ కార్యక్రమం సేవ్ లైఫ్ ఫౌండేషన్ ఢిల్లీ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రాఫిక్ ఏసిపి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు రక్షణ గురించి ప్రతి ఒక్కరు అన్ని రకాల జాగ్రత్తలు పాటించాలని అలా పాటించినప్పుడే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చున్నారు. ప్రతి చిన్న ప్రమాదం ఒక అనుభవం కావాలని, ఏ ప్రమాదము జరిగినా దాని తక్కువ అంచనా వేయవద్దని సూచించారు. ప్రమాద సంఘటన జరిగిన అనంతరం బాధితులను అంబులెన్స్ లో తరలించే క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను నిబంధనలు తెలిపారు. సుప్రీం కోర్టు గైడ్లైన్స్ ప్రకారము 2016 చట్టం ప్రకారము రహదారి భద్రత నిబంధనలు తూ.చా తప్పకుండా పాటించాలని,?ప్రభుత్వం నుంచి అందించే ప్రోత్సాహాలు ,పారితోషకం గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. దీనితోపాటు క్షతగాత్రులకు ప్రభుత్వం నుండి వచ్చే ఉచిత వైద్యం కోసం వివరించారు. సి పి ఆర్ ఏ విధంగా ఉపయోగించాలో క్షుణ్ణంగా అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జే. ఉమామహేశ్వరరావు, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి, ట్రాఫిక్ సిఐ పి. ప్రసాద్,ట్రాఫిక్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ వినోద్, ఎస్సై సంజీవరావు,సేవ్ లైఫ్ ఫౌండేషన్ అధికారులు ఏంజెల్ భాటియా, వమ్ సింగ్, వర్షా ( ఈ డార్ ) ఆటో డ్రైవర్లు ( ప్యాసింజర్స్ గూడ్స్),ఆర్టీసీ డ్రైవర్లు, లారీ డ్రైవర్లు,అంబులెన్స్ డ్రైవర్లు, ఐటి కోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార దిశగా జ్ఞాన తెలంగాణ దిన పత్రిక: షాద్ నగర్ ఆర్డీవో సరిత

### జ్ఞాన తెలంగాణ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



**అక్షర విజేత షాద్ నగర్ :** తెలంగాణ రాష్ట్ర చరిత్ర, సంస్కృతి ,విజ్ఞాన పరంపరను భావితరాలకు చేరవేయాలనే లక్ష్యంతో రూపొందించిన జ్ఞాన తెలంగాణ క్యాలెండర్?ను షాద్నగర్ ఆర్డిఓ సరిత సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం స్థానికంగా విశేష స్పందన పొందింది. ఈ సందర్భంగా ఆర్డిఓ సరిత మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం వెనుక ఉన్న త్యాగాలు రాష్ట్ర ఆవిర్భావ ఘట్టాలు మహనీయుల సేవలు నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. అలాంటి విలువైన సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో జ్ఞాన తెలంగాణ క్యాలెండర్ కీలక పాత్ర పోషిస్తుందని ఆమె ప్రశంసించారు. తెలంగాణ చరిత్రను సులభంగా అవగాహన చేసుకునేలా విజ్ఞానంతో కూడిన అంశాలను సమగ్రంగా పొందుపరచడం ఈ క్యాలెండర్ ప్రత్యేకతగా నిర్వాహకులు వివరించారు. విద్యార్థులు యువత సాధారణ ప్రజలు రాష్ట్ర చరిత్రను తెలుసుకోవడానికి ఇది ఒక మార్గదర్శిగా నిలుస్తుందని ఆర్డిఓ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు విద్యావేత్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు జ్ఞాన తెలంగాణ పత్రిక జర్నలిస్టు సుబ్రహ్మణ్యం.సూపరిటెంట్ విజయలక్ష్మి,చరణ్,మహేష్,జగన్,హరి, తదితరులు పాల్గొన్నారు.

# రెండో వార్డులో టిఆర?స్ జెండా ఆవిష్కరణ

### గజ్వేల్ మున్సిపల్ పై బిఆర?స్ జెండా ఎగరేద్దాం

### రెండవ వార్డ్ లో గోలి మమత సంతోష్ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం బిఆర?స్ నాయకులు



**అక్షర విజేత గజ్వేల్ :** గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని రెండో వార్డులో రెండవ వార్డు బిఆర?స్ అధ్యక్షుడు తాళ్ల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో బిఆర?స్ పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గజ్వేల్ బిఆర?స్ మండల అధ్యక్షులు బెండ మధు మాజీ కౌన్సిలర్ బొల్లిపల్లి బాలమణి శ్రీనివాస్ రెడ్డి గోలి మమత సంతోష్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గజ్వేల్ నియోజకవర్గం లోని కాదు గజ్వేల్ మున్సిపల్ ఎన్నికలలో మూడవసారి బిఆర?స్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో కైవసం చేసుకోవడం ఖాయం అని అన్నారు. గురువారం రోజు ప్రచారానికి శ్రీకర చుట్టడం జరిగింది. వార్డ్ లో ఏ ఇంటికి వెళ్లిన కెసిఆర్ చేసిన అభివృద్ధి పనులను వార్డు ప్రజలే చెప్తున్నారు. అని కెసిఆర్ నాయకత్వంలో హరీష్ రావు సూచన మేరకు గజ్వేల్ పట్టణం 50 సంవత్సరాలు ముందుకు వెళ్లిందని ఈసారి కూడా గజ్వేల్ మున్సిపల్ ఎన్నికల్లో బిఆర?స్ పార్టీకి ఓటు వేసి రెండో వార్డు అభ్యర్థి అయిన గోలి మమత సంతోష్ లకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర?స్ సీనియర్ నాయకులు విరాత్ అలీ,ఆర్కే శీను,స్వామి, ఖాసిం,విష్ణువర్ధన్ రెడ్డి, ఉదయ్,సిరాజ్ బిఆర?స్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అడ్మిషన్ల పోస్టర్ల ఆవిష్కరణ



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల బాలురు-1నిజామాబాద్ నాగరంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రుల సమక్షంలో అడ్మిషన్ల పోస్టర్ ఆవిష్కించారు. 2026-27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమైనట్లు తెలిపారు. విద్యార్థులు,తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని వారు కోరారు.

# స్త్రీ మూర్తి కి పాదాభివందనం కార్యక్రమం ఘన విజయం

### నియోజకవర్గం లోని మహిళల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యక్రమం

### అన్నగా, తమ్ముడిగా, కొడుకుగా మహిళలతో మమేకమైన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

### 'స్త్రీ మూర్తికి పాదాభివందనం' కార్యక్రమం ఘన విజయం



**అక్షర విజేత జీలుగుమిల్లి :** ఏలూరు జిల్లా నియోజకవర్గం లోని మహిళలు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక, కుటుంబ సంబంధిత సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, వాటికి సమగ్ర పరిష్కారాలు అందించాలనే సంకల్పంతో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం బర్రింకలపాడు లోని పోలవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 'స్త్రీ మూర్తికి పాదాభివందనం' అనే పేరుతో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలవరం నియోజకవర్గం పరిధిలోని ఏడు మండలాల నుండి మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పాల్గొన్నారు. వివిధ గ్రామాలకు చెందిన మహిళలు తమ సమస్యలను స్వయంగా ఎమ్మెల్యేకు తెలియజేయడానికి ఆసక్తిగా హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో మహిళల పట్ల గౌరవ సూచకంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్త్రీ మూర్తికి పాదాభివందనం చేసి, మహిళల సేవకు తన కట్టుబాటును చాటుకున్నారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మహిళలతో ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేసి, గ్రామ స్థాయిలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఒక్కొక్కటిగా అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, ఉపాధి అవకాశాలు, పిల్లల విద్య, ఆరోగ్య సేవలు, కుటుంబ సమస్యలు, భద్రత వంటి అంశాలపై మహిళలు తమ ఆవేదనను ఎమ్మెల్యేకు వివరించారు. మహిళలు తెలియజేసిన ప్రతి సమస్యను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, అక్కడికక్కడే సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కొన్ని సమస్యలపై వెంటనే పరిష్కార మార్గాలు సూచించగా, మరికొన్ని సమస్యలకు నిర్దిష్ట గడువులో పరిష్కారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం స్వయం సహాయక సంఘాల బలోపేతం, ఉపాధి పథకాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. మహిళల అభివృద్ధికి కావలసిన అన్ని రకాల సహాయ సహకారాలు ప్రభుత్వం తరఫున అందుబాటులో ఉంచుతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రత్యేకంగా గ్రామస్థాయిలో మహిళలను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్న గుడుంబా అమ్మకాలు, అసాంఘిక కార్యకలాపాలు, కుటుంబ హింస వంటి సమస్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మహిళల భద్రత, గౌరవం, హక్కుల పరిరక్షణకు తన పూర్తి మద్దతు ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, "మహిళలు సమాజానికి పునాది. మహిళల అభివృద్ధి లేకుండా గ్రామాల అభివృద్ధి సాధ్యం కాదు. అన్నగా, తమ్ముడిగా, కొడుకుగా మహిళల సమస్యలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాను. వారి ప్రతి సమస్యకు న్యాయమైన పరిష్కారం అందించడమే నా లక్ష్యం" అని అన్నారు. 'స్త్రీ మూర్తికి పాదాభివందనం' కార్యక్రమం మహిళల్లో కొత్త ఉత్సాహాన్ని నింపడమే కాకుండా, ప్రజా ప్రతినిధి నేరుగా సమస్యలు విని స్పందించే వేదికగా నిలిచి, విజయవంతంగా ముగిసింది.

# నిజామాబాద్ కార్పొరేషన్ లో కమలం వికసిస్తుంది

### అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో నిజామాబాద్ కార్పొరేషన్లో కమలం వికసిస్తుందని ఇందూరు గడ్డపై కాషాయ జెండా రెపరెపలాడుతుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. గురువారం కార్పొరేషన్ పరిధిలోని 43,52,28,51,14 ,15వ డివిజన్ లలో కోటి రూపాయల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు భూమి పూజలు చేశారు. ఈ సందర్భంగా ధన్ పాల్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రధానమంత్రి పదవిలోకి వచ్చిన తర్వాత భారతదేశం తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని ప్రపంచం లోని అనేక దేశాల్లో యుద్ధ వాతావరణం నెలకొని ఆర్థికంగా చతికిలబడిపోయాయని, ఆ దేశాల్లో జీవిస్తున్న ప్రజల ప్రాణాలకు రక్షణ కూడా లేకుండా పోయిందని అన్నారు. కానీ మోడీ నాయకత్వంలో ఉన్న భారతదేశం తిరుగులేని శక్తిగా విశ్వగురువుగ ఎదుగుతుందన్నారు. ప్రధాని మోదీ పాలనలో దేశభక్తి ఆధ్యాత్మిక చింతన సనాతన ధర్మం రోజురోజుకు పెరుగుతున్నాయని భారతీయులంతా బిజెపి వైపు ముగ్గు చూపుతున్నారని తెలిపారు. ఇటీవల జరిగిన మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి సాధించిన తిరుగులేని విజయమే ఇందుకు నిదర్శనంగా నిలుస్తుంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్నబియ్యం, ఇంటింటికి మంచినీరు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు , రేషన్ కార్డులు ఇలా ప్రతి పథకంలో కేంద్ర ప్రభుత్వం వాటా ఉందని, కానీ అంతా తామే చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం వింతగా ఉందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, టిఆర?స్ రెండూ కూడా కుటుంబ పార్టీలేనని, నిజమైన ప్రజాస్వామ్యం తో నడిచే బిజెపి పార్టీ మాత్రమే సబ్ కా సాత్, సబ్ కా వికాస్,సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ అనే నినాదాలతో పనిచేస్తుందని అన్నారు. గతంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించినప్పటికీ కేవలం రెండు,మూడు సీట్ల తేడాతో కార్పొరేషన్ సీటు కోల్పోయామని, అనైతిక హక్కులతో మేయర్ పీఠం దక్కించుకున్న ఎంఐఎం, టిఆర?స్ నగరానికి చేసిందేమీ లేదని గుర్తు చేశారు. ఈ ఎన్నికల్లో బిజెపి తిరుగులేని విజయం సాధించి మేయర్ పీఠం కైవసం చేసుకుంటుందని, నగరాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ కార్పొరేషన్ గా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే ధన్ పాల్ దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాలలో పబ్లిక్ హెల్త్ ఏఈ శంకర్ పాల్గొన్నారు.

# కోటప్పకొండలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటన: చరణ్ తేజ ఘన స్వాగతం





**కోటప్పకొండ అక్షర విజేత :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేనాని పవన్ కళ్యాణ్ ప్రముఖ శైవ క్షేత్రమైన కోటప్పకొండను సందర్శించారు. త్రికోటేశ్వర స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన, రాష్ట్ర ప్రజల క్షేమం కోసం స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా కోటప్పకొండ పరిసర ప్రాంతాలు జనసైనికుల కోలాహలంతో సందడిగా మారాయి.

**ఆత్మీయ ఆలింగనం**

పవన్ కళ్యాణ్ రాకనుపురస్కరించుకుని, జనసేన పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ యువ నాయకులు మండలనేని చరణ్ తేజ ఆధ్వర్యంలో కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పవన్ కళ్యాణ్ కొండపైకి చేరుకోగానే చరణ్ తేజ ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. ఈ క్రమంలో యువ నాయకుడి ఉత్సాహాన్ని, పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధతను గుర్తించిన పవన్ కళ్యాణ్, చరణ్ తేజను ఆత్మీయంగా హత్తుకున్నారు. ఈ దృశ్యం అక్కడ ఉన్న కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

**జ్ఞాపిక బహుకరణ**

స్వామివారి దర్శనం అనంతరం, చరణ్ తేజ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు తనకి ఇష్టమైన దైవం వారాహి అమ్మవారి విగ్రహాన్ని బహుకరించి గౌరవించారు. తనపై చూపిస్తున్న ప్రేమాభిమానాలకు పవన్ కళ్యాణ్ సంతోషం వ్యక్తం చేస్తూ, చరణ్ తేజను అభినందించారు. నియోజకవర్గ స్థాయిలో పార్టీ బలోపేతానికి యువత పోషిస్తున్న పాత్రను ఈ సందర్భంగా కొనియాడారు.భక్తిభావం మరియు రాజకీయ ఉత్సాహం కలగలిసిన ఈ పర్యటన, చిలకలూరిపేట జనసేన శ్రేణుల్లో పెద్ద ఎత్తున జోష్ నింపింది. ముఖ్యంగా యువ నాయకత్వానికి పవన్ కళ్యాణ్ ఇస్తున్న ప్రాధాన్యతను ఈ భేటీ మరోసారి చాటిచెప్పింది.

# పదో తరగతి బాలికలకు ఉచిత సైకిళ్ల పంపిణీ



### ప్రాజెక్ట్ డైరెక్టర్ రోహిత్ కుమార్





**అక్షర విజేత మెంటాడ:** మండలంలోని పదవ తరగతి చదువుతున్న బాలికలకు మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్?లో గురువారం ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని మెంటాడ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రఘురాం అధ్యక్షతన సి.ఎస్.ఆర్ సంస్థ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ రోహిత్ కుమార్ నిర్వహించారు. కార్యక్రమానికి డిప్యూటీ డీఈవో మోహన్ రావు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులకు 180 సైకిల్ ను అందజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ రోహిత్ కుమార్ మాట్లాడుతూ, బాలికల విద్యకు ప్రోత్సాహం అందించడమే లక్ష్యంగా సైకిల్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో దూరప్రాంతాల నుంచి పాఠశాలకు వచ్చే విద్యార్థినులకు ఈ సైకిళ్లు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. బాలికలు నిరంతరం చదువును కొనసాగించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు డిప్యూటీ డీఈవో మోహన్ రావు మాట్లాడుతూ పాఠశాలకు సకాలంలో చేరకొని విద్యను అభ్యసించడానికి ఎంతో దోహదపడుతుందని , ఇటువంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. బాలికల విద్యాభివృద్ధికి సి.ఎస్.ఆర్ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి సామాజిక ప్రజా వేదికలో వెలుగులోకి వచ్చిన అవకతవకలు

### అధికారుల నిర్లక్ష్యంతో కూలీలకు తప్పని పాట్లు



**అక్షర విజేత మెంటాడ:** మెంటాడ మండలంలో అమలవుతున్న ఉపాధి హామీ పథకంలో తీవ్ర అవకతవకలు చోటుచేసుకుంటున్నాయని సామాజిక తనిఖీ ప్రజా వేదికలో నిర్వహించిన సమావేశంలో వెల్లడయ్యాయి. ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి పొందాల్సిన నిరుపేద కూలీలు అధికారుల నిర్లక్ష్యం కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు కూలీలు మాట్లాడుతూ, ఉపాధి కార్యాలయాలకు వచ్చినప్పటికీ సరైన సమాచారం ఇవ్వకపోవడం, సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కాకపోవడం వల్ల జాబ్?కార్డులు, పనుల కల్పనలో తీవ్ర జాప్యం జరుగుతోందని వాపోయారు. కొంతమంది సిబ్బంది ఫీల్డ్లో ఉన్నామని చెప్పుకుంటూ కార్యాలయాలకు రాకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. మూవ్మెంట్ రిజిస్టర్లు సక్రమంగా నమోదు చేయకుండానే పనులు చేసినట్లు రికార్డులు చూపించడం, పనులు పూర్తయినప్పటికీ కూలీలకు సమయానికి వేతనాలు చెల్లించకపోవడం వంటి అంశాలు సామాజిక ప్రజా వేదికలో తీవ్ర చర్చకు వచ్చాయి. ఈ విధమైన అక్రమాల వల్ల ఉపాధి హామీ పథకంపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతోందని పలువురు అభిప్రాయపడ్డారు. ఉపాధి హామీ పథకం అమలులో జరుగుతున్న అవకతవకలపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సామాజిక ప్రజా వేదిక ప్రతినిధులు డిమాండ్ చేశారు. అలాగే ఉపాధి హామీ పథకం నిజమైన లబ్ధిదారులకు సక్రమంగా అందేలా పర్యవేక్షణను మరింత కఠినతరం చేయాలని కోరారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద బండి భద్రయ్యకు ఉచిత ఆపరేషన్

### జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆయిల్ మారుతి



**అక్షర విజేత ,గణపురం :** గణపురంమండలంఅనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబనికి చెందిన బండి భద్రయ్యకి ఉచితంగా ఆపరేషన్ చేయించిన జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతీ .గణపురంమండలం మైలారం గ్రామానికి చెందిన బండి భద్రయ్య తలకి గడ్డ పుట్టి చాలా సంవత్సరాలనుండిఅనారోగ్యంతో బాధపడుతున్నారు వారు ప్రైవేట్ హాస్పిటల్ వెళ్లి చూపించుకోగ హాస్పిటల్ డాక్టర్లు ఆపరేషన్ కోసం 50 నుంచి 60 వేల వరకు ఖర్చు అవుతుంది అని చెప్పగా వారి దగ్గర డబ్బులు లేక ఇంటికి తిరిగిరవడం జరిగింది.ఆ తరువాత గ్రామంలో ఉన్న కొందరు వ్యక్తులు జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతీకి చేప్పగా వెంటనే స్పందించి వారి ఇంటికి వచ్చి వారిది నిరుపేద కుటుంబం కావడంతో వారి ఆర్థిక పరిస్థితులు తెలుసుకొని అయిలి మారుతిబండి భద్రయ్యని వెంటనే హాస్పిటల్ తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్ చేయించడం జరిగింది. అనంతరం మళ్ళీ కొద్దీ రోజుల తరువాత వారి ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్న జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతీ

# జాతీయస్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలకు ప్రత్యేక అతిథులుగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, జిల్లాఎస్పీ కృష్ణారావు





**చిలకలూరిపేట అక్షర విజేత :** ముగ్గురు ఉన్నతాధికారుల్ని ఘనంగా సన్మానించి, మొమెంటోలు అందజేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ప్రత్తిపాటి ఫౌండేషన్ మరియు ఎడ్ల పందేల నిర్వాహకులు. పోటీల నిర్వహణ, జన నియంత్రణ, ట్రాఫిక్ సమస్యలకు పోలీస్ వారు అందిస్తున్న సహాయసహకారాలు, సేవలను కొనియాడిన నిర్వాహకులు సబ్ జూనియర్స్ విభాగంలో గెలుపొందిన విజేతలకు పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతికా శుక్లా, గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి, పల్నాడు జిల్లా ఎస్పీ కృష్ణారావులు మాజీమంత్రి ప్రత్తిపాటితో కలిసి సంయుక్తంగా నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. బహుమతులు అందించిన అనంతరం ఎమ్మెల్యే ప్రత్తిపాటి.. ప్రత్తిపాటి ఫౌండేషన్ నిర్వాహకులు, ఎడ్ల పందేల నిర్వాహకులు ముగ్గురు ఉన్నతాధికారులను ఘనంగా సన్మానించారు. శాలువాలతో సత్కరించి మొమెంటోలు అందజేశారు. మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు నేతృత్వంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి ఎడ్ల బలప్రదర్శనలో భాగంగా 5వ రోజు జరుగుతున్న పోటీలకు వారు ప్రత్యేక అతిథులుగా విచ్చేశారు.

**9 మంది విజేతలకు బహుమతులు అందజేత**



మొదటి బహుమతి విజేత గరికపాటి లక్ష్మయ్య చౌదరి (పెదగొట్టిపాడు, ప్రత్తిపాడు మండలం), రెండో బహుమతి అత్తోట శిరీష చౌదరి–శివకృష్ణ చౌదరి (వేటపాలెం, చుండూరు మండలం, బాపట్ల జిల్లా), సంపటి వీరబ్రహ్మం నాయుడు (ఉయ్యందన, క్రోసూరు మండలం, పల్నాడుజిల్లా) మూడో బహుమతి విజేత కొణిగల గాయత్రి (పొట్లపాడు, కురిచేడు మండలం, ప్రకాశం జిల్లా) వారితో పాటు. మరో 6 జతల ఎడ్ల యజమానులకు బహుమతుల్ని



ప్రదానం చేశారు. బహుమతులు అందించిన అనంతరం ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి, ఎస్పీ కృష్ణారావులు ఎడ్లను పట్టుకొని ఫోటోలు దిగారు. పోలీస్ వారి సహాయ సహకారాలు, నిబద్ధత..క్రమశిక్షణ కలిగిన విధినిర్వహణ వల్లే గత 5 రోజులుగా భారీస్థాయిలోజరుగుతున్న ఎడ్ల బలప్రదర్శన పోటీలు విజయవంతం అయ్యాయని, వారికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని నిర్వాహకులు తెలియచేశారు.

# ఖమ్మంలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికుల "డిమాండ్స్ డే"



### లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి

### ఫిబ్రవరి 12న జాతీయ సమ్మెను జయప్రదం చేద్దాం

### ఎస్ డబ్ల్యూ ఎఫ్ డిమాండ్స్ డే పిలుపు

**అక్షర విజేత ఖమ్మం:** ఆర్టీసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్( సిఐటియు అనుబంధం) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ముద్రించిన డిమాండ్ బ్యాడ్జీలు ధరించి డిమాండ్ల సాధనకై ఖమ్మం డిపో వద్ద ఆర్టీసి ఉద్యోగులు డిమాండ్స్ డే పాటించారు. గురువారం ఉదయం ఖమ్మం డిపో వద్ద డిపో కార్యదర్శి గుగ్గిళ్ల రోశయ్య ఉపాధ్యక్షులు గుర్రం రామారావు ల ఆధ్వర్యంలో జరిగిన "డిమాండ్స్ డే" బ్యాడ్జీల కార్యక్రమంలో ఖమ్మం రీజియన్ అధ్యక్షులు గుండు మాధవరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక,ప్రజా వ్యతిరేఖ విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు,స్వతంత్ర ఫెడరేషన్ లు 2026 ఫిబ్రవరి 12 న ఒక్కరోజు జాతీయ సమ్మె కు ఇచ్చిన పిలుపుపై ఆర్టీసీ కార్మికులు కూడా పాల్గొని జయప్రదం చేయాలని ఎస్ డబ్ల్యూ ఎఫ్ విస్తృత స్థాయి రాష్ట్ర కమిటీ నిర్ణయించిందన్నారు.అందుకని ఆర్టీసీలోని కార్మికులందరూ ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను



పరిష్కరించాలని కోరుతూ ఈరోజున డిమాండ్ బ్యాడ్జీలు ధరించడం తో పాటుగా కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12 న కార్మికవర్గం చేస్తున్న సమ్మె పోరాట స్రవంతిలో ఆర్టీసీ కార్మికులం కూడా భాగస్వామ్యం అయి సమ్మెను జయప్రదం చేద్దామని పిలుపునిచ్చారు.

**డిమాండ్స్ డే" డిమాండ్స్**

1) తెలంగాణ ఆర్టీసీ లో యూనియన్ లపై ఆంక్షలు ఎత్తి వేసి,గుర్తింపు ఎన్నికలు జరపాలి.

2) కేంద్రం తెచ్చిన 4 లేబర్ కోడ్ లను తెలంగాణ రాష్ట్రం లో అమలు చేయబోమని రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్రానికి పంపాలి.

3)కేంద్ర విద్యుత్ బస్ ల విధానం లో మార్పు చేసి,ప్రభుత్వమే విద్యుత్ బస్ లు కొని ఆర్టీసీ కి ఇవ్వాలి.

4) ప్రజలు,ఆర్టీసీ పై భారాలు మోపే విద్యుత్ సవరణ బిల్–2025 ను ఉపసంహరించుకోవాలి.

5)యం.వి యాక్ట్–2019 లో అవసరం అయిన సవరణ లు చేయాలి.

6) 2021,2025 వేతన సవరణ లు అమలు చేయాలి.2017



వేతనాల ఆధారంగా అలావెన్సులు పెంచాలి.

7) రిటైర్డ్ అయిన కార్మికులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలి.

8) 29 కార్మిక చట్టాల స్థానం లో తెచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి.

పై డిమాండ్ ల సాధన కోసం,కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను ఉపశమహరించాలని కోరుతూ 2026 ఫిబ్రవరి 12 న సమ్మెలో పాల్గొని జయప్రదం చేద్దామని ఆర్టీసీ కార్మికులు నినదించారు.డిపో కమిటీ కార్యదర్శి గుగ్గిళ్ళ రోశయ్య ఉపాధ్యక్షులు గుర్రం రామారావుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఖమ్మం రీజియన్ సహాయ కార్యదర్శి వి.రమేష్,కోశాధికారి పగిళ్లపల్లి నరసింహారావు డిపో కమిటీ నాయకులు రామకృష్ణ(ఆర్కే నాయుడు),ఓ.రాంబాబు,బుగ్గవీటి లింగమూర్తి, సురేష్, కోటి, వేణు, కృష్ణ, లాల్, బీ,లలిత, లక్ష్మి, రమ, ప్రదీప్, శ్రీదేవి, ఉమారాణి, మీసాల రవి, నాగమణి, దివ్య, మణి, యండి.గౌస్ పాషా, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ నూతన ముఫ్తి గా సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి ఎంపిక



**అక్షరవిజేత, దేవరకొండ :** దేవరకొండ నియోజకవర్గ ముస్లిం మత పెద్ద గా, నూతన ముఫ్తి గా ఖాతీబ్ ఏ ఈదెన్ గా,ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి నీ దేవరకొండ ఈద్గా కమిటీ ఎంపిక చేసింది. ఈ నెల 18 న స్థానిక మక్కా మస్జీద్ లో జరిగిన ఈద్గా కమిటీ సమావేశంలో ప్రజల అభిష్టం మేరకు ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి పేరును ఈద్గా కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజీమోద్దీన్ ప్రతిపాదించారు. దింతో కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా



ఆమోదం పలికారు. ప్రజల అభిష్టం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని వారు తెలిపారు స్వర్గస్తులైన దేవరకొండ ముఫ్తి హాజ్రత్ మహ్మద్ జావీద్ హుస్సేన్ ఖాస్మి రహ్మతుల్లా అలైహి యొక్క పూర్తి బాధ్యతలు, సేవలు ఇక నుండి ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి నిర్వహిస్తారని పేర్కొన్నారు. రంజాన్, బక్రీద్ వేళా ఈద్గా లో జరిగే ప్రత్యేక ప్రార్ధనలకు నూతన ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి సారథ్యం వహిస్తారన్నారనీ తెలిపారు. అనంతరం ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి నీ ఈద్గా కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు పూలమాలతో శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రహత్ అలీ, అధ్యక్షులు షబ్బీర్ అహ్మద్, జావీద్ అలీ, జనరల్ సెక్రటరీ



యండి ఇలియాస్ పటేల్, ఉపాధ్యక్షులు జాఫర్ ఖాన్, యండి షబ్బీర్, సెక్రటరీ ఇలియాస్ బాబా, జాయింట్ సెక్రటరీలు ఖైసర్, అఫ్రోజ్, సహాయ కార్యదర్శులు ముజీబ్, సయ్యద్ అజీజ్, సభ్యులు ఖుద్రతుల్లాహ్, సయ్యద్ దస్తగిర్, యండి సలీమ్, హమీద్, షకీల్, ఖాజ, షఫి, మంజూర్, అడ్వైజరీ కమిటీ సభ్యులు ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు మున్సిపల్ నూతన కమిషనర్ గా మధుసూదన్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

### స్వాగతం పలికిన మున్సిపల్ సిబ్బంది.





**అక్షర విజేత, తాండూరు :** తాండూర్ నూతన మున్సిపల్ కమిషనర్ గా పి.మధుసూదన్ రెడ్డి బాధ్యతలను స్వీకరించారు. గురువారం తాండూరు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ యాదగిరి సమక్షంలో నూతనంగా నియమించబడిన కమిషనర్ ఈ మధుసూదన్ రెడ్డి బాధ్యతలను స్వీకరించారు. ఈ మేరకు మున్సిపల్ సిబ్బంది అధికారులు అందరూ ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కమిషనర్ పి.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ..మున్సిపల్ ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో తాండూర్ మున్సిపల్ కమిషనర్ గా రావడం జరిగిందని అన్నారు. మున్సిపల్ అధికారులు సిబ్బందితో కలిసి ఎన్నికల తో పాటు తాండూర్ పట్టణ అభివృద్ధికి అన్ని విధాలుగా అభివృద్ధికి కృషిచేసి, ఎన్నికలను కూడా విజయవంతంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బదిలీపై వెళ్తున్న కమిషనర్ యాదగిరి, మేనేజర్ నరేందర్ రెడ్డి, డీఈ మణిపాల్,ఏఈ ఖాజా,ఇంచార్జ్ శానిటేషన్ అధికారులు వెంకటయ్య, ఉమేష్ పటేల్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మాసాయిపేట మండల కేంద్రంలో ఎంపీడీవో అధ్యక్షతన మండల స్థాయి అధికారులు నూతన సర్పంచుల మధ్య పరిచయ వేదిక






**అక్షర విజేత మాసాయిపేట్ :** మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలో మండల స్థాయి అధికారులతో ఎంపీడీవో ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులను అధికారులను పరిచయం చేశారు. ఈ ఇద్దరు సమన్వయంతో గ్రామ అభివృద్ధి సాధ్యం అని నిర్ణయించి రైతు వేదిక వద్ద ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఎంపీడీవో విగ్నేశ్వర్ మాట్లాడుతూ సర్పంచ్ మరియు అధికారులు సమన్వయ లోపం లేకుండా ఉండాలని ఈ కార్యక్రమంలో ముఖ్య ఉద్దేశం ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ యాదయ్య పాల్గొని నూతన సర్పంచులను అభినందించారు ఎంపీడీవో విగ్నేశ్వర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో సర్పంచ్ల ముఖ్య పాత్ర అని అధికారుల సమన్వయంతో గ్రామఅభివృద్ధి సాధ్యమని తెలిపారు. గత రెండు సంవత్సరాల నిధులన్నీ ఈ మార్చి లోపల పనులు ప్రారంభించాలని వారు తెలిపారు.ఆ తర్వాత మండలంలోని సర్పంచులను అందరిని సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని మండల స్థాయి అధికారలు పాల్గొన్నారు.

# 25న జరిగే గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మహాసభకు రావాలని , డి ఎం ఎచ్ ఓ, తుమ్మల యుగంధర్ కి ఆహ్వానం

### ఆహ్వానించిన జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు,

### ఉపాధ్యక్షులు నారపోగు సుదర్శన్, మణి కుమార్.





**అక్షర విజేత ఖమ్మం టౌన్:** ఈనెల 25న ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహించే గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మహాసభకు ముఖ్యఅతిథిగా రావాలని తుమ్మల యుగంధర్, వైద్యాధికారి రామారావు ని.సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆహ్వానం అందజేశారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ని కలిసి జిల్లా మహాసభకు తప్పకుండా రావాలని జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 25న గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో జరిగే మహాసభ విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా గ్రామీణ వైద్యులకు శుభాకాంక్షలు,అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ వై ద్యుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు, నారపోగు సుదర్శన్, మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బోధన్‌లో బంగారు షాపుల దోపిడీ కేసు ఛేదన

### పరారీలో ఉన్న మరో నిందితుడి అరెస్టు




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** బోధన్ పట్టణ పరిధిలో గత నెల జరిగిన బంగారు దుకాణాల దోపిడీ ఘటనలో పరారీలో ఉన్న మరో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ నెల 21న అర్ధరాత్రి నిజామాబాద్ రైల్వే స్టేషన్?లో మహారాష్ట్ర నాందేడ్ జిల్లా ఉమ్రి గ్రామానికి చెందిన మహమ్మద్ మౌలాసాబ్ షేక్?ను బోధన్ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుంచి 5 తులాల బంగారు నగలు, 1 కిలో వెండిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును ఛేదించిన బోధన్ ఎస్?హెచ్?ఓ వి. వెంకట నారాయణ, ఎస్సై బి. మనోజ్ కుమార్, ఏఎస? బాబురావు, సిబ్బంది కె. రవి, మహేష్, ఎ. సాయి కుమార్?లను, కేసు దర్యాప్తులో సహకారం అందించిన కొండల్?వాడి, ఉమ్రి పోలీస్ శాఖల అధికారులను నిజామాబాద్ నగర పోలీస్ కమిషనర్ అభినందించారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ దుకాణాల భద్రతకు ప్రతి దుకాణ సముదాయం ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని వ్యాపారులకు విజ్ఞప్తి చేశారు.

# ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు

### జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు



**అక్షర విజేత కృష్ణ :** మక్తల్ మండల కేంద్రంలో ముందస్తు నేరాల నియంత్రణలో భాగంగా దొంగతనాల నివారణనే లక్ష్యంగా, పాత నేరస్తులను గుర్తించడానికి బ్లూ కోర్ట్స్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస? భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు ఈరోజు మక్తల్ బస్టాండు ప్రధాన చౌరస్తాలలో మక్తల్ పోలీసులు నరేష్, మహేష్ లు అకస్మికంగా ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించడం జరిగింది. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తగిన రీతిలో పరిశీలించి, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఫింగర్ ప్రింట్ డివైస్ తో వ్యక్తుల వేలిముద్రలు సేకరించి క్రిమినల్ రికార్డులతో సరి పోల్చారు. పౌరులు ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# జమలాపురం స్వామివారి హుండీ ఆదాయం రూ. 35 లక్షలు




**అక్షర విజేత ఎర్రుపాలెం :** ఎర్రుపాలెం మండలం జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు సమర్పించిన కానుకలను గురువారం ఆలయ కార్య నిర్వహణ అధికారి కొత్తూరు జగన్మోహన్రావు ఆధ్వర్యంలో లెక్కింపు నిర్వహించారు. 77 రోజుల కాలమునకు గాను 35, 30,030 రూపాయలు కానుకలు రూపంలో ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. దేవాదాయ ఖమ్మం జిల్లా పరిశీలకు రాలు ఆర్ సమత సమగ్ర పరిశీలనలో లెక్కింపు క్రతువు జరిగింది. కార్యక్రమంలో ఆలయ ఉప ప్రధాన అర్చకులు ఉప్పల మురళీమోహన్ శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ,ఆలయ సీనియర్ అసిస్టెంట్ డి సోమయ్య, ఇ కృష్ణ ప్రసాద్, ఆలయ అర్చకులు,సిబ్బంది, ఆహ్వానితులు, సత్య సాయి బాబా సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు


# జమలాపురం స్వామివారి హుండీ ఆదాయం రూ. 35 లక్షలు

**అక్షర విజేత ఎర్రుపాలెం :** ఎర్రుపాలెం మండలం జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు సమర్పించిన కానుకలను గురువారం ఆలయ కార్య నిర్వహణ అధికారి కొత్తూరు జగన్మోహన్రావు ఆధ్వర్యంలో లెక్కింపు నిర్వహించారు. 77 రోజుల కాలమునకు గాను 35, 30,030 రూపాయలు కానుకలు రూపంలో ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. దేవాదాయ ఖమ్మం జిల్లా పరిశీలకు రాలు ఆర్ సమత సమగ్ర పరిశీలనలో లెక్కింపు క్రతువు జరిగింది. కార్యక్రమంలో ఆలయ ఉప ప్రధాన అర్చకులు ఉప్పల మురళీమోహన్ శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ,ఆలయ సీనియర్ అసిస్టెంట్ డి సోమయ్య, ఇ కృష్ణ ప్రసాద్, ఆలయ అర్చకులు,సిబ్బంది, ఆహ్వానితులు, సత్య సాయి బాబా సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు






# గవర్నర్ పర్యటనను విజయవంతం చేయాలి

## గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి పిలుపునిచ్చారు



**అక్షర విజేత గరిడేపల్లి సూర్యపేట జిల్లా :** గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు గవర్నర్ పర్యటనను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. రేపు 23-01-2026 శుక్రవారం ఉదయం 10 గంటలకు మట్టపల్లి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ శాసనసభ్యులు పద్మావతీ రెడ్డి, ఇతర నియోజకవర్గాల శాసనసభ్యులు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గరిడేపల్లి మండల పరిధిలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మండల, గ్రామ స్థాయి ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేయాలని కోరారు. త్రిపురం అంజన్ రెడ్డి గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

# శుభాశీస్సుల మధ్య ఉయ్యాల వేసే వేడుక





**అక్షర విజేత గరిడేపల్లి సూర్యాపేట జిల్లా :** పిఎసస్సి మాజీ చైర్మన్ పెండెం ముత్యాలు గౌడ్ మనవడి పేరు పెట్టే, కార్యక్రమంలో గరిడేపల్లి సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య పాల్గొని బాబుని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచే ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయడమే కాంగ్రెస్ పార్టీ విధానమని అన్నారు. ఇలాంటి శుభకార్యాల ద్వారా ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసుకుంటూ పార్టీని గ్రామాల్లో బలంగా నిలబెడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మేకపోతు అఖిల్, పుల్లారెడ్డి, గరిడేపల్లి అక్షర విజేత రిపోర్టర్ పెండెం సుందరయ్య, పెండెం శ్రీనివాస్, శేఖర్, నరేష్, చంద్రయ్యతో పాటు బంధువులు పాల్గొన్నారు.

# పాటిగడ్డ తండాలో డయాబెటిక్ రెటినోపతి సదస్సు



**అక్షర విజేత గోపాల్పేట, రేవల్లి :** అనియంత్రిత మధుమేహం వల్ల కంటి చూపు కోల్పోయే ప్రమాదం ఉందని, ముందస్తు నేత్ర పరీక్షలు జరుపుకుంటే ఈ ముప్పు తప్పించవచ్చునని జిల్లా కంటి వైద్య బృందం డాక్టర్ క్లవిన్, తెలిపారు.గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గోపాలపేట మండలంలోని బుద్దారం పాటిగడ్డ తండా గ్రామ పంచాయతిలో డయాబెటిక్ రెటినోపతి సదస్సు నిర్వహించారు.గ్రామంలోని 94 మందికి కంటి పరీక్షలు చేయగా ఇందులో కాటరాక్ట్ 15, డయాబెటిక్ రెటినోపతి కేసులు ఒకరిని, ఎఎమ్డీ ఇద్దరిని గుర్తించడం జరిగిందన్నారు.గుర్తించిన అందర్నీ కూడా గవర్నమెంట్ జర్నల్ హాస్పిటల్ వనపర్తికి రెఫర్ చేయడం జరిగినది తెలిపారు. ఈ సందర్భంగా మధుమేహ వ్యాధిగ్రస్తుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ దృష్టి కార్యక్రమాన్ని ప్రతి ఒక్క షుగర్ పేషంటు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉషా హర్యా నాయక్,రజనీ రాందాస్,జిల్లా కంటి వైద్య బృందం డాక్టర్ క్లవిన్, సీహెచ? సిద్ద గౌడ్,ఆప్తమాలజిస్టు పార్వతి, జిల్లా హెల్త్ అసిస్టెంట్స్ మధుబాబు, జ్ఞానేశ్వర్, ఏఎన?మ్ లక్ష్మీ, శివలీల, ఆశా కార్యకర్త రమణి అలాగే తండా వాసులు పాల్గొన్నారు.

# ఫ్లెమింగ్ ల్యాబొరేటరీస్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ!!

## మేనేజింగ్ డైరెక్టర్ జయమురుగన్ ప్రకాష్!!






**అక్షర విజేత,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని లచ్చిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని శివయ్య గూడెం తాండ ఎంపీపీ ఎస్ పాఠశాలలో ఫ్లెమింగ్ ఫ్లెమింగ్ ల్యాబో రేటరీస్ సమస్త ఆధ్వర్యంలో సంస్థ ఆధ్వర్యంలో సామాజిక బాధ్యత అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల బ్యాగులు, నోటు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా సమస్త మేనేజింగ్ డైరెక్టర్ జయమురుగన్ ప్రకాష్ మాట్లాడుతూ విద్య విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది అని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ మంచి లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫ్లెమింగ్ ల్యాబొరేటరీస్ లిమిటెడ్ ప్రతినిధులుగా శ్రీ రామ్?కుమార్ (చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్) జవ్వాజీ మనోహర్ (హెడ్ -- హెచ్?ఆర్) సైట్ హెచ్ ఆర్ జి. రాజేంద్రపాల్గొన్నారు. వీరితో పాటుపాఠశాల ప్రధానోపాధ్యాయులు శివాజీ, గ్రామ సర్పంచ్ ఉమాదేవి శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్, మాణిక్యం రెడ్డి, మాజీ సర్పంచ్ బిక్షపతి,గ్రామస్తులు, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎన్నిక



**అక్షరవిజేత బయ్యారం :** రాష్ట్ర అధ్యక్షులు బానోతు హుస్సేన్ నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ వెంకన్న నాయక్ నేతృత్వంలో సేవాలాల్ సేన జాతీయ కోర్ కమిటీ సభ్యులు ధరావత్ మోతిలాల్ నాయక్ జిల్లా అధ్యక్షులు నందులాల్ నాయక్ చేతులు మీదుగా సేవాలాల్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా భూక్య రవి నాయక్ ను నియమించారు.అనంతరం భూక్య రవి నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ సేన జాతికోసం చేస్తున్న అలుపెరుగని పోరాటాలు.జాతి కోసం,జాతి శ్రేయస్సు కోసం,నేను నా వంతు కృషి చేస్తానని అంతరించిపోతున్న సంస్కృతి సాంప్రదాయాలను మనకు రావలసిన హక్కుల కోసం పాటుపడతానని నాకు ఇచ్చిన అవకాశాన్ని తూచా తప్పకుండా నిర్వర్తిస్తానని నాకు బాధ్యత ఇచ్చిన సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీకి,జాతీయ కమిటీకి ధన్యవాదాలు తెలియచేసారు.

# నేలకొండపల్లి బాలుర మైనారిటీ గురుకులంలో 5వ. తరగతి, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్లు షురూ









**అక్షర విజేత ఖమ్మం:** బారుగూడెం , అరంపుల్లా ఖమ్మం రూరల్, మహమ్మదీయ కళాశాల క్యాంపస్ లో నిర్వహిస్తున్న తెలంగాణ మైనారిటీ గురుకులాల నేలకొండపల్లి బాలుర పాఠశాల మరియు కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ప్రిన్సిపల్ బి రాంబాబు గురువారం వెల్లడించారు. ఈ మైనారిటీ గురుకులంలో 2026- 27 సంవత్సరానికి గాను, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం (ఎం.ఈ.సి ఌ సి.ఈ. సి) గ్రూపులకు అడ్మిషన్లు తీసుకుంటున్నామని తెలిపారు. మైనారిటీ గురుకులాల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సకల సదుపాయాలు, నాణ్యమైన విద్య ప్రమాణాలతో రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ గురుకులంలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు , అధ్యాపకులతో నాణ్యమైన విద్య పోషకాహారంతో పాటు నిరంతర పర్యవేక్షణలో విద్యాబోధన అందిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి. రాంబాబుతో పాటు విజిలెన్స్ అధికారి కె .సీతారాములు, అబ్దుల్ మలిక్ మీడియా సెక్రెటరీ జమాఅతె ఇస్లామీ హింద్ ఖమ్మం, ఖాసీం, సమ్మద్, చాంద్ పాషా మరియు కాలేజ్ కో-ఆర్డినేటర్, స్కూల్ కోఆర్డినేటర్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడ్మిషన్ల ప్రచారం కొరకు మైనారిటీ గురుకులాల ఔన్నత్యం కోసం విజిలెన్స్ అధికారి కె. సీతారాములు చేత రచించి తయారు చేసిన ఆడియో, వీడియో పాటను విడుదల చేశారు.

# ఉద్యమకారుల కుటుంబాలకు బీఆర?స్ పార్టీ అండగా ఉంటుంది









## మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వైరా, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గాల్లో పలు కుటుంబాలకు మాజీ ఎంపీ నామ పరామర్శ

**అక్షర విజేత ఖమ్మం :** తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలకు బీఆర?స్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని బీఆర?స్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం నాడు వైరా, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించిన ఆయన పలు కుటుంబాలను పరామర్శించారు. అందులో భాగంగా ముందుగా కారేపల్లి మండల వాస్తవ్యులు, మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, బీఆరస్ సీనియర్ నాయకులు, జడల వెంకటేశ్వర్లు మృతి చెందిన విషయం తెలిసిందే, ఈ సందర్భంగా వారి నివాసానికి వెళ్లి వారి సతీమణి మాజీ ఎంపీటీసీ జడల వసంత, కుమారుడు జడల కళ్యాణ్ తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు, అధైర్యపడొద్దు అండగా ఉంటామన్నారు. ఆయనతో తనకు ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ వారు మన మధ్య లేకపోవటం బీఆర?స్ పార్టీకి తీరని లోటని మాజీ ఎంపీ నామ పేర్కొన్నారు. అనంతరం కారేపల్లి మండలం గాదపాడు గ్రామంలో బీఆర?స్ పార్టీ సీనియర్ నాయకులు దాచెపల్లి కృష్ణారెడ్డి బుధవారం నాడు మరణించిన విషయం తెలుసుకుని ఆ గ్రామానికి వెళ్లి వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు అలానే రఘునాథపాలెం మండలం, చింతగుర్తి గ్రామంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్, దిశా కమిటి మాజీ సభ్యులు మెంటెం రామారావు మాతృమూర్తి శకుంతుల దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు అనంతరం అక్కడ నుండి ఖమ్మం చేరుకొని వీడియోస్ కాలనీ నందు ఇటీవల మరణించిన మోతుకూరి పుల్లయ్య నివాసానికి వెళ్లి వారి కుమారుడు గోపాలరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీ నామ వెంట రఘునాథపాలెం మండల బీఆర?స్ పార్టీ అధ్యక్షుడు వీరు నాయక్, కార్పొరేటర్ జ్యోతిరెడ్డి, నాయకులు తాతా వెంకటేశ్వర్లు, కొంటెముక్కల వెంకటేశ్వర్లు, పిన్ని కోటేశ్వరరావు, కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాద్ రావు, గొడ్డేటి మాధవరావు, ముత్యాల సత్యనారాయణ, వున్నం వీరేందర్, రమేష్, రావూరి శ్రీను, బత్తుల శ్రీను, డి రవీందర్, మోతుకూరి పాపారావు, సిరిపురపు సంపత్, కనకమేడల గోపాల కృష్ణమూర్తి, వెంగళం శ్రీను, వాకదాని కోటేశ్వరరావు, అన్వేష్, కనగళ్ళ శ్రీకాంత్, రామకృష్ణ, సునావత్ రవి, లక్ పతి, రేగళ్ల కృష్ణప్రసాద్ లతో పాటు స్థానిక బీఆర?స్ నాయకులు, తదితరులు ఉన్నారు.

# గణపురం నుండి హైదరాబాద్ నైట్ హాల్ట్ బస్సును పునరుద్ధరించాలి



**అక్షర విజేత,గణపురం:** గణపురం మండలం గతంలో నడిపిన విధంగా గణపురం హైదరాబాద్ నైట్ హాల్ట్ బస్సును పునరుద్ధరించాలని గణపురం మండల ప్రజలు ఆర్టీసీ అధికారులను కోరుతున్నారు. భూపాలపల్లి ఆర్టీసీ డిపో ఏర్పడక ముందు పరకాల డిపో నుండి ఎక్స్ ప్రెస్ బస్సు సర్వీసు హనుమకొండ కు వెళ్లి రాత్రి 9 గంటల తర్వాత పరకాల రేగొండ, గాంధీనగర్ మీదుగా గణపురం చేరుకొని ఇక్కడే నైట్ హాల్ట్ చేసి తిరిగి ఉదయం 5 గంటలకు జంగాలపల్లి ములుగు హనుమకొండ మీదుగా హైదరాబాద్ వెళ్ళేది. దీంతో మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఉదయం గణపురం చేరుకొని నైట్ హాల్ట్ బస్సులో వెళ్లేవారు. కొద్దిరోజులపాటు భూపాలపల్లి డిపో నుండి కూడా అప్పటి స్పీకర్ మధుసూదనాచారి చొరవతో ఉదయం వేళ హైదరాబాద్ బస్సు సర్వీసును నడిపించారు. అనంతరం టార్గెట్ రావడంలేదని బస్సును రద్దు చేశారు. పారిశ్రామిక ప్రాంతమైన గణపురం మండల కేంద్రం నుండి కనీసం ఒక్క ఎక్స్ ప్రెస్ ఆర్టీసీ బస్సు కూడా లేకపోవడం పట్ల మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా గతంలో పరకాల డిపో నుండి వెల్తుర్లపల్లి క్రాస్ మీదుగా కొండాపూర్ గుర్రంపేటకు ఆర్డినరీ బస్సు వెళ్ళేది ఆ బస్సును కూడా రద్దు చేయడంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుర్రంపేటకు వెళ్లే బస్సును పునరుద్ధరిస్తూ నగరంపల్లి అప్పయ్యపల్లి మీదుగా కొండాపురం గుర్రంపేట వెళ్లే విధంగా బస్సు సర్వీసును కొనసాగించాలని వాగవతలి గ్రామాల ప్రజలు కోరుతున్నారు. హైదరాబాద్ నైట్ హాల్ట్ బస్సును తిరిగి ఉదయం 5 గంటలకు వెళ్లే విధంగా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికిఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే







**అక్షరవిజేత, దేవరకొండ :** దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రజా ప్రతినిధులతో కలిసి ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆసుపత్రిలోని అన్ని వార్డుల్లో తిరుగుతూ చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి,వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా డాక్టర్లు, సిబ్బంది చూసుకోవాలన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్య సేవలను అందించాలని డాక్టర్లకు సూచించారు ఆసుపత్రిలో ఎప్పటికప్పుడు రోగులను పరిశీలిస్తూ ఉండాలని, అలసత్వం వహించకుండా తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు ఆసుపత్రి సిబ్బంది హాజరు పట్టీని పరిశీలించి,వైద్యులు సమయపాలన పాటించాలని తెలిపారు అనంతరం రోగులకు అందించే ఆహార నాణ్యతను పరిశీలించి,స్వయంగా భోజనం చేయడం జరిగింది వారితో పాటు ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన హెచ్ వెంకటేశ్వరరావు మాదిగ










**అక్షర విజేత ఖమ్మం :** ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు ఎల్ వి ఆర్ మాదిగ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షునిగా ప్రకటించడం జరిగినది. సత్తుపల్లి నియోజకవర్గంలో కాకర్లపల్లి గ్రామంలో పుట్టి పెరిగి ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన 28 సంవత్సరాల ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడిన వ్యక్తి రాష్ట్ర పిలుపుమేరకు ఏ కార్యచరణ ఇచ్చిన ముందుండి నడిపించిన వ్యక్తి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంఘాల హక్కులకై పోరాడిన వ్యక్తి సంఘాన్ని ముందుండి నడిపించిన వ్యక్తి మన హెచ్ వెంకటేశ్వరరావు అని రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు ఎల్ వి ఆర్ మాట్లాడటం జరిగినది. ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అందరూ ఉద్యమ నమస్కారాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి మేళ్లచెరువు నాగేశ్వరావు సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి హెచ్ హరీష్ మాదిగ వేంసూరు మండల అధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు కల్లూరు మండల అధ్యక్షులు వేల్పుల జానీ ఖమ్మం జిల్లా నాయకులు పొట్ట పింజర వెంకటరత్నం ముదిగొండ మండల అధ్యక్షులు కొత్తపల్లి నరసింహ విద్యార్థి సంఘ అధ్యక్షులు కర్న ఉపేందర్ మహిళా మండలి జిల్లా అధ్యక్షురాలు మేళ్లచెరువు నాగమణి కురి నరసింహ చింతకాని మండల అధ్యక్షులు సింగారపు బాబురావు ఖమ్మం జిల్లా కమిటీ తరపున శుభాకాంక్షలు తెలియజేసినారు.

# అరైవ్‌ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన ర్యాలీ









2000 మంది విద్యార్థులు, పౌరులతో సూర్యాపేట పట్టణంలో లి

రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రమాద మరణాల నివారణ అందరి లక్ష్యం.

నేటిబాలలే రేపటి పౌరులు, రోడ్డు ప్రమాదాల నివారణలో భాగస్వామ్యం కావాలి.

విద్యార్థులు రోడ్డు ప్రమాదాల నివారణకు అంబాసిడర్స్ గా ఉండాలి.

తల్లిదండ్రులకు, చుట్టుప్రక్కల వారికి రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించాలి.

పోలీస్ సేవల్లో వేగం, పారదర్శకత పెంచడానికి ఇంటివద్దకే పోలీస్, ఐ ఆర్ ఎట్ డోర్ స్టెప్ సరికొత్త కార్యక్రమం.

ప్రయాణ సమయంలో నిర్లక్ష్యంగా ఉండొద్దు.

150 మంది పౌరులకు హెల్మెట్స్ పంపిణీ.

కె.నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత మహా ఉద్యమం, జాతీయ రోడ్డు భద్రత మాసిత్సవాల్లో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో సూర్యాపేట పట్టణ పోలీసు, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో 2000 వేల మంది విద్యార్థులు, ఆటో, భారి వాహనాల డ్రైవర్స్, స్థానిక యువత, పౌరులతో కలిసి బారి రోడ్డు భద్రత అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ హాజరై ప్రారంభించారు. స్థానిక 60 ఫీట్ల రోడ్డు నుండి ప్రారంభమైన నల్లాభావి సెంటర్, వాణిజ్య భవన్, శంకర్ విలాస్ సెంటర్, ట్యాంక్ బండ్ చౌరస్తా ల మీదుగా ఏవీ ఎం స్కూల్ వరకు నిర్వహించారు. జర్నలిస్టు లకు, టీచర్స్ కు, పౌరకు 150 హెల్మెట్ పంపిణీ చేశారు. అనంతరం ఏవీఎం స్కూల్ నందు ఏర్పాటు చేసిన సమావేశం నందు ఎస్పి విద్యార్థులను, డ్రైవర్లను ఉద్యేసించి మాట్లాడారు. నేటి బాలలే రేపటి పౌరులు, రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం విద్యార్థులు భాగస్వామ్యం కావాలి, అంబాసిడర్స్ గా ఉండాలి, తల్లిదండ్రులకు, చుట్టుప్రక్కల వారికి రోడ్డు భద్రత గురించి, ప్రయాణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులు తెలియజేయాలి అని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణ, రోడ్డు ప్రమాద మరణాల నివారణ ప్రతిఒక్కరి లక్ష్యం కావాలి, ప్రస్తుత సమాజంలో దేశరక్షణలో కంటే రోడ్డు ప్రమాదాల బారినపడి మృత్యువాత పడేవారు ఎక్కువగా ఉన్నారు. దేశంలో సంవత్సరానికి 5 లక్షలకు పైగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి వీటిల్లో 1.5 లక్షల పైగా పౌరులు మరణిస్తున్నారు, 4 లక్షల వరకు క్షతగాత్రులు అవుతున్నారు, మన తెలంగాణా రాష్ట్రంలో సంవత్సరానికి సగటున 7 వేల మందికి పైగా పౌరులు ఈ రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారు అన్నారు. ఈ ప్రమాదాలను నివారించడం, ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యం చేరడం లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర పోలీస్ శాఖ, రాష్ట్ర డిజిపి అరైవ్ అలైవ్ అనే రోడ్డు భద్రత మహా ఉద్యమం కార్యక్రమం ప్రారంభించడం జరిగినది అన్నారు. ప్రతి సంవత్సరం జనవరి నెలలో ప్రభుత్వం ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మసోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది, ఈ కార్యక్రమం ద్వారా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత పట్ల ప్రజలకు, విద్యార్థులకు, వాహనదారులకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నాం అన్నారు. వాన దారుల నిర్లక్ష్యం వల్లనే అధిక ప్రమాదాలు సంభవిస్తున్నవి అని తెలిపారు. ప్రయాణ సమయంలో ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని సూచించారు. ప్రయాణ సమయంలో ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించాలి అని విజ్ఞప్తి చేశారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించేవారు హెల్మెట్ తప్పక ధరించాలి, కారు, పెద్ద వాహనాల్లో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలి, మద్యం తాగి వాహనాలు నడపవద్దు, రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపవద్దు, తప్పుడు మార్గంలో వాహనాలు నడపవద్దు, వాహనాలకు అన్ని అనుమతి పత్రాలు కలిగి ఉండాలి లైసెన్స్ కలిగి ఉండాలి అని కోరారు. తల్లిదండ్రులు పిల్లల కు వాహనాలు ఇవ్వవద్దు అని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణలో బాధ్యతగా ఉంటాం, రోడ్డు భద్రత నియమ నిభందనలు పాటిస్తూ సురక్షిత డ్రైవింగ్ చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. పోలీస్ కళాబృందం వారు పాటలతో రోడ్డు భద్రత గురించి వివరించారు. పోలీస్ సేవలో వేగం పారదర్శకత పెంచడంలో భాగంగా రాష్ట్ర డిజిపి బాధితుల ఇంటివద్దనే పోలీస్, ఇంటి నుండే ఎఫ్ ఐ ఆర?నే ప్రణాళికను తీసుకొచ్చారని దీనిలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ పటిష్టంగా పని చేస్తుందని తెలిపినారు. ఈ కార్యక్రమం ద్వారా అభద్రతాభావంలో ఉన్న వారికి త్వరగా తిను పోలీస్ సేవలు అందుతాయని, ఎవ్వరూ కూడా పోలీస్ స్టేషన్ ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు అన్నారు. ఈ కార్యక్రమం నందు స్థానిక డిఎస్పీ ప్రసన్న కుమార్, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, రూరల్ సీఐ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఆర్టిసి డివిజనల్ మేనేజర్ సునీత, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆదిత్య, ఎస? లు సాయిరాం, బాలు నాయక్, ఏడుకొండలు, శివతేజ, మహేందర్, బాలు నాయక్, గోపికృష్ణ శ్రీకాంత్, మహేష్, వి వెంకన్న ఆటోమొబైల్ షో రూమ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కమలాకర్, ఆర్టీసీ ఎండి సునీత పోలీసు సిబ్బంది, ఆర్టీఏ సిబ్బంది, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

# మినీ ట్యాంక్ బండ్ ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాను









తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్?మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి :** సూర్యాపేట సద్దలచెరువు మినీ ట్యాంక్ బండ్ వద్ద ప్రజలందరూ సేదతీరే విధంగా, ఆహ్లాదకరమైన వాతావరణం ప్రతిబింబించే విధంగా అభివృద్ధి చేస్తానని రాష్ట్ర టూరిజం డెవలప్?మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. గురువారం నాడు ఆయన మినీ ట్యాంక్ బండ్ వద్ద పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ, సూర్యాపేటను ఒక ప్రత్యేక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతోనే సద్దుల చెరువు మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధికి నిధులు మంజూరు చేశామని తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో ట్యాంక్ బండ్ సంబంధిత పనులు పూర్తిగా నిలిచిపోయి ఉండటంతో, ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి రూ.5 కోట్లతో మినీ ట్యాంక్ బండ్ సుందరికరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ అభివృద్ధి పనులను ఆరు నెలల లోపు పూర్తిచేసి, సూర్యాపేట ప్రజలకు మినీ ట్యాంక్ బండ్?ను ఒక ఆకర్షణీయమైన పర్యాటక ప్రాంతంగా అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఇక్కడికి వచ్చే పర్యాటకులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా క్యాంటీన్, వాకింగ్ ట్రాక్, లైటింగ్, విశ్రాంతి ప్రదేశాలు సహా అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. అదేవిధంగా, తాను చైర్మన్?గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రత్యేకంగా కోటి రూపాయల అంచనా వ్యయంతో 80 సీట్ల ఏసీ బోట్?ను మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ బోట్ నిర్మాణ పనులు ప్రస్తుతం కొనసాగుతున్నాయని, నెలలోపు పూర్తిచేసి పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా ప్రారంభిస్తామని వెల్లడించారు. ఈ బోట్?ను ప్రధానంగా బర్త్?డే పార్టీలు, చిన్న ఫంక్షన్లు, చెరువు మధ్యలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించుకునే విధంగా అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. సద్దుల చెరువు పరిసర ప్రాంతంలోని సుమారు 5 ఎకరాల పార్క్ స్థలంలో రూ.15 కోట్లతో ఒక అ అంతర్జాతీయ పార్క్ అభివృద్ధికి నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. ఈ పార్క్?కు త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని, అవసరమైతే ఇంకా రూ.10 కోట్లు అదనంగా వెచ్చించి అయినా? పార్క్?ను ట్యాంక్ బండ్, ఐలాండ్ పార్క్ తరహాలో అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.? పిల్లలతో కుటుంబ సమేతంగా వచ్చే వారికి వినోదంగా గడిపేలా ప్లేయింగ్ జోన్, మినీ థియేటర్ వంటి ప్రత్యేక ఆకర్షణలు కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ అభివృద్ధి పనుల ద్వారా సూర్యాపేటను పర్యాటక రంగంలో ముందుకు తీసుకువెళ్లడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సూర్యాపేట పర్యాటక అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసినందుకు పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావుకి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, ముదిరెడ్డి రమణారెడ్డి, డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్,వెలుగు వెంకన్న, ఫరూక్, దొంతిరెడ్డి సైదిరెడ్డి,, ధర్మానాయక్, పర్యావరణ శాఖ అదికారులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన ఆచార్య ఎండ్లూరి సుధాకర్ సాహిత్యం- సమాలోచన జాతీయ సదస్సు






**అక్షర విజేత ఖమ్మం:** ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఈ నెల 21, 22 తేదీల్లో ఆచార్య ఎండ్లూరి సుధాకర్ సాహిత్యం సమాలోచన రెండు రోజుల జాతీయ సదస్సు ఘనంగా జరిగింది. రెండు రోజులుగా దాదాపు 15 సెషన్లుగా సుమారు 200 మంది ఎండ్లురి సుధాకర్ సాహిత్యం పై పరిశోధనా పత్రాలను సమర్పించారు. దాదాపు ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి వెయ్యి మందికి పైగా అతిథులు, పుర ప్రముఖులు సాహితీ ప్రియులు, కవులు, రచయితలు, విద్యవేత్తలు, రాజకీయ నాయకులు, కళాకారులు పాల్గొన్నారు . మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన ఈ సదస్సులో విద్యార్థినులు ఎంతో ఆసక్తితో పాల్గొని సాహిత్యాన్ని ఆకలింపు చేసుకున్నారు. పండుగ వాతావరణంలో జరిగిన ఈ జాతీయ సాహిత్య సదస్సు మొదటి సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ విమర్శకులు ముఖ్య ప్రసంగికులు గుంటూరు లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ ఏండ్లురు సాహిత్యం దళిత జాతికి ఉభయ తెలుగు రాష్ట్రాలకు సుపరిచితమైందే వారి సాహిత్యంలో ఎందరో పరిశోధనలు తయారయ్యారని ఎన్నో ఉత్తమ రచనలు చేశారని దళిత సాహిత్యానికి చుక్కని అని కొనియాడారు. ముగింపు సెషన్ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో దళిత సాహిత్యంలో పేరెన్నిక గన్న కవి ,రచయిత కీర్తిశేషులు ఎండ్లూరి సుధాకర్ అని కొనియాడారు. దళితుల పక్షాన బలమైన గొంతకనీ ,వారి సాహిత్యాన్ని మరింతగా ప్రజలకు విద్యార్థులకు చేరువ చేయాలని అభిప్రాయపడ్డారు ఇలాంటి సమావేశాలు మరెన్నో భయ తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశమంతటా జరగాలని సూచించారు. ప్రారంభ సమావేశానికి అధ్యక్షులుగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భానోత్ రెడ్డి వ్యవహరించారు . ప్రత్యేక అతిథులుగా ప్రొఫెసర్ కాసిం , మువ్వా శ్రీనివాస్ రావు, అప్సర్ , విశిష్ట అతిథులుగా కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స లర్ కే ప్రతాపరెడ్డి, ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్ లర్ ఎం కుమార్ పాల్గొని మాట్లాడారు. మరొక అతిథి పోనుగోటి కృపాకర్ మాదిగ విచ్చేసి మాట్లాడారు ఈ కార్యక్రమ నిర్వాహకులు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల తెలుగు విభాగం అధిపతి ప్రొఫెసర్ చేకూరి రమేష్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు, లెక్చరర్ పేరెల్లి శ్రీను, నిర్వాహకులుగా వ్యవహరించి సభను ముందుండి నడిపించుటలో తోడ్పాటున అందించారు . ఈ వేదిక పైనుండి అనేక పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏండ్లూరి సుధాకర్ కుమార్తె మానస , రచయిత్రి జూపాక సుభద్ర , వై చిన్నప్పయ్య ,పరంజ్యోతి , జీవన్ కుమార్ ,డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ ఎన్ గోపి పాల్గొన్నారు.

# ఐక్యంగా ఉండి మన సమస్యలు పరిష్కరించుకోవాలి





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** ఐక్యమత్యమే సగం బలమని మనమందరం ఐక్యంగా ఉండి మన సమస్యలు పరిష్కరించుకోవాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సూర్యాపేట పట్టణ అధ్యక్షులు బొమ్మిడి లక్ష్మినారాయణ ప్రధాన కార్యదర్శి కొండ గూడూరు లక్ష్మీనాచారి తెలిపారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మునిసిపల్ కార్యాలయంలో గల సీనియర్ సిటిజన్ కార్యాలయంలో పట్టణ కార్యవర్గంతో రూపొందించిన నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా దాతల సహకారంతో నూతన సంవత్సర క్యాలెండర్ను రూపొందించడం జరిగింది అని తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో ఉన్న సీనియర్ సిటిజన్ కార్యాలయం మార్పు చేయుటకు కలెక్టర్ ను సంప్రదించడం జరిగింది అని చెప్పారు. తహసిల్దార్ కార్యాలయం ప్రక్కనగల పాత ట్రెజరరీ కార్యాలయాన్ని సీనియర్ సిటిజన్స్ కు ఇవ్వవలసిందిగా కలెక్టర్ని కోరడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ సిటిజన్ సమస్యలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కోశాధికారి గుండా సాంబమూర్తి,జిల్లా అధ్యక్షులు గూడుగుంట్ల విద్యాసాగర్ గౌరవ సలహాదారులు నరేంద్రుని విద్యాసాగర్ రావు ఉపాధ్యక్షులు పాశం అనంతరములు, తల్లడ కృష్ణమూర్తి,జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జల కృష్ణారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ మిర్యాల రామమూర్తి,సభ్యులు కంచర్ల లీల దాచేపల్లి సుజాత,సరస్వతి భట్ల అన్నపూర్ణ,గుండా భాస్కర్, తాళ్లపల్లి రామయ్య దేవులపల్లి వెంకటేశ్వర్లు,కంది సూరయ్య, కొత్త వెంకటేశ్వర్లు,మాదగోని లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు..

# ముదిరాజ్ ముద్దుబిడ్డ ఆంజనేయులుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ముదిరాజ్ సోదరులు!!



**అక్షర విజేత,శివంపేట :** శివంపేట మండల ముదిరాజ్ ముద్దుబిడ్డ ఉప్పరి అంజనేయులు జన్మదినం సందర్భంగా శివంపేట మండలంలోని వివిధ గ్రామాల ముదిరాజ్ సోదరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సోదరులు మాట్లాడుతూ ఆ భగవంతుని దయవల్ల నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని అన్నారు. ముదిరాజ్ సోదరులు రాజకీయంగా ఎదగాడడానికి ఎనలేని కృషి ఆంజనేయులు చేస్తున్నారని ముదిరాజ్ సోదరులు గుర్తు చేశారు.

# చెల్పూర్ గ్రామంలో నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర...



**అక్షరవిజేత: జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ( జనవరి, 22) :** జయ శంకర్ భూపాలపల్లి నియోజకవర్గంచెల్పూర్ గ్రామ వాస్తవ్యులు వేముల శ్రీను రమ్య సోదరుడు వేముల రాజు రవళి కుమార్తె నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వధించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట, బి ఆర?స్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ కు సౌకర్యాలను కల్పించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుద్దేటి రమేష్ బాబు






**అక్షర విజేత ఖమ్మం :** అంతా తానై ప్రెస్ క్లబ్ అవసరాలను ఒక్కొక్కటిగా గుర్తించి ఖమ్మం ప్రెస్ క్లబ్ అవసరాల నిమిత్తం బ్లూటూత్ సౌకర్యం కలిగిన స్పీకర్ బాక్స్, వైర్ లెస్ మౌత్ సమకూర్చటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుద్దేటి రమేష్ బాబు ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్ట్ పానకాలరావు, రేపాకుల యాదగిరి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు విజయవంతం చేయనైనది.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి







జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపడాలి

రెవెన్యూ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

గ్రామాల్లో పారిశుద్ధ్యం, రెవెన్యూ సమస్యలపై తహశీల్దార్లు, ఎంపిడివోలతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**అక్షర విజేత ఖమ్మం :** ప్రజలకు సత్వర న్యాయం అందేలా అధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో తహశీల్దార్లు, ఎంపిడివోలతో రెవెన్యూ సమస్యలు, గ్రామాల పారిశుద్ధ్యంపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ** అధికారులు ప్రజల దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇటీవల ఎన్నికైన నూతన సర్పంచుల శిక్షణా కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలను చేపట్టాలన్నారు. ఉదయాన్నే అధికారులు క్షేత్ర సందర్శనలు చేయాలన్నారు. గ్రామాల్లో వీధి దీపాల మరమ్మత్తులు చేపట్టాలన్నారు. గ్రామాలకు కేటాయించిన నిధులు 30 శాతం పారిశుద్ధ్యానికి, 30 శాతం త్రాగునీటి సరఫరాకు కేటాయించాలన్నారు. అన్ని గ్రామాల్లోని ట్రాక్టర్ లు పనిచేయు విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరాకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రిజిస్ట్రేషన్లకు సంబంధించి స్లాట్లను ఏ రోజుకారోజు పరిష్కరించాలన్నారు. స్లాట్ల పెండింగ్ ఉండరాదని, ప్రజలకు అసౌకర్యం కల్గించవద్దని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పిదప 45 రోజుల్లో గ్రౌండింగ్ కాని యెడల, అట్టి వాటిని రద్దు చేసి, ఎమ్మెల్యే ల దగ్గర తాజా ప్రతిపాదనలు తీసుకోవాలన్నారు. ఇట్టి రద్దు విషయంలో మరీ నిరుపేదలు ఉండి, ఆర్థికంగా కట్టుకోలేని వారున్నచో స్వయం సహాయక సంఘాల నుండి రుణం ఇప్పించే విధంగా సహకరించి, వారికి తోడ్పాటు అందించాలన్నారు. భూభారతి పోర్టల్ లో డాటా ఎంట్రీ ఆపరేటర్లు సమయానికి లాగిన్ అవ్వాలని, లాగిన్ కాకుండా స్లాట్ లను క్యాన్సిల్ చేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. బుక్ అయిన స్లాట్లన్నీ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు నిబంధనల మేరకు పరిష్కరించాలన్నారు. భూ భారతి లో 60 రోజులకు పైబడి దరఖాస్తులు పెండింగులో ఉన్న వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి, యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలన్నారు. ఆమోదించిన దరఖాస్తులు ఆన్లైన్లో అప్ డెట్ వెంట వెంటనే చేయాలన్నారు. తహశీల్దార్లు వారి కార్యాలయంలో మౌళిక సదుపాయాల కల్పన విషయంలో కంప్యూటర్లు, ప్రింటర్లు తదితర ఆవశ్యకత లపై వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. సమస్యలుంటే వెంటనే దృష్టికి తేవాలన్నారు. 22ఏ భూముల విషయంలో నివేదిక వెంటనే సమర్పించాలన్నారు. జిల్లాలో 300 మంది లైసెన్స్ సర్వేయర్లు ఉన్నారని కలెక్టర్ అన్నారు. ప్రతి మండలంలో 5 పెద్ద సర్వే నెంబర్లను తీసుకొని సర్వే ప్రక్రియ చేయాలన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలు, పిఓటి, అసైన్డ్, సీలింగ్, పోరంబోకు తదితర ఎంత విస్తీర్ణంలో ఉన్నది లెక్క తేల్చాలన్నారు. జిల్లాలో ప్రతి మండలం నుండి 3 గ్రామాల చొప్పున 70 గ్రామాల్లో రీ సర్వే ప్రక్రియ చేపట్టాలని కలెక్టర్ అన్నారు. అభివృద్ధి పనులకు భూ సేకరణ త్వరితగతిన చేయాలన్నారు. చింతకాని లో నర్సింగ్ కళాశాల, మధిర లో ఐటి హబ్ కు స్థల కేటాయింపు వెంటనే చేయాలన్నారు. ల్యాండ్ పార్సిల్ లను గుర్తించాలన్నారు. అధికారులు నిర్లక్ష్యం, నిర్లిప్తత ను సహించేది లేదని, ప్రాధాన్యత అంశాలపై వ్యక్తిగత శ్రద్ధ వహించాలని, అంశాల పరిష్కారం పై అధికారుల పనితీరును అంచనా వేయనున్నట్లు, పనితీరులో వెనుకబడ్డ వారిపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాస రావు, జిల్లాలోని తహశీల్దార్లు, ఎంపిడివోలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రిలే నిరహార దీక్షకు కాంగ్రెస్ నేతల సంఘీభావం వెల్లువ







**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కేంద్ర ప్రభుత్వం వెంటనే కంటోన్మెంట్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్?లో విలీనం చేయాలనే డిమాండ్?తో కార్ఖానాలోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ చేపట్టిన రిలే నిరహార దీక్షకు మూడో రోజు విస్తృత సంఘీభావం లభించింది. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజ్?గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇంఛార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కుగ్గులాపూర్ ఏ బ్లాక్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్ గౌడ్, మేడ్చల్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్ తదితరులు దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. తమ దీక్షకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే శ్రీగణేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిలుస్తుంది

ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నాం



**అక్షర విజేత: హన్మకొండ/దామెర :** గురువారం దామెర మరియు ఆత్మకూరు మండలాల కేంద్రంలోని రైతు వేదికలో అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి మరియు కళ్యాణ లక్ష్మి ఁ షాది ముబారక్ చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ....దామెర మండల కేంద్రానికి చెందిన 56 మంది లబ్ధిదారులకు 56 లక్షల 6 వేల 496 రూ విలువగల కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను మరియు 20 మంది లబ్ధిదారులకు 8 లక్షల 20వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసామన్నారు. అలాగే ఆత్మకూరు మండల కేంద్రంలోని 39 మంది లబ్ధిదారులకు 39 లక్షల 4 వేల 524 రూ విలువగల కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు మరియు 49 మంది లబ్ధిదారులకు 19 లక్షల 85 వేల 500 రూ విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిలుస్తుందని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. గత బిఆర?స్ ప్రభుత్వ పాలకులు దనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు.పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ చీరల పంపిణీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు,తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.

# రెండు కిలోమీటర్లు నడిచి పాఠశాల చేరుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు





**అక్షర విజేత పిట్లం 22 :** కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని గౌరారం కోమటి చెరువు తాండ పారేడ్పల్లి అల్లాపూర్ బుర్నపూర్ కంబాపూర్ ధర్మారం గ్రామాలలో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలకు వెళ్లాలంటే రెండు కిలోమీటర్ల మేర నడవాలి ప్రభుత్వ సహాయం అవసరం గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పలువురు విద్యార్థులు రోజూ పాఠశాలకు వెళ్లేందుకు సుమారు రెండు కిలోమీటర్ల దూరం నడుచుకుంటూ రావాల్సిన పరిస్థితి నెలకొంది. చిన్న వయసు పిల్లలు ఎండ, వర్షం వంటి వాతావరణ సమస్యలను ఎదుర్కొంటూ పాఠశాలకు చేరడం వారి ఆరోగ్యంపై, చదువుపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. ఈ పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న గ్రామాల్లో స్కూల్ బస్సులు లేదా ఆటోలు ఏర్పాటు చేయడం, లేకపోతే సైకిళ్లు అందించడం ద్వారా పాఠశాలకు సురక్షితంగా చేరుకునేలా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, గ్రామస్తులు కోరుతున్నారు. ఇలాంటి సౌకర్యాలు కల్పిస్తే విద్యార్థుల హాజరు పెరగడమే కాకుండా, విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# 7కోట్ల 20 లక్షల రూ:లతో అభివృద్ధి పనులకు ఈనెల 24న పనులకు భూమి పూజ చేయనున్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

మంత్రి సభను ప్రజలు, నాయకులు విజయవంతం చేయాలి.

మహిళా సంఘాలకు 11 లక్షల రూపాయలు వడ్డీ లేని రుణాలు పంపిణీ

రాయికల్ పట్టణ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తా జగిత్యాల

ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్





**అక్షరవిజేత,రాయికల్ :** రాయికల్ పట్టణములో 7 కోట్ల 20 లక్షలరూ :ల తో చేపట్టనున్న అభివృద్ధి పనులకు భూమిపూజ సందర్భంగా రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ భూమిపూజ స్థలం, సభ ఏర్పాట్ల పరిశీలన చేసి,సభను విజయవంతం చేయాలని ప్రజలను మీడియా ద్వారా కోరారు. జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డా: సంజయ్ కుమార్ పద్మశాలి సేవా సంఘంలో పత్రికా సమావేశంలో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రాయికల్ పట్టణం లో గతంలో పని చేసిన కాంట్రాక్టర్లకు 3 కోట్లరూ. ల బిల్లులు చెల్లింపు చేయడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం లో 4 కోట్లరూ. ల పనులు రాయికల్ పట్టణం లో చేయటం జరిగిందని, 82 లక్షలరూ. ల తో నూతన పనులకు అనుమతులు రావడం జరిగిందని,15 కోట్ల రూ. ల రాయికల్ పట్టణ అభివృద్ధి కి నిధులు మంజూరు అయ్యాయనీ, 7.20 కోట్ల రూపాయల లో 1 కోటిరూ. లతో మున్సిపల్ పార్కు అభివృద్ధి చేస్తున్నామని,20 లక్షల తో డివైడర్ పనులు, 3.15 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు,డ్రైనేజీ పనులు, పట్టణంలో జంక్షన్ ల అభివృద్ధికి 1 కోటి కేటాయింపు చేయటం జరిగిందని,5 కోట్ల నిధులు స్టార్మ్ వాటర్ డ్రైనేజీ కి 4 చోట్ల పెద్ద డ్రైనేజీలకి కేటాయింపు చేయటం జరిగిందని,15 కోట్ల తో రాయికల్ మున్సిపల్ సమగ్ర అభివృద్ధి చేస్తామని, స్మశాన వాటిక అభివృద్ధి కోసం 50 లక్షలు,1 కోటి రూపాయలు రాయికల్ రామాజీపేట్ వీధి దీపాలకు కేటాయించడం జరిగిందనీ అన్నారు. మహిళా సంఘాలకు 11 లక్షల వడ్డీ లేని రుణాలు మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేయటం జరుగుతుందన్నారు.నా పై కావాలనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, అగ్రిమెంట్ లేకుండా ఎలాంటి పనులు సాగవు. అన్ని తెలిసిన వాళ్ళే పదే పదే విమర్శలు చేస్తే అబద్ధాలు నిజం కావు, గెలిపించిన ప్రజల కోసం అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మోర హన్మాండ్లు,గంద్ర రమాదేవి,అచ్యుత రావు, ఏనుగు మల్లారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# రామచంద్రగూడ గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా అభివృద్ధి చేస్తా

రామచంద్రగూడ సర్పంచ్ దేవి నాయక్

గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కారం చేస్తా ఉప సర్పంచ్ భాస్కర్ నాయక్



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం రామచంద్రగూడ గ్రామపంచాయతీ లో బుధవారం గ్రామ పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవి తవుర్య నాయక్. ఉప సర్పంచ్ భాస్కర్ నాయక్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామంలో ఉన్నటువంటి అలాగే చెరువు కట్టమీద ఉన్న చిన్న చిన్న పిచ్చి మొక్కలు తొలగించి. అలాగే గ్రామంలో డ్రైనేజ్ మరమ్మతులు నిర్వహించారు గ్రామ పరిశుభ్రత గురించి గ్రామస్తులకు తెలియజేశారు ప్రతి ఒక్కరు చెత్తను తడి చెత్త పొడి చెత్త వేరుచేసి గ్రామపంచాయతీ వాహనంలోనే వేయాలని మనం గ్రామంలో పరిశుభ్రత పాటిస్తే ఎలాంటి రోగాల బారిన పడకుండా ఉంటారని గ్రామంలో వీధిలైట్లు వాటర్ ఎలాంటి సమస్యలు ఉన్నా గ్రామపంచాయతీ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. నా దృష్టికి వచ్చిన సమస్యలను వెంబడే పరిష్కరిస్తామని గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవి నాయక్ నాయక్. ఉప సర్పంచ్ భాస్కర్ నాయక్. సర్పంచ్ తనయుడు దేవేందర్ నాయక్. వార్డ్ మెంబర్స్ కమ్లి సేవియా నాయక్. సబితా రవికుమార్. సుజాత భాస్కర్ నాయక్. వాలి గోపాల్ నాయక్. సీనియర్ నాయకులు కృష్ణ నాయక్. మాజీ ఎంపిటిసి వెంకటేష్ గౌడ్. అశోక్ గౌడ్. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎం ఎస్ ఎన్ కంపనీలో బిక్కునూర్ లో (అరైవ్ -అలైవ్) కార్యక్రమం





**అక్షర విజేత పిట్లం 22 :** కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఎం.రాజేష్ చంద్ర ఆదేశాలతోలి బిక్కనూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏం.సంపత్ కుమార్ ఆదేశాలతో పోలీస్ కళాబృందంచే అవగాహనా కార్యక్రమం ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించడం డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగించవద్దు నాలుగు చక్రాల వాహనంలో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ ధరించడం. మద్యం సేవించి వాహనం నడపవద్దంటూ ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని ఒక్కసారి ఆక్సిడెంట్ జరిగితే మన కుటుంబం పెద్దదిక్కును కోల్పోతుందని రోడ్డు ప్రమాదాలు తగ్గించి మనం అందరికి ఆదర్శంగా నిలవాలని పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్.రామంచ తిరుపతి హెడ్ కానిస్టేబుల్ యు.శేషరావు పిసి.ప్రభాకర్ సాయిలు.మాటలు పాటలు ద్వారా కార్యక్రమం చేయడమైనది ఈ కార్యక్రమంలో పోలీస్ ఆఫీసర్స్ కార్యక్రమంలో ఏంఎస్ యెన్ కంపెనీ హెచ?ర్ బ్రహ్మానందరెడ్డి కెప్టెన రమేష్ మరియు కార్మికులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేసిన పాలకవర్గం





**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం రామచంద్రగూడ గ్రామపంచాయతీ లో గురువారం రోజున గ్రామంలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలను అకస్మాత్తుగా తనిఖీ చేసిన గ్రామ పంచాయతీ పాలకవర్గం ఈ సందర్భంగా సర్పంచ్ దేవి తావుర్య నాయక్. అలాగే ఉప సర్పంచ్ భాస్కర్ నాయక్. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు సర్పంచ్. ఉప సర్పంచ్ స్కూల్ యజమాన్యంతో మాట్లాడుతూ విద్యార్థులకు మంచి నాణ్యమైన ఆహారంతోపాటు మంచి విద్యను అందించాలని స్కూల్ సమస్యలు ఏమైనా ఉంటే మాకు తెలియజేయాలని మా దృష్టికి వచ్చిన సమస్యలు మేము అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. అలాగే నేటి బాలలే రేపటి పౌరులు విద్యార్థులు రేపటి తరంలో ఉన్నతమైన ఉద్యోగాలు చేయాలని స్కూల్ విషయంలో ఎలాంటి సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలని స్కూల్ యాజమాన్యానికి తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల చదువు పట్ల మంచి శ్రద్ధ వహించాలని ఎ ఒక్క విద్యార్థి చదువు పట్ల తల్లిదండ్రులు నిర్లక్ష్యం వహించరాదని నిర్లక్ష్యం వహించరాదని అలాగే రామచంద్ర గుడా గ్రామాన్ని మంచి విద్యావంతుల గ్రామంగా తీర్చిదిద్దాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవి తావుర్య నాయక్. ఉప సర్పంచ్ భాస్కర్ నాయక్. సర్పంచ్ తనయుడు దేవేందర్ నాయక్. వార్డ్ మెంబర్స్ కమ్లి సేవియా నాయక్. సబితా రవికుమార్. సుజాత భాస్కర్ నాయక్. వాలి గోపాల్ నాయక్ . కాట్రావత్ రమేష్ నాయక్. స్కూల్ ప్రధానోపాధ్యాయులు స్కూల్ యజమాన్యం. అంగన్వాడీ టీచర్స్. తదితరులు పాల్గొన్నారు.

# ట్రంప్ పేక మేడ కూలడం ఖాయం.. ఆయన స్వీయ విధ్వంసానికి పాల్పడుతున్నారు

అమెరికా ఆర్థికవేత్త స్టేవ్ హాంకె తీవ్ర విమర్శలు



ఇతర దేశాలతో వాణిజ్య యుద్ధాన్ని ప్రారంభించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వీయ విధ్వంసానికి పాల్పడుతున్నారని అమెరికన్ ఆర్థికవేత్త, జాన్ హాప్‌కిన్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్ స్టేవ్ హాంకె తెలిపారు. సుంకాలపై ట్రంప్ తీసుకున్న నిర్ణయాన్ని పనికిమాలినదిగా ఆయన అభివర్ణించారు. ట్రంప్ లెక్కలన్నీ తప్పుడు తడకలని ఆయన విమర్శించారు. ట్రంప్ కట్టిన పేక మేడ కూలిపోవడం ఖాయమని, సుంకాల కారణంగా ఏర్పడిన ఆర్థిక ప్రకంపనలు ట్రంప్ పేకమేడను కూల్చివేస్తాయని ఆయన తెలిపారు. అమెరికా అధ్యక్షుడు భారత్‌పై విధించిన సుంకాన్ని 50 శాతానికి పెంచిన నేపథ్యంలో ప్రొఫెసర్ హాంక్ ఎన్‌డీటీవీతో ప్రత్యేకంగా మాట్లాడారు. నెపోలియన్ సలహాను పాటించడం అత్యుత్తమని ఆయన అన్నారు. తనను తాను నాశనం చేసుకునే ప్రక్రియలో శత్రువు విషయంలో ఎన్నడూ కల్పించుకోరాదని నెపోలియన్ చెప్పారని, ఇప్పుడు ట్రంప్ తనను తాను నాశనం చేసుకుంటున్నారని తాను భావిస్తున్నానని ప్రొఫెసర్ చెప్పారు. భారత్ విషయానికి వస్తే ప్రధాని మోదీ, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ కొద్దికాలం మౌనంగా వేచి ఉండడం మంచిదని సలహా ఇచ్చారు. జీడీపీ కన్నా అధికంగా అమెరికా ప్రభుత్వం ఖర్చు చేస్తున్న కారణంగా భారీ వాణిజ్య లోటును ఎదుర్కొంటుందని ఆయన తెలిపారు.

**అమెరికా భారీ మూల్యం చెల్లించుకోవాల్సిందే**

రష్యా, చైనా నుంచి భారత్‌ను దూరం చేసేందుకు దశాబ్దాలుగా అమెరికా చేస్తున్న ప్రయత్నాలను అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దెబ్బ తీశారని అమెరికా మాజీ జాతీయ భద్రతా సలహాదారు, ట్రంప్ మాజీ సహాయకుడు జాన్ బోల్టన్ వ్యాఖ్యానించారు. రష్యా చమురును కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై భారీ సుంకాలను విధించడం.. భారత్‌ను కాదని చైనా పట్ల పక్షపాతం చూపడమేనని ఆయన విమర్శించారు. 01 ట్రంప్ చర్యలు తీవ్ర తప్పిదంగా ఆయన అభివర్ణిస్తూ అమెరికా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.



# పెద్ది ఐటమ్ కోసం పెద్ద క్యూ ఉందా..?

పెద్ది సినిమా ఫస్ట్ షాట్ చూసిన ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడు సినిమా చూద్దామా అన్న రేంజ్ లో ఎగ్జైట్ అవుతున్నారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ బుచ్చి బాబు సన కాంబినేషన్ లో వస్తున్న సినిమా పెద్ది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాలో జాన్వి కపూర్ హీరోయిన్ గా నటిస్తుంది. అకాడమీ అవార్డ్ విన్నర్ ఏ.ఆర్ రెహమాన్ ఈ సినిమాకు మ్యూజిక్ అందిస్తున్నారు. పెద్ది ఫస్ట్ షాట్ తోనే సినిమాపై భారీ హైప్ ఎక్కించేశాడు డైరెక్టర్ పెద్ది. స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ తో పీరియాడికల్ మూవీగా పెద్ది వస్తుంది. ఈ సినిమాలో కన్నడ స్టార్ హీరో శివ రాజ్ కుమార్ కూడా ఇంపార్టెంట్ రోల్ ప్లే చేస్తున్నారు. పెద్ది సినిమా ఫస్ట్ షాట్ చూసిన ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడు సినిమా చూద్దామా అన్న రేంజ్ లో ఎగ్జైట్ అవుతున్నారు. ఐతే ఈ సినిమా విషయంలో ప్రతీది కూడా పర్ఫెక్ట్ గా ప్లాన్ చేస్తున్నాడట బుచ్చి బాబు. ఈ క్రమంలో పెద్ది సినిమాలో స్పెషల్ ఐటం సాంగ్ అది కూడా నెక్స్ట్ లెవెల్ లో ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తుంది. పెద్ది సాంగ్స్ ఒక రేంజ్ లో ఉంటాయని తెలుస్తుండగా ఈ స్పెషల్ ఐటెం సాంగ్ గురించి ప్రత్యేకంగా చెప్పుకుంటున్నారు. ఐతే పెద్ది మేనియా చూశాక తప్పకుండా ఈ స్పెషల్ ఐటెం సాంగ్ కి స్టార్ హీరోయిన్ ని తీసుకుంటారని అనుకుంటున్నారు. స్టార్ హీరోయిన్స్ కూడా సినిమాలకు ఈక్వల్ గా ఐటెం సాంగ్స్ మీద ఆసక్తి చూపిస్తున్నారు. ఐతే పెద్ది ఐటెం సాంగ్ లో నటించే హీరోయిన్ ఎవరన్న దాని మీద చర్చ మొదలైంది. పూజా హెగ్డే, రష్మిక మందన్న లాంటి హీరోయిన్స్ పేర్లు వినిపిస్తున్నాయి. ఐతే బుచ్చి బాబు ప్లానింగ్ ఎలా ఉందో చెప్పడం కష్టం. .. అదీగాక సినిమా ఇంకా షూటింగ్ నడుస్తుంది. స్టార్ సినిమాలకు ఐటెం సాంగ్ ఎప్పుడైనా కూడా చివర్లో షూట్ చేస్తారు సో తప్పకుండా పెద్ది సినిమా స్పెషల్ సాంగ్ విషయంలో మేకర్స్ నెక్స్ట్ లెవెల్ లో ప్లాన్ చేసే ఛాన్స్ ఉంటుందని చెప్పొచ్చు. ఐతే సాంగ్ చేసేది ఎవరైనా రెహమాన్ మ్యూజిక్ కి థియేటర్ దద్దరిల్లిపోవాల్సిందే అనిపించేలా ఉంటుందని అంటున్నారు. పెద్ది ఫస్ట్ షాట్ తోనే సినిమా రేంజ్ ఏంటన్నది చూపించిన రామ్ చరణ్ సినిమాతో ఏ రేంజ్ రికార్డులు బద్దలు కొడతాడన్నది చూడాలి. 2026 మార్చి ఎండింగ్ లో పెద్ది రిలీజ్ లాక్ చేశారు. ఐతే అనుకున్న డేట్ కి సినిమా వచ్చేలా చేస్తారా లేదా అన్నది చూడాలి.




# మాస్ జాతర కోసం ఫ్యాన్స్ వెయిటింగ్..!

మాస్ మహారాజ్ రవితేజ ప్రస్తుతం చేస్తున్న సినిమా మాస్ జాతర. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాను భాను భోగవరపు డైరెక్ట్ చేస్తున్నారు. మాస్ మహారాజ్ రవితేజ ప్రస్తుతం చేస్తున్న సినిమా మాస్ జాతర. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాను భాను భోగవరపు డైరెక్ట్ చేస్తున్నారు. ఈ సినిమాకు మాస్ జాతర టైటిల్ లాక్ చేశారు. రవితేజ లోని మాస్ ఎనర్జీని పర్ఫెక్ట్ గా వాడుకుని ఈ సినిమా చేస్తున్నట్టు చెబుతున్నారు. ధమాకా తర్వాత సోలోగా హిట్ కొట్టేందుకు నానా కష్టాలు పడుతున్నాడు రవితేజ. చేయడానికి క్రేజీ సినిమాలు చేస్తున్నా అందులో ఒక్కటి కూడా పర్ఫెక్ట్ హిట్ అందించట్లేదు. అందుకే ఈసారి టార్గెట్ అసలు మిస్ అవ్వకూడదని ఫిక్స్ అయ్యి ఈ సినిమా చేస్తున్నాడు. సామజవరగమన సినిమాతో సూపర్ హిట్ అందుకున్న రైటర్ భాను డైరెక్షన్ లో వస్తున్న ఈ మాస్ జాతర ఫ్యాన్స్ కి నిజంగానే జాతర ఫీల్ తెచ్చేలా చేస్తుందని అంటున్నారు. అంతేకాదు ధమాకా కాంబో రిపీట్ చేస్తున్నారు కాబట్టి సినిమా ఆ రేంజ్ హిట్ అందుకుంటుందని అంటున్నారు. ధమాకాలో రవితేజ, శ్రీలీల కలిసి నటించారు. ఆ సినిమాలో ఇద్దరి జోడీ అదిరిపోయింది. మాస్ జాతరకి కూడా అలాంటి ఫలితం తెచ్చేలా చిత్ర యూనిట్ తెగ కష్టపడుతున్నారు. అసలైతే సినిమాను సంక్రాంతికి రిలీజ్ చేయాలని అనుకున్నారు. కానీ మధ్యలో ఈ సినిమా షూటింగ్ టైం లోనే రవితేజ షోల్డర్ కి దెబ్బ తగలడం వల్ల రెస్ట్ తీసుకున్నాడు. ఐతే మాస్ జాతర షూటింగ్ అప్డేట్స్ ఇంకా బయటకు రాలేదు. సినిమా కనీసం సమ్మర్ కైనా ప్రేక్షకుల ముందుకు తెస్తారా లేదా ఈ ఇయర్ సెకండ్ హాఫ్ కి సినిమా వాయిదా పడుతుందా అన్నది చూడాలి. రవితేజ మార్క్ మాస్ సినిమా ఇస్తే పక్కా బ్లాక్ బస్టర్ అందుకుంది. ఐతే అలాంటి జడ్జిమెంట్ ఉన్న కథలు ఆయన దగ్గరకు రావట్లేదు. లాస్ట్ ఇయర్ చివరగా వచ్చిన మిస్టర్ బచ్చన్ సినిమా అయితే రవితేజని డిజప్పాయింట్ చేసింది. మరి మాస్ జాతర అయినా మాస్ రాజాకి హిట్ కిక్ ఇస్తుందా లేదా అన్నది చూడాలి. సినిమా రిలీజ్ ఎప్పుడన్నది చెప్పకపోయినా కనీసం సినిమా అప్డేట్స్ అయినా ఇస్తే మాస్ రాజా ఫ్యాన్స్ ఖుషి అవుతారు. ఈ విషయంలో మేకర్స్ కాస్త దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ఈ సినిమాతో పాటు రవితేజ మరో రెండు సినిమాలు లైన్ లో పెట్టాడు. వాటి అనౌన్స్ మెంట్ త్వరలో రానున్నాయి.

# మైనస్ 30 డిగ్రీల చలిలో బికినీ బ్యూటీ సాహసం



ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో జన్మించింది. నోయిడాలోని జేపీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో బ్యాచిలర్ ఆఫ్ టెక్నాలజీని పూర్తి చేసింది. కళాశాల సమయంలో ఆమె ఫ్యాషన్ షోలలో పాల్గొన్నది. గ్రాడ్యుయేషన్ తర్వాత, సాక్షి మాలిక్ ముంబైకి వెళ్ళింది. నైకా, పిసి జ్యువెలర్‌తో సహా బ్రాండ్‌ల టెలివిజన్ వాణిజ్య ప్రకటనల కోసం మోడలింగ్ చేసింది.. 2018లో సోను కే టిటు కి స్వీటీ లో నటిగా బాలీవుడ్‌లో అడుగుపెట్టింది. 2020 తెలుగు సినిమా వి(నాని-ఇంద్రగంటి-సుధీర్ బాబు)లో కమర్షియల్ సెక్స్ వర్కర్ గా తన ఫోటోని ఉపయోగించుకున్నారు. దీనికి అభ్యంతరం చెబుతూ సాక్షి బాంబే హైకోర్టును ఆశ్రయించింది. మార్చి 2021లో హైకోర్టు అమెజాన్ ప్రైమ్‌ను ఆ సినిమాను తొలగించాల్సిందిగా

కార్తీక్ ఆర్యన్ నటించిన సోను కే టిటు కి స్వీటీ లో బోమ్ డిగ్గీ డిగ్గీ... పాటలో మెరుపులు మెరిపించింది. సాక్షి స్టన్నింగ్ అప్పియరెన్స్ ఇప్పటికీ యూట్యూబ్ లో కుర్రకారుకు స్పెషల్ ట్రీట్ అనడంలో సందేహం లేదు. ఇన్ స్టాలో లక్షల్లో ఫాలోవర్స్ ని

సంపాదించిన ఈ బ్యూటీ నిరంతర ఫోటోషూట్లతో వేడెక్కిస్తోంది. తాజాగా సాక్షి పింక్

బికినీలో స్పెషల్ ఫోటోషూట్‌ని షేర్ చేసింది. ఈ ఫోటోలలో రకరకాల భంగిమల్లో సాక్షి ఇచ్చిన ట్రీట్ యువతరం హృదయాలను దోచుకుంది. పింక్ బికినీలో సాక్షి అందాల జాతర ఫిదా చేస్తోంది. మైనస్ 30 డిగ్రీల చలిలో బికినీ షూట్ లో పాల్గొన్నట్టు సాక్షి తెలిపింది. గత వారం 30 డిగ్రీల వేడి వాతావరణంలో ఉన్నాను. ఇప్పుడు చలికి గడ్డకట్టే వాతావరణంలో ఫోటోషూట్ లో పాల్గొన్నట్టు వెల్లడించింది. ఈ ముంబై బ్యూటీ టాప్ మోడల్ గా టీవీ కమర్షియల్స్ తో ఆడియెన్ కి చేరువైంది. మారుతి ఆటో ఎక్స్ పో-2020 వేదికపై బ్రాండ్ అంబాసిడర్ గా హృదయాలను దోచుకుంది. ఆ తర్వాత సాక్షి సినీరంగంపై దృష్టి సారించింది. సాక్షి

సాక్షి సోషల్ మీడియాల్లోను స్పీడ్ గా ఉంది. ఇన్ స్టాలో లక్షల్లో ఫాలోవర్స్ ని సంపాదించిన ఈ బ్యూటీ నిరంతర ఫోటోషూట్లతో వేడెక్కిస్తోంది. మ్యూజిక్ వీడియోలు, మోడలింగ్ అసైన్ మెంట్స్ తో పాపులారిటీ పెంచుకుంది ముంబై బ్యూటీ సాక్షి మాలిక్. ఫిట్‌నెస్ వీడియోలతోను ఇన్‌స్టాలో ఫాలోయింగ్ పెంచుకుంది. ఈ బ్యూటీ

మాలిక్

# ఆ రోజు రష్మిక పెళ్లిని వదులుకోకపోతే?




2016లో కిరిక్ పార్టీతో కన్నడ సినీపరిశ్రమకు పరిచయమైన రష్మిక మందన్న తన తొలి చిత్ర కథానాయకుడు రక్షిత్ శెట్టితో ప్రేమలో పడ్డారు. అవును.. ఆరోజు నిశ్చితార్థం అయిన కథానాయిక, పెళ్లితో కెరీర్‌ని ముగించి ఉంటే ఇంతటి చరిత్ర ఉండేదా? నేషనల్ క్రష్‌గా ప్రజల నుంచి నీరాజనాలు అందుకుని ఉండేదా? పాన్ ఇండియన్ స్టార్ గా గుర్తింపు దక్కేదా? అసలు ఛాన్సే లేదు. సినీప్రపంచంలో మ్యారీడ్ హీరోయిన్లకు నో ఛాన్స్. కారణం ఏదైనా రష్మిక మందన్న తన కెరీర్ కోసం తీసుకున్న గేమ్ ఛేంజింగ్ డెసిషన్ ఎప్పటికీ చర్చల్లో నిలుస్తుంది. 2016లో కిరిక్ పార్టీతో కన్నడ సినీపరిశ్రమకు పరిచయమైన రష్మిక మందన్న తన తొలి చిత్ర కథానాయకుడు రక్షిత్ శెట్టితో ప్రేమలో పడ్డారు. ఆ తర్వాత ఆ ఇద్దరికీ నిశ్చితార్థం అయింది. కానీ రష్మిక తన కెరీర్ కోసం అతడిని వదులుకుంది. పెళ్లిని రద్దు చేసుకుంది. తెలుగులో ఛలో చిత్రంలో అవకాశం అందుకుంది. ఆ సినిమాతో హిట్టందుకుని, తర్వాత టాలీవుడ్ అగ్ర కథానాయికగా ఎదిగేసింది. ఇప్పుడు నేషనల్ క్రష్ గా, జాతీయ స్థాయిలో హవా సాగిస్తోంది. పుష్ప, పుష్ప 2 చిత్రాలతో రష్మిక రేంజ్ ఏ స్థాయికి చేరుకుందో చూస్తున్నదే. పుష్ప 2, యానిమల్ లాంటి బ్లాక్ బస్టర్ చిత్రాలతో రష్మిక పేరు జాతీయ స్థాయిలో మార్మోగింది. కిరిక్ పార్టీ విడుదలై ఎనిమిదేళ్లు పూర్తయింది. ఈ సందర్భంగా ఈ సినిమాని నిర్మించిన రిషబ్ శెట్టి తన సోదరుడు, చిత్రకథానాయకుడైన రక్షిత్ శెట్టి పేరును మాత్రమే ప్రస్థావిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఎక్కడా తాను రాసిన సోషల్ మీడియా నోట్ లో రష్మిక పేరును ప్రస్థావించకపోవడం చర్చకు వచ్చింది. తన సోదరుడిని రష్మిక మోసం చేసిందనే అభిప్రాయం రక్షిత్ శెట్టికి ఉందా? అంటూ నెటిజనులు ప్రశ్నిస్తున్నారు. లో రిషబ్ శెట్టి పోస్ట్ ఇలా ఉంది. 8 సంవత్సరాల క్రితం హృదయాలను తాకిన... లెక్కలేనన్ని జ్ఞాపకాలను సృష్టించిన ప్రయాణం ప్రారంభమైంది. కిరిక్ పార్టీని చాలా ప్రత్యేకం చేసిన మీ ప్రేమ- మద్దతుకు ధన్యవాదాలు. రక్షిత్... ఈ మరపురాని ప్రయాణానికి చాలా ధన్యవాదాలు అని రాసారు. అయితే ఈ నోట్‌లో ఎక్కడా రష్మిక మందన్న పేరును ప్రస్థావించలేదు. ఉద్దేశపూర్వకంగానే రష్మికను విస్మరించాడని నెటిజనులు గుర్తించారు. రక్షిత్ శెట్టి ప్రస్తుతం కన్నడ సినీరంగంలో ప్రతిభావంతుడైన నటుడు. తన సోదరుడు రిషబ్ శెట్టి పెద్ద దర్శకనిర్మాత కం నటుడు అన్న సంగతి తెలిసిందే. ఆరోజు రష్మిక ఆ పెళ్లిని రద్దు చేసుకోకపోయి ఉంటే, ఈ రోజు ఇంత పెద్ద స్టార్ అయ్యే అకాశాన్ని కోల్పోయి ఉండేదని అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు.



## వరుణ్ సందేశ్ 'కానిస్టేబుల్' థ్రిల్లర్

మరల ఈ ఏడాది డిఫరెంట్ క్రైమ్ థ్రిల్లర్ మూవీతో థియేటర్స్ లోకి రావడానికి రెడీ అవుతున్నాడు. హీరో వరుణ్ సందేశ్ గత కొంతకాలంగా డిఫరెంట్ కథలతో ప్రేక్షకుల ముందుకొచ్చి తనని తాను స్ట్రాంగ్ తో రిప్రజెంట్ చేసుకునే ప్రయత్నం చేస్తున్నాడు. ఒకప్పుడు లవర్ బాయ్ ఇమేజ్ తెచ్చుకున్న వరుణ్ సందేశ్ కొంత గ్యాప్ తర్వాత గత కొంతకాలం నుంచి రెగ్యులర్ గా వరుస సినిమాలతో వస్తున్నాడు. మరల ఈ ఏడాది డిఫరెంట్ క్రైమ్ థ్రిల్లర్ మూవీతో థియేటర్స్ లోకి రావడానికి రెడీ అవుతున్నాడు. 'కానిస్టేబుల్' టైటిల్ తో ఈ చిత్రం తెరకెక్కింది. తాజాగా ఈ మూవీ టీజర్ ని మేకర్స్ ప్రేక్షకుల ముందుకి తీసుకొచ్చారు. ఒక విలేజ్ బ్యాక్ డ్రాప్ లో జరిగిన హత్యకేసు మిస్టరీని చెందించే కానిస్టేబుల్ గా ఈ చిత్రంలో వరుణ్ సందేశ్ కనిపించబోతున్నాడు. ఒక అమ్మాయిని అత్యంత క్రూరంగా హింసించి చంపేసిన వాడి ఆచూకీ కోసం ఇన్వెస్టిగేషన్ చేస్తూ హంతకుడిని పట్టుకోవడానికి వరుణ్ సందేశ్ ఎలాంటి ప్రయాణం చేశాడు. ఈ క్రమంలో అతనికి ఎదురైనా సవాళ్లు ఏంటనేది ఈ చిత్రంలో చూపించబోతున్నట్లు టీజర్ బట్టి స్పష్టం అయ్యింది. ఆర్యన్ సుభాన్ ఎస్ కె ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. బలగం జగదీశ్ ఈ చిత్రాన్ని జాగృతి మూవీ మేకర్స్ బ్యానర్ పై నిర్మించారు. ఈ చిత్రంలో వరుణ్ సందేశ్ కి జోడీగా మధులిక వారణాసి నటించింది. సూర్య,కల్పలత , మురళీధర్ గౌడ్ కీలక పాత్రలలో నటించారు. సుభాష్ ఆనంద్, గ్యాని ఈ చిత్రానికి మ్యూజిక్ అందించారు. కంప్లీట్ క్రైమ్ థ్రిల్లర్ జోనర్ లో తెరకెక్కిన ఈ మూవీ టీజర్ అయితే యుట్యూబ్ లో ప్రేక్షకాదరణ సొంతం చేసుకుంది. టీజర్ కి మంచి పాజిటివ్ కామెంట్స్ వస్తున్నాయి. వరుణ్ సందేశ్ ఇలాంటి కథలతో మూవీస్ చేస్తే కచ్చితంగా మరల బౌన్స్ బ్యాక్ అవుతాడని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. వరుణ్ సందేశ్ కెరియర్ లో ఫస్ట్ టైం ఒక పోలీస్ ఆఫీసర్ గా ఈ 'కానిస్టేబుల్' చిత్రంలో కనిపించబోతున్నాడు.

# అందరూ అనిల్ రావిపూడిని చూసి నేర్చుకోవాలి!

టాలీవుడ్ లో ఎస్.ఎస్ రాజమౌళి తర్వాత అపజయం ఎరుగని దర్శకుడు అనిల్ రావిపూడి అని చెప్పాలి. టాలీవుడ్ లో ఎస్.ఎస్ రాజమౌళి తర్వాత అపజయం ఎరుగని దర్శకుడు అనిల్ రావిపూడి అని చెప్పాలి. రైటర్ గా కెరీర్ ప్రారంభించిన అనిల్.. 'పటాస్' సినిమాతో డైరెక్టర్ గా పరిచయమయ్యారు. అప్పటి నుంచీ వరుస విజయాలు అందుకుంటూ కమర్షియల్ డైరెక్టర్ గా గుర్తింపు తెచ్చుకున్నారు. అనిల్ తో సినిమా చేస్తే మినిమమ్ గ్యారంటీ అనే పేరు ఇండస్ట్రీలో పడిపోయింది. అంతేకాదు తక్కువ రోజుల్లో సినిమా తీసి బెస్ట్ అవుట్ పుట్ తీసుకొస్తాడనే పేరు కూడా సంపాదించుకున్నారు. అందుకే ఆయన్ని ప్రొడ్యూసర్స్ డైరెక్టర్ అంటుంటారు. ప్రస్తుతం తెలుగులో చాలా ఫాస్ట్ గా సినిమాలు తీసే అగ్ర దర్శకులలో అనిల్ రావిపూడి ముందు వరుసలో ఉంటారు. సాధారణంగా స్టార్ హీరోలతో వర్క్ చేసే డైరెక్టర్లు అందరూ, ఒక సినిమాని కంప్లీట్ చేయడానికి ఏళ్లకు ఏళ్ళు సమయం తీసుకుంటారు. కానీ అనిల్ మాత్రం ఎంత పెద్ద హీరో అయినా సరే, చాలా అంటే చాలా తక్కువ డేస్ లో సినిమాని పూర్తి చేసి నిర్మాతల చేతిలో పెడతారు. అనుకున్న సమయానికి రిలీజ్ కు రెడీ చేస్తుంటారు. ఆయన స్క్రిప్ట్ దశలోనే ఎడిటింగ్ చేసుకోవడం, సినిమాకి ఎంత అవసరమో అంతే ఫుటేజీని షూట్ చేయడం, వేస్టేజ్ లేకుండా చూసుకోవడం దీనికి కారణమని చెప్పాలి.అనిల్ రావిపూడి డైరెక్ట్ చేసిన "సంక్రాంతికి వస్తున్నాం" సినిమా సంక్రాంతి పండగకు ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇందులో విక్టరీ వెంకటేష్ హీరోగా నటించారు. 'ఎఫ్ 2' 'ఎఫ్ 3' వంటి సక్సెస్ ఫుల్ సినిమాల తర్వాత దర్శక హీరోల కాంబినేషన్ లో రూపొందిన ఈ హ్యాట్రిక్ మూవీపై మంచి అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ చిత్రాన్ని కేవలం 72 రోజుల్లోనే పూర్తి చేసినట్లు అనిల్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. పొంగల్ కి రిలీజ్ చెయ్యాలని టార్గెట్ గా పెట్టుకొని, అన్నీ పర్ఫెక్ట్ గా ప్లాన్ చేసుకొని షూటింగ్ చేసినట్లుగా తెలిపారు. వేస్టేజ్ జరగకుండా చూసుకున్నామని, కేవలం 5-6 నిమిషాల ఫుటేజీ మాత్రమే ఎడిటింగ్ లో పోయిందని చెప్పారు. "సంక్రాంతికి వస్తున్నాం సినిమా 72 డేస్ లో ఫినిష్ అయిపోయింది. 'ఎఫ్ 2' మూవీ 74 రోజుల్లో చేశాం. ఎప్పుడైతే వర్కింగ్ డేస్ తక్కువ ఉన్నాయో, ఆటోమేటిక్ గా ప్రాజెక్ట్ సేఫ్ హ్యాండ్స్ లో ఉన్నట్లే. ఈ సినిమాకి ఎంత క్వాలిటీ అవసరమో అంత క్వాలిటీతో చేసాం. 100 శాతం అవుట్ ఫుట్ బాగా వచ్చింది. విజువల్స్ చాలా బాగా వచ్చాయి. థియేటర్ లో కూర్చొని చూసే ఆడియన్ కి గ్రాండ్ గా ఉందని అనిపించేలా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం. క్వాలిటీ విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ అవ్వలేదు. సెకాండాఫ్ కోసం ఒక సెట్ కూడా వేసాం. ఎక్కడ ఎంత అవసరమో అంతే బడ్జెట్ పెట్టుకున్నాం. మనం ఎంత తక్కువ వర్కింగ్ డేస్ లో చేస్తే, బడ్జెట్ అంత ఫ్రెండ్లీగా ఉంటుంది. సెట్లు వేసినా భారీ బడ్జెట్ పెట్టినా వర్కింగ్ డేస్ లో చెయ్యాలి. స్క్రిప్ట్ లోనే ప్రాపర్ ఎడిటింగ్ చేసుకున్నాం. పేపర్ లో ఎన్ని నిమిషాల సీన్ రాసుకుంటే అంతే తీసాం. 2 గంటల 26 నిమిషాలు ఫుటేజీ తీస్తే, ఫైనల్ రన్ టైం 2 గంటల 21 నిమిషాలు వచ్చింది. 5-6 నిమిషాలు మాత్రమే ట్రిమ్మింగ్ లో పోయింది. వేస్టేజ్ జరగకుండా చూసుకున్నాం" అని అనిల్ చెప్పారు. ఒక సినిమా కోసం మూడు నాలుగేళ్లు పని చేసి, నాలుగు గంటల ఫుటేజీ తీసి 1 గంట ఎడిటింగ్ లో ట్రిమ్ చేస్తున్న ఈరోజుల్లో.. ఎంత లెన్త్ అనుకుంటే అంతే నిడివితో సినిమా చేయడం మామూలు విషయం కాదు. అది కూడా ఒక పెద్ద హీరోతో అంత తక్కువ రోజుల్లో సినిమా చేయడం అంటే అనిల్ రావిపూడి గ్రేట్ అనే చెప్పాలి.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com